

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

9-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 38 పేజీలు: 10+4 వెల: 6.50


రాజ్యసభకు సుధామూర్తిని నామినేట్ చేసిన రాష్ట్రపతి 5లో

రూ.100 తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర

## ఈసారి కూడా 7దశల్లో పోలింగ్!
### 13 లేదా 14న షెడ్యూలు విడుదల



**న్యూఢిల్లీ, మార్చి 8:** సార్వత్రిక ఎన్నికలకు మార్చి 13న షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మిగిలిపోయిన పనులు, శంకుస్థాపనలు, భవనాల ప్రారంభోత్సవాలను వెంటనే పూర్తిచేయాలని క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశిస్తున్నారు. వాస్తవానికి కిందటి సారి షెడ్యూల్ 2019 మార్చి 10న వెలువడగా అదే నెల 18న నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం ఏడు దశల్లో పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఏప్రిల్ 11న జరిగిన తొలి దశలోనే తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ జరిగింది. తెలంగాణలోని లోక్‌సభ, ఎపిలోని పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ చేపట్టారు. అయితే ఈ సారి మార్చి 13న షెడ్యూల్ వస్తుందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం దీనికి బలం చేకూరేలా అధికార యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతోంది.

ఇటు, ప్రధాని మోడీ కొద్ది రోజుల నుంచి దేశవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ పలు రాష్ట్రాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సభలు 13న ముగియనున్నాయి. అదేరోజు సాయంత్రం లేదంటే మర్నాడు షెడ్యూల్ షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది.

ఈ నేపథ్యంలో పార్టీలన్నీ ఇప్పటికే సమాయత్తమవుతున్నాయి. షెడ్యూల్ జారీతో దేశమంతటా ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. మార్చి 14 నుంచి కోడ్ అమల్లోకి రానుంది.

ఈసారి కూడా ఎన్నికలను ఏడు దశల్లోనే జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మొదటి దశ పోలింగ్ ఏప్రిల్ రెండో వారంలో జరిగే అవకాశం ఉంది. ఎన్నికల ర్యాలీలో రాజకీయ పార్టీలకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలవుతుంది. ఈ మార్గదర్శకాల ప్రకారం ఇతర రాజకీయ పార్టీలపై ఏవైనా విమర్శలు చేసినప్పుడు, వారి విధానాలు, కార్యక్రమం, గత రికార్డులను పరిగణనలోకి తీసుకుంటారు. ఎన్నికల అంచనాల కోసం ఇసి అధికారులు రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ అంచనాలను మార్చి 13 నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు. దీని తర్వాత జాతీయ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడానికి ఎన్నికల సంఘం సన్నద్ధమవుతుంది.

పార్లమెంట్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిమ్ శాసనసభలకు ఎన్నికలు జరుగుతున్నాయి.

# రాష్ట్రంలో మహిళలకే పెద్దపీట

### హోం సహా నాలుగుమంత్రి పదవులు, ఏడుగురు జడ్‌పి చైర్మన్లు మహిళలే
### మహిళాసాధికారతలో దేశంలోనే ఎపి నం-1: సిఎం జగన్



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యధికశాతంలో మహిళలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించినఘనత ఏపీకికే దకి ్కందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పురుద్ఘాటించారు స్త్రీ సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినట్లు స్పష్టం చేసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్రంలోని మహిళలకు ,సీఎంవో కార్యాలయం ద్వారా విడుదలైన ప్రకటనద్వారా శుభాకారంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మానవాళిలో సగభాగం మాత్రమే కాక, అభివృద్ధిలోను అంతకు మించిప పాత్రను మహిళలు పోషిస్తున్నారన్నారు.మహిళా అభ్యున్నతే ఏ సమాజ ప్రగతికైనా కీలకమైన కొలమానమన్నారు.రాజకీయ,సామాజిక, మహిళాభ్యుదమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.మహిళలకు రాష్ట్రంలో 51శాతం పదవులివ్వడం ద్వారా వారి దక్షత,సమర్ధతకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చిందన్నారు.మహిళల్లో ఆత్మస్థయిర్యాన్ని.విశ్వాసాని ్న తమ ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి మహిళలో ఆత్మవిశ్వాసం కన్పిస్తోందన్నారు.సాధికారతకు మహిళలు ప్రతినిధులుగా నిలుస్తున్నారన్నారు.మహిళలకు 51శాతం పదవులు కల్పించాలనే దిశలో మన ప్రభుత్వం చట్టం చేసిందన్నారు.ఇది జాతీయ స్థాయిలోనే చారిత్రత్మక అంశమన్నారు.దేశ చరిత్రలోనే ఇంతమంది మహిళా ప్రజాప్రతినిధులతో సభ జరిగి ఉండదని తెలిపారు. రాష్ట్రంలో 13 జిల్లా పరిషత్ చైర్మన్లుఉంటే 7గురు మహిళలేన న్నారు.మున్సిపల్ చైర్మన్లుగా 64శాతం మహిళలే ఉన్నారని తెలిపారు.నామినేటేడ్ పోస్టులు,కాంట్రాక్టు పోస్టుల్లో 50శాతానికిపైగా మహిళలకు ఇచ్చామన్నారు.అన్ని పేద కుటుంబాల మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.దేశంలోనే అగ్రవర్ణ పేదల కోసం ఈబీసీ నేస్తం ద్వారా ఆర్దిక చేయూతను అందిస్తున్నామన్నారు.కాపునేస్తం ద్వారా మహిళలకు రూ.982కోట్లు ఇచ్చామన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో మహిళా పోలీసు నియామకం విప్లవాత్మక చర్య అన్నారు.గత మంత్రివర్గంలో డిప్యూటీ సీఎం,హోంమంత్రి పదవులు మహిళలకే ఇచ్చామన్నారు.ఇప్పటి మంత్రివర్గంలో హోంమంత్రితో సహా కీలకమైన నాలుగు మంత్రి పదవులు మహిళలకే ఇచ్చామన్నారు.శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవి మహిళకు ఇచ్చామన్నారు.31లక్షల ఇళ్ళ పట్టాలు, 12లక్షలకుపైగా ఇళ్ళు మహిళలకు ఇచ్చినప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు.విద్యా దీవెన,విద్యా వసతి దీవెన కల్పించినప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదని తెలిపారు.విద్యా దీవెనద్వారా రూ.7500కోట్లుకు పైగా నేరుగా అందించా మన్నారు. ఇలాంటి పథకాలు గత ప్రభుత్వం ఏనాడు అమలు చేయలేదన్నారు,సంపూర్ణపోషణ పథకం ద్వారా 34.16లక్షల మంది మహిళలకు మేలు జరుగుతుందన్నారు.ఈ పథకం ద్వారా రూ.రెండు వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.సుమారు రెండు కోట్ల మంది మహిళలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నా రన్నారు.అన్ని జిల్లాలో దిశ పోరెన్సిక్ ల్యాబ్ ఏర్పాటు చేసామ న్నారు. దాదాపు నాలుగేళ్ళ అధికారాన్ని మహిళ కోసం వినియోగిం చామన్నారు.అమ్మఒడి పథకం ద్వారా సుమారు రూ.20వేల కోట్లువరకు,వైఎస్సార్ సున్నా వడ్డీ కింద సుమారు రూ.3000 కోట్లువరకు అందించామన్నారు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ. మైనార్టీ మహిళలకు ఇప్పటి వరకు రూ.10వేల కోట్లు అందించామన్నారు.సచివాలచంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీ లేదన్నారు.తొలుత సచివాలయం నుంచే ఈ కమిటీ వేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు.ప్రతి ప్రైవేటు,ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా కమిటీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మహిళా ఉద్యోగులకు 15 నుంచి 20 వరకు క్యాజులీవులు పెంచామన్నారు. మహిళలకు ఆర్థికంగా అండగా ఉండేందుకుఅడుగులు వేస్తున్నామన్నారు. అక్కచెల్లమ్మలకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టామన్నారు. చదువు >>2

## టిడిపి-బిజెపి పొత్తు పొడిచింది!
### రెండుసార్లు అమిత్‌షా, నడ్డాతో చంద్రబాబు భేటీ



శుక్రవారం న్యూఢిల్లీలో అమిత్‌షాతో భేటీ అయిన చంద్రబాబు

### పవన్, బాబు నేడు కూడా ఢిల్లీలోనే

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్డీఏతో టిడిపి పొత్తు దాదాపుగా ఖరారైంది.దీంతో 2014 నాటి సీన్ రాష్ట్రంలో మరోసారి తెరపైకి వచ్చింది.ఈమేరకు ఇరుపార్టీల అగ్రనేతలు పావులు కదుపుతున్నారు. కాగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఇప్పటికే రెండు రోజులుగా ఢిల్లీలోని 'కేంద్ర' పెద్దలతో సమావేశమయ్యారు.. భాజపా అగ్రనేతలు అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతోకలిసి బాబు, పవన్ సంయుక్తంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలు గురువారం అర్ధరాత్రి తెలియవచ్చాయి.. ప్రధానంగా రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి భాజపా, టిడిపి పొత్తు దాదాపుగా ఖరారైంది.అయితే మిగిలింది సీట్ల సర్దుబాటేనని తెలిసింది. ఇదిలా ఉండగా తెదేపా-జనసేన కూటమి తన తొలివిడదల అభ్యర్థుల జాబితాను ఇప్పటికే విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే రెండోసారి జరిగే చర్చల్లో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కివస్తుందని భావిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం 5లోక్‌సభ స్థానాలతోపాటు, 9నుంచి 10అసెంబ్లీ స్థానాలను భాజపా అడిగినట్టు తెలిసింది. ఇందులో శ్రీకాళహస్తి, జమ్మలమడుగు, కైకలూరు, ధర్మవరం, విశాఖ (నార్త్), ఏలూరు, రాజమండ్రి, అరకు, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ స్థానాలను భాజపా కోరుతోంది. అదేవిధంగా తిరుపతి, రాజమండ్రి, రాజంపేట, అరకు, నరసాపురం లోక్‌సభ స్థానాల్లో పోటీచేయటానికి భాజపా ఆసక్తిగా ఉందని తెలిసింది. ఈ సీట్ల కేటాయింపుపై ఒకింత స్తబ్ధత నెలకొంది. ఈనెల 10వ తేదీన భాజపా సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో చర్చించిన తర్వాత భాజపా తన అభ్యర్థులను ప్రకటించనుం >>2

## 'జన ఔషధి'తో నాణ్యమైన మందులు
### 145 కేంద్రాల్లో 1700పైగా జనరిక్ మందులు అందుబాటులోకి: ఆరోగ్య మంత్రి విడదల రజని



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషధి కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన మందులే అందుతాయని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు.ఈ కేంద్రాల్లో లభించే మందులన్ని జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు.ఈ మందులువైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు.వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు.ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే,వాటిని మెడికల్‌షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు.ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ తన కార్యాలయంనుంచి లభించిన సమాచారం మేరకు రాష్ట్రంలో 145 ఔషది కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు.రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు.నిర్మలా ఫార్మసీ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనఔషది దివస్‌ని నిర్వహించినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యరంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను,అర్బన్ ప్రాంతాలో క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామని ఇది మంచి ఫలితాలు సాధిస్తోందన్నారు. వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను, పట్టణాలు,నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్య చరణను చేపట్టిరట్లు మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు.కొత్త ప్రోసీజరులతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసేవలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను >>2

## ఎన్నికల వేళ రూ.50వేలు మించరాదు..
### నియమావళి వివరించిన సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలులో ఉన్న సమయంలో పోటీలో అండే అభ్యర్థులు వారి ప్రతినిధులు,రాజకీయ పార్టీల కార్యకర్తలు రూ.50 వేలకు మించి నగదు రూ.10వేల కంటే ఎక్కువ విలువైన వస్తువులను రవాణా చేయటం నిషిద్ధమని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.పార్టీల >>2



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విజయవాడ వద్ద కృష్ణానదిలో స్నానమాచరిస్తున్న భక్తులు

## శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
### తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా శివరాత్రి వేడుకలు

**హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో శివాలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ముక్కంటి దర్శనానికి భారీగా భక్తులు తరలివచ్చారు. శివరాత్రి శోభతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ ఆలయాల్లో భోళాశంకరుడి దర్శనానికి మూడు నుంచి ఆరుగంటల సమయం పట్టింది. శ్రీకాళహస్తి, శ్రీశైలం, కోటిపల్లి, ద్రాక్షారామం, కోటప్పకొండ, వేములవాడ,కాశీబుగ్గలోని >>2







శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ క్రియేటర్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

## బిసి సబ్ ప్లాన్‌కు రూ.1.5లక్షల కోట్లు వెచ్చిస్తాం: లోకేశ్

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే 5 యేళ్ళలోపు 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బిసి సబ్‌ప్లాన్ గాను 1.5 లక్షల కోట్లు వెచ్చిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తినియోజకవర్గంలోని కొత్తచెరువులో, కదిరి నియోజకవర్గకేంద్రంలో ఏర్పాటు చేసిన 'శంఖారావం' సభలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. మంచి చేసే ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులు ఆదరిస్తారని, తప్పు చేసే వారికి తోలు తీస్తారన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా 'లవ్ ఆల్...సర్వ్ ఆల్' నినాదంతో భగవాన్ సత్యసాయి బాబా సేవకు ప్రతిరూపంగా నిలిచారని, అలాంటి మహనీయుడు నడయాడిన ఈ ప్రాంతం ఎంతో గొప్పదన్నారు. నేడు విధి నిర్వహణలో చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రతిపక్ష నేతలను కార్యకర్తలు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు, వైకాపా నేతల పేర్లను తన రెడ్ బుక్‌లో నమోదు చేసుకుంటున్నానని, తాము అధికారంలోకి రాగానే వడ్డీతో సహా వారికి తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. అవసరం మేరకు జ్యుడీషియల్ విచారణతో జైలుకు పంపుతామన్నారు. మోసానికి ప్యాంట్ షర్టు వేస్తే అచ్చం జగన్‌లా ఉంటాడని, జగన్‌ను చూస్తే బిల్డప్ బాబాయి గుర్తుకు వస్తాడని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి పోటు, తల్లి,చెల్లిని బయటకు గెంటేసిన వ్యక్తి గుర్తుకు వస్తాడని నారాలోకేష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మీ బాబాయ్ కాంగ్రెస్ పార్టీలో ఎందుకు వెళ్లిందో చెప్పాలని సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఎలా న్యాయం చేస్తాడన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధమంటూ లిక్కర్ ధరలను సైతం అమాంతం పెంచి లూటీ చేస్తున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈయన ఒక కట్టింగ్, ఫిట్టింగ్ మాస్టర్ అనిరుజువులు బల్లపై బ్లూబటన్ నొక్కి 10 రూపాయలు వేసి, బల్లకింద రెడ్ బటన్ నొక్కి 100 లాగేస్తున్నాడన్నారు. బాదుడేబాదుడు అంటూ కరెంటు చార్జీలు 9సార్లు పెంచారని, నాలుగుసార్లు ఆర్టీసి చార్జీలు, వంటగ్యాస్, డీజిల్ ,పెట్రోల్ ధరలు బాదుడేబాదుడన్నారు. 30 లక్షల గృహాలను కట్టించి ఇస్తానని ప్రగల్భాలు పలికి చివరకు 3 వేల ఇళ్ళను సైతం కట్టించలేని దుస్థితిలో ఉన్నాడన్నారు. అలనాడు ఇందిరా గాంధీ స్వర్గీయ ఎన్‌టిఆర్‌ను భర్తరఫ్ చేస్తే కొత్తచెరువు ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టగా ఇద్దరు కార్యకర్తలు తమ ప్రాణాలను అర్పించారని, మరెంతో మంది కార్యకర్తలు గాయాలపాలయ్యారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే తనకు ప్రత్యేక అభిమానమని, ఇక్కడి నుండి తన తాతగారు తొలిసారిగా శాసన సభ్యులుగా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ చెడ్డీలు వేసుకొని తిరిగే రోజుల్లోనే చంద్రబాబు అభివృద్ధిఅంటే ఏమిటోరాష్ట్రంలో చేసి చూపించారన్నారు. పవనన్న,చంద్రబాబు కలసి సూపర్ సిక్స్ హామీలు ప్రకటించారని, వీటిని ప్రజల్లోకి వేగంగా కార్యకర్తలు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థినీ, విద్యార్థులపేరున తల్లిదండ్రులకు యేడాదికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున అందిస్తామన్నారు.18యేళ్ళ నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి మహిళకు నెలకు రూ.1500ల చొప్పున యేడాదికి రూ.18 వేలు, 5 యేళ్ళలో రూ.90 వేలు అందిస్తామన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం హక్కు కూడా తమప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గడచిన 5 యేళ్ళలో బిసిలకు ఏం చేశారని, 26 వేల మందిపై దొంగకేసులు బనాయించారని, 300మంది బిసిలను చంపేశారని, 30 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేశారని, రూ.75 వేల కోట్ల బిసి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారన్నారు. జయహో బిసి కార్యక్రమం చేపట్టి బిసి డిక్లరేషన్ ప్రకటించామని, 5 యేళ్ళు నిండిన బిసిలకు 4 వేల పింఛన్ అందిస్తామన్నారు.

# రాష్ట్రంలో మహిళలకే పెద్దపీట

>> రాని వాళ్ళు ఉండకూడదనే అమ్మఒడి పథకం, తెచ్చామన్నారు.ఆడపిల్లలు ఆంగ్ల_మాధ్యమంలో చదవాలని పథకాలు చేపట్టామన్నారు.44.5లక్షల ఖాతాల్లో_ 85లక్షల మందికిపైగా పిల్లలకు అమ్మఒడి అందించామన్నారు.అమ్మఒడి పథకం కింద ఐదుయేళ్ల కాలంలో రూ.32,500కోట్లు అందిస్తామన్నారు. ఆసరా.చేయూతతో స్త్రీల జీవితాల్లో స్వావలంబన తీసుకొస్తున్నామన్నారు.వైఎస్సార్ ఆసరా. వైఎస్సార్ చేయూత ద్వారానే రూ.80వేల కోట్లు అందించామన్నారు.కాపు నేస్తం పథకం ద్వారా కలిగిస్తున్న ప్రయోజనం దిశలోనే పలు పథకాలు అమలు చేస్తున్నామన్నారు.అదే దిశలో అగ్రవర్ణాల పేదల కోసం ఈబీసీ నేస్తం కింద ఏటా రూ.15వేల చొప్పున మూడేళ్లలో రూ.45వేలు అందిస్తా_మన్నారు.మహిళా ఉద్యోగుల క్యాజువల్ లీవ్స్ 20 రోజులకు పెంచామన్నారు.13 జిల్లాల్లో దిశ పోలీసు స్టేషన్లఏర్పాటు చేసామన్నారు. మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విషయంలో తగిన రీతిలో స్పందిస్తున్నామన్నారు.వీటి విషయంలో స్పందించి సత్వర విచారణ చేస్తున్నామన్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న చంద్రబాబు మహిళ పట్ల ఏ విధంగా వ్యాఖ్యానించేవారో గుర్తు తెచ్చుకుంటేనే బాధగా ఉందన్నారు.చంద్రబాబు మహిళలను ఉద్దేశించి చంద్రబాబు దారుణంగా మాట్లాడారన్నారు.అవి తనకు ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు. "కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా "హేళన చేసారన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో వున్న ఇంత దిగజారి మాట్లాడటం తాను ఇప్పటికి మరిచి పోలేనన్నారు.అప్పట్లో స్పీకర్ స్థానంలో ఉన్నవారు కూడా పేదల్లో ఉండాలి.ఆడవాళ్ళు ఇంట్లో ఉండాలన్నారు.వ్యక్తుల కనీస ఆలోచన లేకుండా ఇలాంటి మాటలు విన్నప్పుడు అన్నప్పుడు ఆశ్చర్యాన్ని కలిగించాయన్నారు.మనం ఎలా మహిళకు గౌరవం చూపుతుందో, సమాజం అదే మాదిరిగానే గౌరవం ఇస్తుందన్నారు.ఇటువంటి దారుణమైన పరిస్థితులన్ని మారాలన్నారు.మన తల్లులు మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు.అందువలనే ఇప్పుడు మనం ఈ స్థాయిలో ఉన్నా మన్నారు. దేశంలోనే తొలిసారిగా జెండర్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామన్నారు. 2019లో అధికారం చేపట్టిన దగ్గర నుంచి తమ ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక, రాజకీయ, విద్య,ఉద్యోగ సాధికారతలపై దేశంలోనే మరే ప్రభుత్వం పెట్టనంతగా దృష్టి పెట్టిందన్నారు.మహిళా సాధికారతలో దేశంలోనే ఏపీనెంబరు వన్‌గా నిలిచిందన్నారు..మహిళ సంక్షేమం కోసం అనేక పథకాలు అమలులోకి తీసుకుని వచ్చామన్నారు. గత మూడున్నర ఏళ్లకు పైగా సాగుతున్న తమ పరిపాలనలో మహిళా సంక్షేమం కోసం ప్రవేశపెట్టినపథకాలని అభినందిస్తున్నారు.2011జనాభా లెక్కలు ప్రకారంమహిళల్లో 60శాతం మాత్రమే అక్షరాశ్యత ఉందన్నారు.ఇప్పటికి 40శాతంమంది మహిళలకు చదువు అందడం లేదన్నారు.ఈ ఉద్దేశంతోనే అమ్మఒడిని ప్రవేశ పెట్టామని మరో పర్యాయం స్పష్టం చేసారు.సంపూర్ణపోషణ,ప్లస్.గోరుముద్ద పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

# ఎంపీగా పోటీ చేసే యోచనలో పవన్ కల్యాణ్

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్లమెంట్‌కు పోటీ చేయనున్నారనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఎంపీగా గెలిచి కేంద్రమంత్రివర్గంలో చేరాలని ఆయన భావిస్తున్నారు.పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో టీడీపీతో పొత్తులో ఉన్నారు.తాజా ఈ పొత్తులో బీజేపీ భాగస్వామ్యం కావడం ఖాయమైంది. పొత్తులో భాగంగా ఎక్కువగా ఎంపీ స్థానాలను బీజెపి అధికంగా అడుగుతుంది. 7 ఎంపీ స్థానాలను,16 అసెంబ్లీ స్థానాలను కోరుతుంది. అయి తే నాలుగు ఎంపీ స్థానాలను,10 వరకు అసెంబ్లీ స్థానాలు ఇవ్వాలని టీడీపీ- జనసేన కూటమి నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంపై ఇంకా ఒక స్పష్టత రాని క్రమంలో పవన్‌ను ఎంపీగా పోటీ చేయాలని బిజెపి జాతీయ నాయకులు ఆదేశించినట్లు సమాచారం. అలా అయితే ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంటే సమాంతరంగా కేంద్రమంత్రిగా పవన్ ఉంటారనే వారు వ్యాఖ్యానించినట్లు సమాచారం. దీనికి పవన్ సుముఖత వ్యక్తం చేసా రంటున్నారు.అయితే తాను అసెంబ్లీకి,



లోక్‌సభకు పోటీ చేస్తానని అప్పుడు పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటానని వ్యాఖ్యానించా రంటున్నారు. ఇక పవన్ కల్యాణ్ సీఎం రేసులో ఉండదనే సమాచారం మరో విధంగా కార్యకర్తల్లో తప్పుడు సాంకేతికంగా మారుతుందేమోననే ఆలోచనల్లో ఆయన సన్నిహితులు వ్యాఖ్యానిస్తున్నారంటున్నారు. బీజెపితో జనసేన,టీడీపీ పొత్తు అంశం టీడీపీ, జనసేనలలో కొన్ని వర్గాల క్యాడర్ నాయకులు జీర్ణించుకోలేని పరిస్థితి.ఈ పొత్తు ప్రభావం ఈ మధ్యనే జనసేన,టీడీపీగా నిలు స్తున్న కీలక వర్గాలను దూరం చేసే అవకాశం ఉందంటు న్నారు. ఒక వేళ పవన్ కల్యాణ్ ఎంపీ గా పోటీ చేసే పక్షంలో నెల్లూరు,అనకాపల్లి పార్లమెంటు స్థానాలకు పోటీ చేసే అవకాశం ఉంది.



శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో జవాన్లకు 'ప్రెసిడెంట్‌కలర్స్' ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# టిడిపి-బిజెపి పొత్తు పొడిచింది!

>> దని సమాచారం.

**ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో మళ్లీ ఎన్డీఏ కూటమి:** నేషనల్ డెమోక్రాటిక్ అలయెన్స్ కూటమిలో టిడిపి చేరబోతోంది.. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీచేయనున్నాయి. దీంతో ఇప్పటికే ఉమ్మడి కూటమిగా ఉన్న టిడిపి-జనసేనతో భాజపా ఎన్నికల బరిలోదిగనుంది. కాగా గురువారం రాత్రి అమిత్‌షా, నడ్డాలతో జరిగిన చర్చల్లో రాష్ట్రంలో టిడిపి-జనసేన కూటమి సీట్లు పోను మిగిలిన సీట్లలో కొన్నింటిని భాజపా కోరినట్టు తెలిసింది. దీంతో చర్చల పరంపర మరోసారి శుక్రవారం సాయంత్రం కొనసాగనున్నాయి.

**సీట్ల సర్దుబాటులో తర్జనభర్జన: అవసరమైతే శనివారం కూడా భేటీ**

భాజపా పిలుపుతో టిడిపి అధినేత చంద్రబాబు ఢిల్లీకి వెళ్లటం ఇది రెండోసారి అనే విషయం తెలిసిందే. భాజపా ముఖ్యనేత అమిత్‌షా నివాసంలో నడ్డాతో కలిసి బాబు పవన్ సంయుక్తంగా భేటీ అయ్యారు. తాజా సమాచారం సమాచారం తెదేపా-భాజపా మధ్య పొత్తు ఖరారైంది. అయితే అధికారికంగా మాత్రం ప్రకటించాల్సి ఉంది. సీట్ల సర్దుబాటు పూర్తయిన అనంతరం పొత్తును అధికారికంగా ఇరుపార్టీలు ప్రకటించనున్నాయి. అయితే సీట్ల సర్దుబాటు విషయంపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. భాజపాకు ఎన్ని సీట్లు కేటాయించాలనే విషయంపై ఇప్పటికే చంద్రబాబు,.పవన్ ఒక అవగాహనకు వచ్చే ఈ భేటీల్లో పాల్గొంటున్నారని తెలిసింది. ఈమేరకు జరిపిన సర్వే నివేదిక ప్రకారం భాజపా ఎక్కడెక్కడ పోటీచేస్తే ఎంతలాభం చేకూరుతుంది?, భాజపా కోరినన్ని సీట్లు గనుక కేటాయిస్తే ఎక్కడెక్కడ నష్ట జరుగుతుంది? గతంలో ఎన్ని సీట్లు కేటాయించాం? ఇపుడున్న ఓట్ల శాతం ఎంత? వంటి అంశాలు, సర్వే నివేదికను పరిగణలోకి తీసుకుని అధిష్టానానికి అందజేసినట్టు తెలిసింది. ప్రధానంగా భాజాపాకు 4 నుంచి 5పార్లమెంట్ స్థానాలు, 6నుంచి 8 పార్లమెంట్ స్థానాలను భాజపాకు ఆఫర్ చేయాలని నిర్ణయించినట్టు టిడిపి వర్గాల సమాచారంగా ఉంది. అయితే ఈ ప్రతిపాదనను నడ్డా, అమిత్‌షా అంగీకరిస్తారా లేదా? లేక ఏమైనా ప్రతిపాదనలు చేస్తారా? అనే అంశంపై కూడా శుక్రవారం సాయంత్రం మరోమారు జరిగే భేటీలో ఒకింత స్పష్టత రానుందని తెలిసింది. ఈ దఫా భేటీలో కూడ ఏకాభిప్రాయం రాని పక్షంలో శనివారం కూడ మరోసారి భేటీ జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.. దీంతో శనివారంకూడ చంద్రబాబు, పవన్ ఢిల్లీలో మకాం ఉంటారని తెలిసింది. పూర్తి స్థాయి సఫలీకృతం చేసుకుని శనివారంసాయంత్రం చంద్రబాబు,పవన్‌కళ్యాణ్ ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు చేరుకుంటారని ఆతర్వాత భాజపాతోపొత్తు, సీట్లు కేటాయింపు అంశాలను వెల్లడించనున్నారని సమాచారం.

# 'జన ఔషధి'తో నాణ్యమైన మందులు

>> ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇదిఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటువంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం,విశ్వాసం కలిగిందన్నారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరీ పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంసీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటు న్నామన్నారు.అనుభవం.సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:08/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 195237
2nd Prize Rs.7000/- 25319
3rd Prize Rs.3500/-
13697 62274 64992 65553 67534
76700 77403 79750 87411 88659
4th Prize Rs.200/-
0802 1003 1478 2330 3870 4957 8012
8917 9151 9870
5th Prize Rs.100/-
0002 0269 0849 3111 4071 4816 7349
7788 8219 9813
6th Prize Rs.50/-
0105 1871 3418 4675 6480 7840 9097
0262 1930 3476 4922 6586 7968 9099
0431 2087 3497 4982 6594 8261 9226
0681 2164 3587 4994 6726 8423 9391
0884 2175 3612 5254 6744 8502 9496
0901 2359 3742 5293 6857 8535 9567
0907 2369 3813 5348 6942 8571 9658
1050 2419 4045 5378 6999 8619 9868
1219 2768 4068 5412 7257 8712 9903
1247 2775 4189 5588 7323 8760 9915
1554 2848 4251 5663 7360 8932
1661 3089 4500 5821 7398 8933
1690 3128 4521 5838 7558 8958
1820 3261 4536 6210 7602 8959
1870 3379 4644 6370 7785 9088

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 766320
2nd Prize Rs.7000/- 99466
3rd Prize Rs.3500/-
00078 04329 26723 28664 35484
38532 59655 61537 83973 89729
4th Prize Rs.200/-
0269 1140 1181 2899 3899 4540 5837
8848 9137 9975
5th Prize Rs.100/-
0160 4185 5632 6446 6497 6993 7186
7466 7935 9365
6th Prize Rs.50/-
0009 1927 3003 4995 6241 8020 9402
0024 1930 3040 5111 6321 8111 9583
0085 2193 3140 5159 6456 8118 9617
0093 2198 3231 5275 6514 8277 9660
0175 2213 3274 5451 6524 8368 9670
0216 2395 3290 5535 7049 8453 9672
1041 2474 3339 5574 7068 8476 9766
1160 2477 3460 5655 7107 8545 9903
1363 2507 3561 5698 7219 8567 9936
1405 2750 3844 5708 7273 8584 9953
1531 2773 4108 5783 7279 9036
1532 2785 4167 5867 7415 9225
1727 2810 4397 5942 7660 9333
1816 2834 4786 5943 7866 9361
1908 2878 4878 6138 7974 9395

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:08/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 246100
2nd Prize Rs.7000/- 68446
3rd Prize Rs.3500/-
23895 25378 26851 28033 36838
37844 47272 78508 80940 89522
4th Prize Rs.200/-
1280 2035 2437 2961 3047 3974 4880
6909 7488 8790
5th Prize Rs.100/-
3001 3488 3776 5820 6599 6952 7334
7886 8343 9618
6th Prize Rs.50/-
0045 1432 2936 4438 6079 7382 8298
0046 1435 2999 4682 6187 7418 8408
0112 1447 3031 4737 6208 7461 8588
0185 1531 3037 5231 6664 7468 8599
0210 1700 3134 5276 6789 7596 8826
0220 1754 3227 5352 6875 7610 8850
0319 1989 3343 5605 6882 7656 8892
0408 2092 3423 5626 6958 7715 9164
0605 2195 3518 5748 7053 7728 9480
0659 2196 3703 5788 7079 7859 9849
0821 2326 3732 5827 7091 7864
1035 2736 4124 5907 7097 7921
1117 2801 4216 5940 7104 8035
1340 2818 4233 5962 7248 8130
1418 2851 4259 6073 7342 8265

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 331950
2nd Prize Rs.7000/- 00921
3rd Prize Rs.3500/-
23631 26013 36832 47434 49958
50050 65069 88307 88365 88547
4th Prize Rs.200/-
1158 1182 1383 1709 3112 3675 4577
5633 6694 9803
5th Prize Rs.100/-
0253 2315 2708 2843 3058 3710 4166
4520 5963 9218
6th Prize Rs.50/-
0046 1313 2832 4378 5900 7288 8687
0069 1424 2922 4443 5906 7513 8793
0293 1444 2933 4500 5961 7579 8850
0300 1450 2969 4692 6008 7593 8912
0351 1713 3114 4737 6024 7687 9246
0433 1716 3275 4805 6074 7791 9385
0526 1893 3309 4985 6364 7842 9514
0742 2060 3375 5025 6419 7888 9520
0788 2084 3494 5152 6454 7950 9599
0865 2172 3521 5270 6588 8046 9693
0949 2281 3794 5318 6616 8116
1098 2300 3856 5460 7079 8279
1208 2364 4110 5672 7091 8395
1247 2747 4165 5729 7267 8474
1276 2770 4224 5882 7269 8479

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:08/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 152328
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11103 20681 52619 54287 57775
62079 64610 86043 94881 96764
4th Prize Rs.200/-
1558 1966 2703 4204 4467 4980 5255
8748 9327 9994
5th Prize Rs.100/-
1130 1531 1606 2350 3744 6829 7120
7220 7477 9566
6th Prize Rs.50/-
0215 1795 3364 4982 6626 8425 9402
0223 1861 3368 5044 6655 8503 9440
0344 1866 3380 5483 6841 8528 9541
0452 1943 3435 5621 6929 8766 9619
0488 2027 3541 5749 7032 8813 9665
0539 2192 3613 5945 7336 8988 9691
0596 2234 3638 6012 7498 9080 9710
1123 2287 3777 6111 7628 9112 9825
1211 2406 3984 6275 7633 9115 9843
1240 3104 4002 6324 7643 9140 9947
1409 3168 4383 6326 7716 9142
1447 3178 4598 6469 7780 9153
1484 3189 4607 6563 7813 9188
1567 3190 4614 6568 8000 9341
1651 3355 4924 6571 8036 9372

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 583451
2nd Prize Rs.7000/- 38711
3rd Prize Rs.3500/-
15690 51238 76445 76546 86551
90635 91889 93291 95686 97510
4th Prize Rs.200/-
0068 3857 4874 5491 5907 6127 6131
6711 6816 7051
5th Prize Rs.100/-
1847 2617 4386 4433 4553 7429 7957
8213 8409 9039
6th Prize Rs.50/-
0038 1499 3591 5161 6521 7953 9141
0057 1723 3727 5176 6543 8010 9225
0302 1853 3795 5255 6586 8109 9256
0362 1945 3883 5283 6678 8114 9333
0455 2115 3886 5294 7115 8128 9406
0516 2285 3984 5311 7308 8380 9548
0630 2620 4099 5313 7424 8398 9688
0799 2627 4335 5387 7497 8537 9723
0901 2737 4379 5556 7643 8624 9751
0928 2842 4453 5662 7677 8783 9801
1044 2964 4485 5771 7692 8818
1081 2981 4603 6043 7731 8908
1143 3151 4660 6108 7812 8917
1172 3286 4864 6178 7848 9103
1377 3546 4966 6454 7929 9132

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:08/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 623284
2nd Prize Rs.7000/- 30854
3rd Prize Rs.3500/-
19640 25974 44800 49007 53105
58051 71978 72335 75292 82418
4th Prize Rs.200/-
0734 1073 2229 3081 3267 3829 5154
7920 8896 9207
5th Prize Rs.100/-
0034 0227 0998 2994 3166 4515 4761
6884 7085 7578
6th Prize Rs.50/-
0056 1865 3746 5240 6622 8017 9271
0162 2157 3870 5308 6624 8111 9284
0221 2192 3947 5580 6627 8226 9357
0388 2509 3963 5613 6911 8309 9421
0449 2584 4501 5831 7164 8392 9500
0483 2619 4520 5933 7415 8546 9769
0849 2762 4651 5937 7520 8557 9868
0956 2773 4755 6204 7523 8575 9940
1077 3233 4797 6344 7572 8600 9945
1254 3302 4847 6351 7589 8742 9951
1286 3353 5060 6377 7606 8951
1334 3409 5105 6390 7626 9033
1531 3460 5191 6408 7638 9203
1641 3620 5198 6500 7706 9218
1862 3699 5227 6537 7858 9249

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 494408
2nd Prize Rs.7000/- 61459
3rd Prize Rs.3500/-
04379 34980 46396 49568 50375
52275 55997 65900 69614 96916
4th Prize Rs.200/-
1710 2250 2305 3015 3049 3465 3624
5167 5511 6995
5th Prize Rs.100/-
2733 3266 5455 5650 6101 7767 7937
9313 9508 9538
6th Prize Rs.50/-
0021 1242 2829 4719 6304 7777 9044
0194 1329 2944 4737 6311 7980 9053
0281 1340 3185 4770 6561 8038 9168
0322 1396 3304 4789 6595 8066 9200
0347 1559 3411 4949 6687 8106 9277
0568 1666 3444 5009 6765 8209 9299
0811 1679 3461 5015 6927 8278 9346
0926 1784 3555 5043 6974 8366 9517
0941 1822 3562 5106 7114 8424 9790
0946 1926 3626 5254 7214 8445 9830
1043 2204 3953 5362 7218 8552
1087 2505 4179 5378 7275 8646
1172 2511 4425 5949 7504 8768
1192 2565 4487 6104 7562 8850
1203 2707 4516 6242 7565 8910

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:08/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 926734
2nd Prize Rs.7000/- 68765
3rd Prize Rs.3500/-
05385 17534 23549 46690 49979
51068 54322 58609 90528 93506
4th Prize Rs.200/-
2199 3074 3232 4250 4631 5517 7487
7700 8255 8258
5th Prize Rs.100/-
1305 1755 1824 1983 1986 3310 3864
4003 7829 9486
6th Prize Rs.50/-
0064 1783 3552 4957 6179 7315 8649
0107 1788 3624 5029 6197 7372 8825
0145 1854 3759 5167 6219 7430 8988
0348 1914 4019 5285 6364 7516 9032
0549 2019 4097 5286 6367 7658 9188
0669 2021 4233 5295 6569 7697 9392
0694 2080 4281 5327 6770 7960 9428
0833 2214 4464 5376 6821 7985 9603
0994 2325 4552 5439 6836 8183 9702
1264 2337 4634 5545 6882 8383 9939
1371 2408 4642 5565 6948 8487
1390 2509 4702 5737 7037 8488
1406 2564 4882 5870 7093 8514
1654 3155 4892 6101 7287 8524
1701 3475 4913 6166 7292 8550

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 452859
2nd Prize Rs.7000/- 78252
3rd Prize Rs.3500/-
10188 24321 26660 39400 49234
52324 72732 88465 88700 97622
4th Prize Rs.200/-
1326 2115 2208 3365 5216 6238 6425
7156 8790 9927
5th Prize Rs.100/-
0055 0240 3199 3322 4103 4601 5283
5508 6857 8913
6th Prize Rs.50/-
0371 1992 3289 4715 5517 6961 9044
0493 2050 3483 4740 5519 7246 9280
0503 2072 3525 4805 5640 7295 9357
0621 2105 3530 4836 5643 7540 9438
0870 2321 3549 4896 5758 7580 9497
0982 2349 3791 4906 5765 7873 9596
1020 2395 3826 4915 5856 8141 9602
1081 2526 3889 4947 5918 8210 9713
1088 2541 4010 5048 5953 8313 9773
1113 2770 4039 5241 6278 8473 9976
1177 2875 4177 5303 6476 8646
1189 2887 4212 5369 6556 8656
1217 2960 4289 5455 6634 8703
1331 3131 4331 5474 6678 8760
1669 3276 4414 5506 6871 8868

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:08/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 449147
2nd Prize Rs.7000/- 51243
3rd Prize Rs.3500/-
16722 27565 38572 49398 49765
51639 62663 73129 84304 95230
4th Prize Rs.200/-
0626 3106 3293 3685 5844 7093 7382
7956 8714 9834
5th Prize Rs.100/-
0997 1739 2169 2706 2938 3269 4856
5534 6777 8576
6th Prize Rs.50/-
0355 1712 3038 4536 5711 7404 9086
0469 1834 3064 4591 5988 7442 9102
0490 1846 3462 4741 6012 7730 9175
0542 1899 3724 4813 6212 7841 9233
0605 1973 4059 4936 6320 7983 9344
0617 2007 4082 5096 6539 8061 9357
0743 2040 4119 5130 6544 8236 9510
0763 2414 4151 5174 6583 8299 9698
0852 2455 4182 5200 6765 8353 9768
1042 2523 4213 5225 6785 8623 9790
1054 2555 4318 5241 6812 8750
1083 2736 4390 5248 6829 8765
1334 2786 4466 5381 6831 8772
1430 2840 4470 5558 7019 8987
1543 2926 4509 5675 7400 9050

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 126633
2nd Prize Rs.7000/- 59894
3rd Prize Rs.3500/-
15535 26486 37398 48238 59434
61824 72325 72782 83972 94802
4th Prize Rs.200/-
0670 2158 4312 4487 5474 7127 9411
9591 9607 9818
5th Prize Rs.100/-
1226 4391 4407 5362 5545 5998 6918
7214 8163 8383
6th Prize Rs.50/-
0212 1857 3804 5237 6232 7449 8705
0261 1879 3891 5287 6345 7475 9080
0599 2193 3979 5324 6429 7675 9133
0620 2490 3983 5451 6462 7730 9183
0624 2518 4009 5470 6573 7762 9413
0761 2560 4105 5524 6587 7824 9445
0885 2642 4145 5658 6637 7861 9460
0984 2682 4320 5719 6842 7930 9521
1103 2729 4325 5730 7148 7981 9666
1315 2966 4564 5798 7151 8105 9696
1402 3079 4656 5901 7173 8194
1411 3164 4711 5959 7247 8212
1565 3448 4797 5975 7285 8338
1679 3590 4851 6034 7297 8381
1709 3656 4879 6191 7432 8442

# ఎన్నికల వేళ రూ.50వేలు మించరాదు..

>> స్టార్ క్యాంపెయినర్లు రూ.లక్షకు మించి నగదు కలిగి ఉండకూడదని స్పష్టం చేసారు.పరిమితికి మించి నగదు రవాణా చేస్తున్న వాహనాలను కుడా ఆ నగదుతో పాటుగా సీజ్ చేస్తామని చెప్పారు.పరిమితికి మించి నగదు రవాణా చేస్తున్న వాహనాలను కుడా ఆ నగదుతో సీజ్ చేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్ని సంఘం తాజాగా మార్గదర్శకాలను,సూచనలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు నిన్న సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించిన కీలక వివరాలను నేడు మీడియాకు అందుబాటులో తీసుకుని వచ్చారు. కులం,మతం,భాష ప్రాతిపదికన ఓటర్లను ప్రేరేపించడం,ఓట్లు అడగటం నిషిద్ధమన్నారు.లోక్‌సభ అభ్యర్థులు రూ.95లక్షల వరకు,శాసనసభ అభ్యర్థులు రూ.40లక్షల వరకు ఖర్చు చేసేందుకు అనుమతి ఉంది. బహిరంగ సభల నిర్వహణ, పోస్టర్లు,బ్యానర్లు,వాహనాల కోసమే ఈ మొత్తాన్ని మాత్రమే వెచ్చించాల్సి ఉంది.ఓటర్లను ప్రభావితం చేసేలా నగదు, కానుకలు,మద్యం ఇతర వస్తువులు పంపిణీ చేయటాన్ని చట్ట విరుద్ధమైన వ్యయంగా పరిగణిస్తామన్నారు.ఎన్నికల వ్యయం కోసం అభ్యర్థులు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతా,రోజు వారీ ఖర్చుల రిజిస్టర్ నిర్వహించాలన్నారు. పార్టీలు,అభ్యర్థులు చేసే ఎన్నికల వ్యయంపై పూర్తి స్థాయిలో నిఘా ఉంటుందని స్పష్టం చేసారు.

# పునర్వివాహంచేసుకున్న వితంతువులకు రూ.2 లక్షల నగదు

## జార్ఖండ్‌లో కొత్తపథకం ప్రారంభించిన సీఎం చంపైసోరెన్

**రాంచి, మార్చి 8:** దేశంలోనే మొట్టమొదటిసారిగా జార్ఖండ్‌ప్రభుత్వం వితంతు పునర్వివాహాలకు నగదు ప్రోత్సాహకాలనుప్రకటించింది. ముఖ్యమంత్రి చంపై సోరెన్ ఈపథకాన్ని లాంఛనంగాప్రారంభించారు. ఈ స్కీంలో ఎవరైనా వితంతువు పునర్వివాహంచేసుకుంటే ఆమెకు నగదు ప్రోత్సాహకంగా ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు అందచేస్తుంది. లబ్దిదారులు పునర్వివాహంచేసుకునే వయసులో ఉండాలి. ఈపథకం ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు వర్తించదు. పునర్వివాహంచేసుకున్న ఏడాదిలోపు దరఖాస్తుచేసుకోవచ్చు. అయితే తొలిభర్త మరణధృవీకరణ పత్రంతోపాటు రెండో వివాహ ధృవీకరణపత్రాలుకూడా అందించాల్సి ఉంటుంది. ఎవరైనాసరే భర్తచనిపోయిన తర్వాతపిన్నవయసు వితంతువులు కొత్తజీవితాన్ని ప్రారంభించాలని కోరుకుంటారని, అటువంటి వారికోసం జార్ఖండ్‌ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని సీఎం ప్రకటించారు.

# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

>> కాశీవిశ్వేశ్వర ఆలయం, కీసర రామలింగేశ్వరస్వామి ఆలయం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగమంతుల ఆలయం, వెయ్యి స్తంభాలగుడి తదితర ఆలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే ముక్కంటి దర్శనం కోసం బారులు తీరి నిలబడ్డారు, శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. గోదావరి, కృష్ణ నదీతీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలివెళ్లారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తి అలయంలో గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత నుంచే భక్తులను దర్శనానికి అనుమతి ఇచ్చారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీశైలంలో పాగాలంకరణ, కల్యాణోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్‌లో వెయ్యి స్తంభాల గుడిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 17 ఏళ్ల తరువాత పునఃనిర్మించిన వెయ్యి స్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. విద్యుత్ దీపాలతో అలంకరించడంతో వెయ్యి స్తంభాల గుడి ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఇక్కడి సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వరసామి అలయాలకు భక్తులు పోటెత్తారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం రాజన్నకు పట్టు వస్త్రాలను సమర్పించింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్సవాల్లో పాల్గొని ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను బహుకరించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర సామి ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజలు. అభిషేకాలు నిర్వహించారు. భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేసి కాళేశ్వరుడిని దర్శించుకున్నారు. గోదారిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకుని మారేడు దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో, వాడపల్లి అగస్తేశ్వర సామి ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌కు సమీపంలో కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ గుట్టపై 108 శివలింగాలు ఉండటంతో భక్తులు ఆయా లింగాల వద్ద అభిషేకాలు చేసి పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో అనుబంధంగా కొనసాగుతున్న శ్రీశ్రీ పర్వతవర్థిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. జగిత్యాల జిల్లా మల్లాపూర్‌లో గోదావరి తీరానికి వెయ్యి అడుగుల ఎత్తులో ఉన్న శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. శైవక్షేత్రాల్లో భక్తుల తాకిడి దృష్టిలో ఉంచుకుని ఆలయ కమిటీలు, అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో మంచినీరు, మజ్జిగ వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటంతో రికార్డు స్థాయిలో మహిళలు పుణ్యక్షేత్రాలకు తరలివెళ్లారు. తెలుగు రాష్ట్రాల్లో దూర ప్రాంతాల నుంచి శైవక్షేత్రాలకు ప్రత్యేక సర్వీసులను నడిపారు, శివరాత్రికి భక్తుల జాగారణ ఉండటంతో రాత్రి సమయంలో భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## వారం - వర్జ్యం

తేది: 09-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
చతుర్దశి సా 6:18 , ధనిష్ఠ ఉ 7:54
శతభిషా తె 4:56 వ,మ 02:13 -3:37,
దు:ఉ 06:29 - 08:05,
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:**కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. బహుమతులు అందుకుంటారు.

**వృషభ:**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న, అవసరానికి డబ్బు అందుతుంది.

**మిథునం:**పనులు నిదానంగా సాగుతాయి. దూరప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం**: పాత బాకీలు వసూలవుతాయి. నూతన ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**సింహం**: ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.నూతన విద్యావకాశాలు పొందుతారు.

**కన్య:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**తుల :** ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తొలగును. ఆర్థిక లావాదేవీలు అనుకూలం.

**వృశ్చికం:**వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు.ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు**: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.సోదరులు కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం** :ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.విందు, వినోదాలు, శుభకార్యాలలో పాల్గొంటారు.

**కుంభం:**ప్రముఖులతో పరిచయాలుపెరుగుతాయి.రాజకీయ పైరవీలు లభిస్తాయి .

**మీనం** :పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శివనామస్మరణ


క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, మార్చి 8 ప్రభాతవార** శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరునికి శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. వేకువ జాము 2గంటల నుంచే ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఇఒ వి.యస్ నాగేశ్వరరావు వారి సిబ్బంది తిష్టవేసి భక్తులకు సుదర్శనం కోసం ప్రయత్నించారు. గతానుభవాలతో ఈ ఏడాది ఇంజనీరింగ్ విభాగం క్యూలైన్లను సంస్కరించారు. అంతేకాక గేట్లు తగ్గించారు. క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రూపకల్పన చేసారు. ఇక నాల్గవ గేటుకు తాళాలు తగిలించి ప్రత్యేకంగా విఐపిలకు మాత్రమే ఎఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు.. ఇక శ్రీకాళహస్తి డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి, సిఐలు నరసింహారావు, రారాజు, అజయ్ కుమార్‌లు ఇక్కడ గతంలో పని చేసిన పోలీసు అధికారులను కంచుగడప వద్ద నియమించటంతో వివాదాలకు అతీతంగా భక్తులు దర్శనానికి వెళ్ళారు.

**ప్రజా ప్రతినిధుల పర్య వేక్షణలో . . .**

శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు ప్రజాప్రతి నిధులు దగ్గరుండి దర్శనాలకు అవకాశం కల్పిం చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచు కొని శివరాత్రి పర్వదినాన ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా పర్యవేక్షించారు. స్వామి గర్భగుడి వద్ద ప్రధానార్చకుల సంబంధం గురుకుల్‌తో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కూర్చొని వచ్చిన భక్తులు ఎంతో చక్కగా దర్శనం శివరాత్రి వేళ స్వయంభువును దర్శించుకున్నారు. అయితే నెల రోజులుగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంతో పకడ్బందిగా ప్రణాళికలు రూపొందించారు. వాటిని అమలు పరచాలని కొత్త ఇఒ నాగేశ్వరరావుకు ఆదేశించారు. ఆచణలో కొన్ని సమస్యలు ఎదుర్కొక తప్పలేదు. వేరు వేరు టిక్కెట్లు కోసం వేర్వేరుగా దారులు ఏర్పాటు చేసినా భక్తులకు అవకాశం అవగాహన లేకుండా దక్షిణ గోపురం నుంచే ప్రవేశించుటకు ప్రయత్నించటం కంట్రోల్ చేయలేక పోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రణాళికలు రూపొందిస్తున్నారు కానీ ఆచరణలో ఎందుకో పూర్తి స్థాయిలో సక్సస్ కాలేకపోతున్నారు. శాసనసభ్యుడు స్వామి గర్భగుడి వద్ద కూర్చొని భక్తులకు రుద్రాక్షలు, పూలు, పండ్లు పంపిణి చేసారు.

**అందరిని సంతృప్తి పరచాలన్నదే లక్ష్యం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన దర్శనాలకు సంబంధించి ఇఒ నాగేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వచ్చిన విఐపిలతో పాటు సామాన్య భక్తులకు సుదర్శనం, అతిధులకు సంతృప్తికరదర్శనం కోసం తాము క్యూలైన్లను ఇఇ నూకారత్నం, స్థానిక అధికారులు, సిబ్బందితో కలసి ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ నేపధ్యంలో నూటికి నూరు పాళ్ళు విజయవంతం అని చెప్పలేను కాని వచ్చిన అతిథులు, సామాన్యభక్తులకు సంతప్తికర దర్శనం లభించిందని భావిస్తున్నానన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో తమ శక్తి చాటుతున్నారు

### - డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలు అన్ని రంగాల్లోను శక్తి చాటుతున్నారని డిజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. డీఆర్‌డీవో, ఇస్రో వంటి కీలక సంస్థల్లో ప్రాజెక్టు డైరెక్టర్‌లుగా రాణిస్తున్నారన్నారు. అత్యంత శక్తివంతమైన రీతిలో నేర నియంత్రణ చేయగలిగే రీతిలో మహిళా పోలీసులున్నారన్నారు. స్త్రీల రక్షణ, భద్రతకు పోలీసు అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డీజీపీ కార్యాలయంలోని ఉన్నతాధికారిణిలతో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు.

మహిళ రక్షణలో భాగంగా దిశ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 1.30కోట్ల మం దికిపైగా అందులో నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు ప్రధాన కార్యాలయంలో జెఏవోగా విధులు నిర్వర్తిస్తూ ఆరుసార్లు హిమలయ పర్వతాలను అధి రోహిం చిన పద్మావతిని అభినందించారు .రూ.25000 నగదు బహుమతిగా ప్రకటించారు. శాంతి భద్రతల అడిషినల్ డీజీ శంఖ బాత్ర బాగ్చి,


సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ డీఐజీ రాజకుమారి, టెక్నికల్ సర్వీసెస్ డీఐజీ లక్ష్మితో పాటు ఉన్నతాధికారిణులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ పాలనలో తిరుమల సర్వనాశనం

### పింక్ డైమండ్‌పై జగన్ ప్రభుత్వం విచారణ ఎందుకు జరపదు?

### టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి కోసం తప్పుడు పనులతో అధర్మ మార్గంలో టిటిడి ఇఒ ధర్మారెడ్డి, వైవిసుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు కలిసి పవిత్ర తిరుమలను సర్వనాశనం చేశారని టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరామ్ ప్రసాద్ దుయ్యబట్టారు.. గత అయిదేళ్లుగా తానుచేసిన, చేస్తున్న పనులపై ధర్మారెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అవినాష్‌రెడ్డిని హత్య కేసు నుంచి రక్షించాలని ఏకంగా హోంశాఖ కార్యదర్శిని సునీతారెడ్డితో ధర్మారెడ్డి మాట్లాడించింది నిజం కాదా? అని ప్రశ్నించారు.. టిడిడి ఈవోగా తనను నియమించాలనుకున్నపుడు తనపై ఉన్నకేసుల వివరాలను ధర్మారెడ్డి దాచింది నిజం కాదా? అంటూనిలదీశారు. తనపై వచ్చిన ఆరోపణలు నిజమో? కాదో? ధర్మారెడ్డి ప్రజల ముందుకొచ్చి చెప్పాలని అన్నారు. ధర్మం ధర్మంలోనే చేరుతుందని, పాపం ఎప్పటికీ పాపాన్నే ఆశ్రయిస్తుందనే వాస్తవం టిటిడి ఈవో ధర్మారెడ్డి గ్రహించాలన్నారు. అలాగే రమణ దీక్షితుల్ని అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం చేసి లబ్ది పొందినందునే, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పింక్ డైమండ్ విచారణ జరిపించలేదన్నారు. రమణదీక్షితులు గతంలోజగన్ ప్రలోభాలకు లొంగే పింక్ డైమండ్‌పై దుష్ప్రచారంచేసి, అది చంద్రబాబు ఇంట్లో ఉందని చెప్పారన్నారు. ఆయనచేసిన పనికి నాడు సిఎంగా ఉన్నా కూడ చంద్రబాబు ఆగ్రహించలేదని, పెద్దమనసుతో



వదిలివేశారన్నారు.. పింక్ డైమండ్‌పై దుష్ప్రచారం చేయించిన జగన్‌రెడ్డి తాను సిఎం అయ్యాక దానిపై ఎందుకు విచారణ జరిపించలేదని ప్రశ్నించారు.. ఎక్కడున్నదీ ఎందుకు తెల్చలేదన్నారు.

కారణం తాను రమణదీక్షితుల ద్వారా దుష్ప్రచారం చేయించానని జగన్‌కు తెలుసు కాబట్టే అని అన్నారు. ఎన్నికలకు ముందు హిందువుల ఓట్లు దండుకోవటానికి జగన్‌రెడ్డి, రమణదీక్షితులు లాంటి వారిని అడ్డుపెట్టుకుని లబ్దిపొం దారన్నారు.. అదే రమణ దీక్షితులు నేడు తిరుమల స్వామి కైంకర్యసేవల్లో జరిగే లోపాలపై నోరు తెరిచినందుకు జగన్‌రెడ్డి ఆగ్రహానికి గురై, ప్రభుత్వంపెట్టిన కేసులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రధాన అర్చకుల పదవి నుంచి తొలగించబడిన రమణదీక్షితులు , జగన్‌రెడ్డి నిర్వాకంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని బుచ్చిరామ్ ప్రసాద్ వ్యాఖ్యానించారు.. ఇప్పటికైనా మంచివారెవరో, చెడ్డవారెవరో ఎవరు ధర్మం పక్షాన ఉంటారో ఎవరు హిందూ ధర్మాన్ని రక్షిస్తారో రమణదీక్షితులు గ్రహించాలన్నారు.



## మహిళల్ని మహారాణుల్లా గుర్తించే ప్రభుత్వం రాబోతోంది

### - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవాళికి ప్రాణం పోసే మహిళా+ లోకానికి అంతర్జాతీయ మహిలా దినోత్సవ శుభాకాంక్షలు అని, ఆమె లేని లోకాన్ని ఊహించుకోవటమే కష్టం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా ఆయనమాట్లాడారు.. గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి పాలనలో మహిళలు పడిన వేదన , ఆందోళన వర్ణించటం సాధ్యం కాదని అన్నారు. దాడులు, దౌర్జన్యాలతో మహిళా లోకం బిక్కచచ్చిపోయిందన్నారు. కల్తీమద్యంతో లక్షలాది మంది మహిళల మాంగల్యాలు తెంచారన్నారు. సొంత చెల్లెళ్లను, కన్నతల్లిని ఇంటోంచి గెంటేసిన దుర్మార్గుడు సిఎం జగన్‌రెడ్డి ఇన్నాళ్లూ కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టారన్నారు. బటన్ నొక్కుడు అంటూ కట్టు కథలు చెబుతూ, దగా చేశారన్నారు. మహిళలు మహారాణుల్లా బతకాలని చంద్రబాబు నాయుడు అహర్నిశలు అండగా నిలిచారని తెలిపారు.. అంతర్జాతీయ వేదికలపై కూర్చుండబెట్టారని అన్నారు.

కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక హత్యలు, అత్యాచారాలు తప్ప అండగా నిలవాలనే ఆలోచనే చేయలేదని అన్నారు. ఇన్నాళ్లూ అనుభవించిన వేదన చాలు అని, మహిళా శక్తిని మహాశక్తిగా గుర్తించే తెలుగుదేశం పార్టీ జెండా పట్టి, అరాచక శక్తుల్లి తరిమికొట్టండి అంటూ పిలుపునిచ్చారు. మరో 40 రోజుల్లో మహిళా పక్షపాత ప్రభుత్వం రాబోతోందని అన్నారు. మహిళల్ని మభ్యపెట్టే రోజులు పోయి, మహారాణుల్లా గుర్తించే ప్రభుత్వం ఏర్పడనుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## విజయవాడ సబ్‌జైలులో రిమాండ్ ఖైదీ మృతి

**విజయవాడ, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ సబ్‌జైలులో ఒక రిమాండ్ ఖైదీ అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందాడు. గొల్లపాలెం నివాసి బాలగంగాధర్ తిలక్ బాగా తాగిన స్దితిలో మోటారు వాహనాన్ని నడుపుతున్నాడు, పోలీసులు తనిఖీలో ఈ విషయాన్ని అది గమనించారు డ్రంక్ డ్రైవ్ కేసులో నిందితునిగా పటుబడ్డిన అతనిపై కేసు నమోదు చేసారు. గురువారం అతన్ని కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు అతనికి సబ్‌జైలు రిమాండ్‌ను విధించింది. అతను రిమాండ్‌లో ఉన్న బ్యారెక్‌లో స్పృహ తప్పి ఉండగా జైలు సిబ్బంది ఆస్పత్రికి తరలించేందుకు అ మార్గమద్యమంలోనే మరణించారు. జైలు అధికారులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నిరంగాల్లో మహిళలకు సగభాగం కేటాయించాలి

### - రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన

**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలు ఆకాశంలో సగభాగం, అవకాశాల్లో సగం అంటూ మహిళలను పొగడ్తలకే పరిమితం చేస్తున్నారు తప్ప అన్నిరంగాల్లో వారి జనాభా దామాషా ప్రకారం సగభాగం వాటా ఇవ్వాలనిమాత్రం ఎవరూ భావించటం లేదని ఎపి బిసి సంక్షేమ సంఘంఅధ్యక్షుడు కేసనశంకరరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన మహిళా సదస్సులో ఆయన మాట్లాడారు.. అనాధిగా మహిళలు పురుషాధికత్యత , వివక్షతలతో అన్నివిధాలా సామాజిక అణచివేతకు, పీడనకు, దోపిడీకి గురవుతూనే ఉన్నారన్నారు.. తొలిగా భారతదేశంలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు 1848లోనే తొలి బాలికల పాఠశాలను నెలకొల్పి స్త్రీ విద్యకు నాంది పలికారని గుర్తుచేశారు. మహిళలు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అభ్యున్నతికి తోడ్పడుతున్నారని చెప్పారు.

## పుంగనూరుకు హీరో సిఎం జగన్, విలన్ చంద్రబాబు

### - మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి

**పుంగనూరు,మార్చి 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అత్యంత కీలకమైన పుంగనూరు నియోజకవర్గ చరిత్రలో సిఎం జగన్మోహన్‌రెడ్డి హీరోగా సువర్ణాక్షరాల అభివృద్ధిని అందిస్తే, అభివృద్ధిని అడ్డుకున్న విలన్‌పాత్రలో చంద్రబాబు ప్రజలకు గుర్తుండిపోతారని రాష్ట్ర అటవీ, విద్యుత్, శస్త్రసాంకేతిక, భూగర్భవనరులశాఖల మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలో రూ.2.35 కోట్లతో నిర్మించిన జడ్పీ అతిధిగృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పుంగనూరు అభివృద్ధిలో తన పాత్ర ప్రజలకు, ముఖ్యమంత్రికి మధ్యన వంతెనలాంటిదని, అయితే, ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపనుల విజయాలన్నీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే చెల్లుతుందన్నారు. తాను పుంగనూరుకు వచ్చినప్పటినుంచి ఈ ప్రాంతాన్ని వృద్ధిలోనికి తీసుకురావాలని తీవ్రంగా శ్రమించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 2009 తాను పుంగనూరు ఎమ్మెల్యేగా, మంత్రిగా దివంగత వైఎస్సార్ వద్ద పుంగనూరు అభివృద్ధికి అన్ని పూర్తిస్థాయి చర్యలు ప్రారంభించానన్నారు. అయితే, ప్రమాదంలో సిఎం వైఎస్సార్ మరణించిన తరువాత వచ్చిన కిరణ్, ఆతరువాత వచ్చిన చంద్రబాబులు తనపై ఉన్న రాజకీయకక్షతో సిఎం హోదా దుర్వినియోగపరుస్తూ, పుంగనూరు అభివృద్ధిని పూర్తిగా అడ్డుకున్నారన్నారు. సమ్మర్‌స్టోరేజి ట్యాంకు, ఆర్టీసిడిపో, పట్టణాభివృద్ధి, నేషనల్ హైవే విస్తరణ, బైపాస్‌రోడ్డుల కోసం 2014 నుంచి తాను చేసిన యత్నాలకు చంద్రబాబు అడుగడుగునా అడ్డుకుని, తన యత్నాలను దారుణంగా అణగదొక్కారన్నారు. అయితే, 2019లో ముఖ్యమంత్రిగా జగన్ రావడంతో పుంగనూరుకు కావాల్సిన వరాలిచ్చారని, అన్నిపనులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, ఇపుడు పుంగనూరులో పరిశ్రమలకు కూడా ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారన్నారు. ఇంతటి సాయం చేసన సిఎం జగన్‌కే పుంగనూరు ప్రజలు మద్దతుఇవ్వాలని, మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఎంపి మిదున్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌తో ఉన్న సాన్నిహిత్యంతో పాటూ



కేంద్రంనుంచి వెంటవెంటనే అనుమతులు సాధించి బైపాస్‌రోడ్డు ఏర్పాటు సాధ్యం చేశామన్నారు. పుంగనూరు సేవకు తాము అంకితభావంతో ఉన్నామని, ఊరి అభివృద్ధిని అడ్డుకున్న చంద్రబాబునాయుడు ఏముఖం పెట్టుకుని పుంగనూరుకు వస్తారో చూడాలన్నారు. ఎంపి ఎన్ రెడ్డప్ప, జడ్పీ సిఇఓ గ్లోరియా, మైనార్టీకార్పొరేషన్ ఈడిప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు కొండవీటి, వెంకటరెడ్డి యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా, ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, నాయకులు జింకా చలపతి, కృష్ణమూర్తి, కాంట్రాక్టర్‌మురుగప్ప, ఆర్టీసి మజ్దూర్ యూనియన్ ఛైర్మన్ జయరామిరెడ్డి పాల్గొన్నారు.

## దోపిడీలో చంద్రబాబును మించిన వారు లేరు

### - వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల




**విజయవాడ,మార్చి8,ప్రభాతవార్తప్రతినిధి:** గుట్టు చప్పుడు కాకుండా అతి చాకచక్యంగా దోపిడీ చేయడంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును మించిన వారు లేరని మళ్ళీ రుజువైందని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. అందుకు 20ఏళ్ళ కితం చంద్రబాబు చేసిన మహా దోపిడిని చూసి తెలంగాణా హైకోర్టు సైతం విస్తుపోవడమే ఓ సాదృశ్యమన్నారు. ఆయన దోపిడిపై తెలంగాణా హైకోర్టు తీర్పును ఎందుకు ఆయన పార్టీ అనుకూల సామాజిక మాధ్యమాలు బయట రాకుండా ప్రయత్నిస్తున్నా యన్నారు. ఐఎంజీతో సంబంధం లేకుండా 850 ఎకరాల స్థలాలు చంద్రబాబు అపదర్మ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే నాలుగు రోజుల్లో తన అనుకూల వర్గాలకు ఇచ్చేస్తారన్నారు. అమరావతిలో కుడా 17 వందల ఎకరాలను బోగస్ కంపెనీలకు కట్టబెట్టారన్నారు. ఐఎంజీ స్కామ్ లాగే సేమ్ అమరావతిలో కుడా చేసారు. చంద్రబాబు, తన మనుషులంతా ఆ ప్రైమ్ ఏరియాలోని భూములు ఉండేలాద ప్లాన్ చేసారన్నారు. దాని అభివృద్ధి మాత్రం ప్రభుత్వ నిధులతో చేపట్టాలని చూసారన్నారు. రైతుల నుండి భూములను తీసుకుని మొత్తంగా మింగేయాలని చూసారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అలాగే తప్పుడు పనులు చేసి జైలు పాలయ్యారన్నారు. 2015లో స్కిల్ స్కామ్ మొదలు పెట్టారన్నారు. ఆయన బిజెపితో పొత్తు ప్రత్యక్షంగా పెట్టుకోవడం తమకు ఆశ్చర్యం కలిగించలేదన్నారు. పరోక్షంగా ఆయన కాంగ్రెస్‌తో సంబంధాలు పెట్టుకున్నారన్నారు.

## జగన్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?

### విజయమ్మ, షర్మిల, సునీతకు ఏ హాని జరిగినా జగన్‌దే బాధ్యత

### - టిడిపి సీనియర్ నేత 'యనమల'



**అమరావతి, మార్చి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ రెడ్డిపాపం పండిందని, అధికారం కోసం ఆయనచేసిన పాపాలే నేడు శాపాలుగా మారి జగన్ మెడచుట్టూ బిగుసుకుంటున్నాయని టిడిపి సీనియర్ నేత పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రక్తం పంచుకు పుట్టిన చెల్లెళ్లే జగన్‌రెడ్డి నేరాలు, ఘోరాల గురించి చెబుతున్నారని అన్నారు. ఆయన సిఎంగా అనర్హుడని వాళ్లే అంటున్నారని యనమల పేర్కొన్నారు.. జగన్‌రెడ్డి 420 అని మొన్న వైఎస్ షర్మిల చేసిన వ్యాఖ్యలు ఆయన నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నాయని తెలిపారు.. వంచన, నమ్మక ద్రోహంతో మహిళా ద్రోహిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఆయన వ్యవహరిస్తున్న తీరుతో మహిళా లోకం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. జగన్‌రెడ్డి లాంటి క్రూర మనస్థత్వం గల నాయకుడు, ఎక్కువ కాలం రాజకీయాల్లో కొనసాగలేరన్నారు. ఆయన వ్యవహారశైలిపై తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి చెబుతోందని అన్నారు. తండ్రి అధికారంలో ఉన్నపుడు ఆయన విపరీత ధోరణితో తలవంపులు తెచ్చిన మాట నిజం అని అన్నారు. పులివెందులలో సొంత చెల్లలు సునీతారెడ్డి సభ పెట్టుకోవటానికి కూడ అనుమతి ఇవ్వకపోవటం మహిళలన అవమానించటం కాదా? అని ప్రశ్నించారు. సొంత కుటుంబ సభ్యుల నమ్మకమే పొందనలేని జగన్‌రెడ్డి ప్రజల్ని ఏ విధంగా ఉద్దరిస్తారని అన్నారు.. సునీతారెడ్డి, వైఎస్ షర్మిలా అడిగిన ప్రశ్నలకు జవాబుచెప్పే దమ్ముఉందా? అని ప్రశ్నించారు. ఎందకు ఆయన నోరుమెదపటం లేదని ప్రశ్నించారు.

# తిరుమల సమాచారం

## ఏడుకొండల్లో 'ఓం శివోహం' నామస్మరణ

### - మహాశివరాత్రిపర్వదినాన క్షేత్రపాలకుడికి విశేష అభిషేకాలు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో క్షేత్రపాలకుడుగా రుద్రుడు పూజలందుకుంటున్నాడు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన తిరుమలలో గోగర్భమ్ సమీపంలోని క్షేత్రపాలకుడు రుద్రునికి విశేష అభిషేకాలు, పూజలు, నైవేద్యం సమర్పణ చేస్తారు. శుక్రవారం ఉదయం టిటిడి తిరుమల ఆలయ అర్చకులు, తిరుమల స్థానికులు పెద్దసంఖ్యలో రుద్రునికి పాలు, పెరుగు, చందనం, పన్నీరు, తేనె, విబూది ,కొబ్బరినీళ్ళు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. నిత్యం గోవిందనామంతో మారుమోగే తిరుమల గోగర్భండ్యామ్ పరిసరాలు ఒక్కరోజు "ఓమ్‌శివోహం…నమ:శ్శివాయ"నామంతో మిన్నంటాయి.

## బృహదీశ్వరస్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ప్రాంగణంలో శైవాయం బృహదీశ్వరస్వామి ఆలయ కలశస్థాపన, కుంబాభిషేకం వేడుకగా జరిపించారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ బృహదీశ్వర స్వామి ఆలయం నిర్మించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. శ్రీవాణిట్రస్ట్ నిదులతో నిర్మితమైన ఈ ఆలయంలో శుక్రవారం ఉదయం దైవానుజ్ఞ, గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన చేపట్టారు. అనంతరం రుత్విక్‌వరణం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, పర్యజ్ఞీకరణ, శిఖరానికి క్షీరాదివాసం. జలాధివాసం, ధాన్యాధివాసం, శయ్యాదివాసం, నవరత్న, ధాతున్యాసాలుచేపట్టారు. శిఖరస్థాపనలో భాగంగా మూర్తిహోం, మూలమంత్ర హోమం, కళాహోమాలు, శాంతి హోమాలు నిర్వహించారు. మహాపూర్ణహుతి, కుంబాభిషేకాలు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, సిఎఒ శేషశైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కపిలేశ్వర ఆలయంలో భక్తుల సందడి

### - మహాశివరాత్రి వేడుకల్లో నేడు కల్యాణం



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా తిరుపతిలో ఉన్న శైవాలయం కపిలేశ్వరునికి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం అత్యంత వేడుకగా జరిగింది. మహాశివరాత్రి వేళ కపిలేశ్వరునికి ఉదయం భోగితేరు(రథోత్సవం) నిర్వహించారు. వేకువజామున స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు ఆలయంలో అర్చకులు స్నపనతిరుమంజనం నిర్వహించారు. సోమస్కంధ మూర్తి, కామాక్షిదేవి అమ్మకుపాలు, పెరుగు, తేనె, చందనం, పండ్లరసాలతో అభిషేకం చేశారు. స్వామిఅమ్మవార్లకు ఉపచారాలు జరిపించారు. ఉదయం 6గంటల నుండి కపిలేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. టిటిడి అధికారులు ముందస్తుగా ప్రత్యేక క్యూలైన్లు, చలువపందిళ్ళు, అన్నప్రసాదం వితరణ చేపట్టారు. ఉదయం సోమస్కంధమూర్తి భోగితేరులో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నేటి సాయంత్రం కపిలేశ్వరస్వామి కల్యాణోత్సవం వేడుకగా జరగనుంది. 250 రూపాయలు చెల్లించి టిక్కెట్ కొనుగోలుచేసిన గృహస్థులకు లడ్డూప్రసాదం బహుమానంగా అందిస్తారు. ఆలయంలో భక్తులకు సాఫీగా స్వామివారి దర్శనం చేయించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. సాయంత్రం వరకు దాదాపు 5వేలమంది భక్తులకు కపిలేశ్వరస్వామి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, అర్చకులు ,భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - సుప్రీంకోర్టు న్యాయమూర్తి సందీప్‌మెహతా



**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్‌మెహతా తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో జస్టిస్ మెహతా దంపతులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'భీమా"చిత్రం విజయవంతం కావాలి

### - శ్రీవారి దర్శనంలో సినీనటుడు గోపీచంద్

**తిరుమల,మార్చి 8ప్రభాతవార్తప్రతినిధి:** తాను నటించిన భీమా చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రేక్షకులు ,అన్నివర్గాల వారికి నచ్చేలా ఈ చిత్రం నిర్మించామని సినీనటుడు గోపీచంద్ తెలిపారు. ఈ చిత్రం విజయవంతం కావాలని కోరుతూ శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో నటుడు గోపీచంద్, చిత్రం యూనిట్ బృందం తిరుమలకుచేరుకుని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయ అదికారులు వీరికి దర్శనం ఏర్పాట్లుచేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన నటుడు గోపీచంద్‌తో కరచాలనం చేయడానికి, సెల్ఫీలు దిగేందుకు భక్తులు, అభిమానులు ఆసక్తిచూపారు. మహాశివరాత్రి పర్వదినాన దేవదేవుడు శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. గోపీచంద్‌తోబాటు చిత్రం దర్శకుడు హర్ష ఉన్నాడు.



వార్త

ప్రజలను ప్రేమించలేనివాడు
ఎన్నటికీ దేశభక్తుడు కాడు, కాలేడు.

-ప్రకాశం పంతులు

# రైతుల జీవితాలతో ఆటలాడొద్దు

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలపు సామెతగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒకశాపంగా పరిణమించే దురదృష్టపు రోజులు దాపురించాయి. దేశ వ్యాప్తంగా అన్నదాతల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉన్నది. ఈరోజు, ఆరోజు అని కాదు. దేశంలో ప్రతిరోజూ ఒక్కో దగ్గర రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు ఒకరేమిటి అందరి పరిస్థితి అలానే ఉంది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, వారి అభ్యున్నతే తమ లక్ష్యమని పాలకులు ఎంత గట్టిగా చెప్తున్నారో అంతకు రెట్టింపుస్థాయిలో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. ఒకరిద్దరు కాదు. వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోట్లాది మంది ప్రజల ఆకలి తీర్చే అన్నదాతలే ఇలా మరణించడం ఆందోళన కలిగించే అంశం. ఒకపక్క ప్రకృతి బీభత్సాలు, మరొక పక్క తోటిమానవుడు చేస్తున్న దగా, దోపిడీలతో రైతు కుంగిపోతున్నాడు. అవగాహన లేకుండా పాలకులు ప్రవేశపెడుతున్న విధానాలు కూడా రైతులను కోలుకోలేకుండా చేస్తున్నాయి. విత్తే దగ్గర నుండి విక్రయించే వరకు రైతులు పడుతున్న ఇక్కట్లు అన్నీఇన్నీకావు. అనేక ఆటుపోట్లు తట్టుకొని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని ఉత్పత్తులను ఇంటికి తీసుకువచ్చి ఊపిరి పీల్చుకునే రైతులు అవి అమ్ముకోవడంలోనే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చే వరకు ఎన్నెన్ని మోసాలకు గురవుతున్నారో పరిశీలిస్తే ఆవేదన కలుగుతుంది. రైతుల కోసమే రైతుల నుండి వసూలు చేసిన డబ్బుతోనే ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీలు రాజకీయ జోక్యంతో దళారుల సంక్షేమం కోసం పనిచేసే విధంగా తయారయ్యాయి. మార్కెట్ మాయాజాలంతో రైతులు కుదేలైపోతున్నారు. మద్దతు ధర ఒక మిథ్యగా మారిపోతున్నది. అసలు కనీస మద్దతు ధర ఏయే అంశాల ఆధారంగా నిర్ణయిస్తారో రైతులకు అర్థం కాదు. సాగు అయ్యే ఖర్చులకు కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న ధరలకు పొంతన లేకుండాపోతున్నది. మారిన క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించకుండా, అవగాహన లేకుండా ఎక్కడో ఎసి రూముల్లో కూర్చొని ధరలను నిర్ణయిస్తున్నారు. గిట్టుబాటు కావడం లేదని రైతులు పెడుతున్న ఆర్తనాదాలు అరణ్యరోదనలుగా మిగిలిపోతున్నాయి. ఇప్పుడు తాజాగా కేంద్ర పెద్దలు నిర్ణయించిన మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించమని, మరికొన్ని డిమాండ్లతో పంజాబ్, హర్యానా, తదితర ఉత్తరభారత దేశంలోని రైతులు రోడ్డుపైకి వచ్చారు. ఢిల్లీని చుట్టుముట్టారు. చర్చలు జరుగుతున్నాయి కానీ కొలిక్కిరావడం లేదు. ఒకరిద్దరు రైతులు మరణించారు. ఇలా రైతులు రోడ్డెక్కి దేశరాజధానిని చుట్టుముట్టడం ఇది మొదటిసారి కాదు. రెండేళ్ల క్రితం కూడా కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన మూడు చట్టాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం చేశారు. ఎంతో మంది అసువులు బాశారు. యేడాది పాటు జరిగిన ఆ ఉద్యమం దేశమంతా విస్తరించడంతో కేంద్రపెద్దలు తాము చేసిన చట్టాలను ఉపసంహరించుకున్నారు. ఇక అప్పుడప్పుడు రైతులు ఆయా రాష్ట్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూనే ఉన్నారు. అన్నిటి కంటే ముఖ్యంగా రైతుల దగ్గర పంట ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి పడిపోతున్నాయి. వారు పూర్తిగా అమ్ముకున్న తర్వాత ఆకాశానికి ఎగబాకుతున్నాయి. ఈ మాయాజాలంలో ఇటు రైతులు, అటు వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ దోపిడీ ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. దశాబ్దాల తరబడి కొనసాగుతూనే ఉంది. మధ్యదళారీ వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించివేస్తామని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే వల్లించే నేతలు ఈ విషయంలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారని చెప్పొచ్చు. కొన్ని ప్రయత్నాలు జరిగాయి. కొత్త కొత్త విధానాలు రూపొందించారు. చట్టాలు తెచ్చారు. ముఖ్యంగా నల్లబజార్లకు సరుకును తరలించి కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచేవారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరికల మీద హెచ్చరికలుజారీ చేశారు. అయినా ఫలితం లేదు. రైతులే తమ పంటలను నేరుగా వినియోగదారులకు అమ్ముకునే విధంగా రైతు బజార్లకు రూపకల్పన చేశారు. ఆనాడు పెద్ద అట్టహాసంగా ప్రారంభించారు. కనీసం కూరగాయల రైతులకైనా ఇవి కొంతమేరకు ఉపయోగపడతాయని అందరూ ఆశించారు. ప్రకటనలు చేయడం, ప్రారంభోత్సవాలు చేయడంలో ఉన్న శ్రద్ధ వాటిని అమలు చేయడంలో చూపలేకపోయారు. ఫలితంగా అవి కూడా నేడు దళారుల పాలిట కల్పతరువుగా మారిపోయాయి. ఏదో ఒక సమస్య అయితే పోరాడవచ్చు, తట్టుకోవచ్చు, భరించవచ్చు. కానీ విత్తే దగ్గర నుండి విక్రయించేవరకు అన్నీ సమస్యలే. ప్రకృతి సృష్టించే బీభత్సాన్ని కొంతవరకు తట్టుకోగలం. వరదలు, కరవులతో వచ్చే నష్టాలను భరించగలం. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాన్ని దగాను మోయలేకపోతున్నారు. పెట్టుబడి అంతా పెట్టి చేయాల్సిన శ్రమంతా చేసిన తర్వాత పంట వస్తుందన్న దశలో ఆ విత్తనం నకిలీదో, నాసిరకందో అని బయటపడడంతో ఎందరో రైతులు కుప్పకూలిపోతున్నారు. ఆ దశలో ఏమి చేయాలో తెలియక అప్పులవాళ్ల ముందు ఆత్మాభిమానం చంపుకొని జీవించలేక నిస్సహాయంగా ఆత్మహత్యలవైపు మొగ్గు చూపుతున్నారు. ఏదిఏమైనా వ్యవసాయరంగంలో సమగ్రమైన మార్పులు తీసుకువచ్చి లాభదాయకంగా రూపొందించకపోతే అన్నదాతలను ఈచావుల నుండి కాపాడలేం.

# కప్పదాట్లతో ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకం

**కేవలం అధికారంకోసమే పార్టీమార్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. రేపు పార్టీకి అధికారం రాకపోతేదుర్భిణి పెట్టి వెతికినా కన్పించకుండాపోతారు. అధికారాన్ని వెతుక్కుంటూపోతారు. పదవిలేకుండా ఒక్కరోజు కూడా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలోఉంటే కొంతమేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చని కొందరు, వ్యాపారాల రక్షణ, విస్తరణకోసం మరికొందరు, వీరందరి కంటే పైరవీలతో లాభపడాలనే దురాశతో ఇంకొందరు నేతలు ఈ ఫిరాయింపులవైపు అడుగులు వేస్తున్నారు. అలాంటివారు పెరిగిపోతున్నారు. ఇదేదో విమర్శల కోసమో,కించపరిచేందుకో రాయడంలేదు. జరిగిన, జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమిది. ఇప్పటికైనా నేతలు మనసు పెట్టిఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం.**

దామెర్ల సాయిబాబ

'ఎప్పుడు సంపద గలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పలుగ చెరువు నిండిన కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ అన్నాడు ఏనాడో సుమతీ శతకకారుడు. ఆనాటి కాల, మాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉందేమోకానీ దాన్ని దృష్టిలో ఉంచుకొని సుమతీ శతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు ఇది అద్దం పడుతున్నది.అదేమి దురదృష్టమో ఏమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకు ముందు తాము చేసిన వాగ్దానాలు ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. చొక్కాలు మార్చినంత సులభంగా మార్చగలుగుతున్నారు. రాను రాను ఈ సంస్కృతి పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. పార్టీల ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్నో చట్టాలు చేసినా, మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి లోపాయికారీగా, పార్టీపరంగా ఎన్నో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు చెప్పుకుంటున్నా ఫలితం లేకుండాపోతున్నది. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా తీసుకొని నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ ఫిరాయింపులు యధేచ్ఛగా జరుగుతున్నాయి. వీరు,వారూ అని పేరు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ ఒకనాడు ఉత్తరభారతంలో ఆయారాం,గయారాంల సంప్రదాయం జోరుగా ఉండేది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌ను ఇందుకు ఉదహరించవచ్చు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పట్టభద్రులైన నితీశ్ కొన్ని రోజులు ఆరాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉద్యోగం చేసి రాజకీయాల్లోకి వచ్చారు. రామ్ మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ వంటి ప్రముఖ నేతల అనుచరుడుగా నైతిక విలువలతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో పదవులు అధిష్టించారు. బీహార్ ముఖ్యమంత్రిగా రెండువేల సంవత్సరంలో మొదటిసారిగా ఎన్నికయ్యారు. కానీ మొత్తం బీహార్ సభలో ఉన్న మూడువందల ఇరవై నాలుగు మందిలో ఆయనకు ఆనాటి బలం నూటయాభై ఒక్కమంది మాత్రమే ఉండడంతో కేవలం ఏడు రోజుల్లోనే బలం నిరూపించలేక ముఖ్యమంత్రి పదవిని వదులుకోవలసి వచ్చింది.ఆ తర్వాత 2010 నుంచి ఎన్నోసార్లు ఆటుపోట్లు ఎదుర్కొంటూ కప్పదాట్లకు పాల్పడుతూ మొత్తం మీద ఇప్పుడు ఆయన తొమ్మిదోసారి బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఇక ఉత్తర భారతదేశంలో ఇలా చెప్పుకుంటూపోతే ఎందరో ఉన్నారు. ఏదో కొన్ని సందర్భాల్లో అయితే ఈ పార్టీ మార్పిడిని అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో, లేక అధికారాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలా అని న్యాయం, ధర్మంగా అది నైతికంగా సరైందని చెప్పడం లేదు. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాట తప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు, వైవాహికములందు, ప్రాణవిత్త మానభంగమందు, జకిత గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు, నఘము పొంద దధిప'.అన్న రాక్షస గురువు శుక్రాచార్యుని సూక్తిని ఆచరించవచ్చు. అలాంటి ఆపద సమయంలో గీతదాటినా అర్థం చేసుకోవచ్చు. కానీ దేశంలో కేవలం అధికారం కోసమే ఈఫిరాయింపులు జరుగుతున్నాయనేది కాదనలేని వాస్తవం.తెలుగురాష్ట్రాల్లో కూడా జరుగుతున్న కప్పదాట్లు ఆవేదనేకాదు ఆందోళన కలిగిస్తున్నాయి. గత రెండు, మూడు దశాబ్దాలుగా ఈ సంస్కృతి రాజకీయాల్లో వికృత రూపం దాలుస్తున్నది. అంతకుముందు లేదని చెప్పడంలేదు. ఆనాడు కూడా అంతోఇంతో ఈ కప్పదాట్లు ఉండేవి. గతంలో అంత సులభంగా పార్టీ మార్చేవారు కాదు. ముందు, వెనుక ఎంతో ఆలోచించేవారు. ముఖ్యంగా

## ఒక్క మాట

తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకు ఎలా జవాబు చెప్పుకోవాలోననే జంకుఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీ మారే నేతలు సిద్ధాంతాల పరంగా విభేదించి పార్టీని వదిలివెళ్లి మరో పార్టీలో చేరేవారు. గతంలో ఉన్నపార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరి ఆపార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తీర్పుకోరేవారు. ఇందిరా కాంగ్రెస్ పార్టీ అవతరణ తర్వాత ఈ ఫిరాయింపుల సంప్రదాయం కొంత పెరిగిందని చెప్పొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. అందరి ఊహలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అందులోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఆతర్వాత తెలుగు దేశంపార్టీ అధికారంలోకి రావడంతో ఫిరాయింపులు జోరందుకున్నాయి. తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీ అని తీవ్ర పదజాలాలతో విమర్శించిన పెద్దలెందరో తెలుగుదేశం గూటిలోకి చేరుకున్నారు. తలదూర్చే సందు దొరికితే గుడారమంతా ఆక్రమించుకున్నట్లుగా పార్టీలో ఆదిలో ఉన్నవారి కంటే ఈ ఫిరాయింపుదారులదే పార్టీ అన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ఆవిర్భావం తర్వాత ఫిరాయింపులు కొనసాగాయని చెప్పొచ్చు. కానీ టిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు పార్టీని స్థాపించినప్పుడు తెలుగు దేశం పార్టీ ద్వారా లభించిన డిప్యూటీ స్పీకర్ పదవికి, శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి ఆయన అభిమానులు ఓట్లు వేసిన ప్రజలతో చర్చించి (టిఆర్ఎస్)బిఆర్ఎస్ జెండా పట్టుకున్నారు. ఆ తర్వాత ఆయన రాజకీయ జీవితమంతా నేటికీ బిఆర్ఎస్‌తోనే. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ కప్పదాట్లను పెద్దఎత్తున ప్రోత్సహించింది. రకరకాల ఆశలు చూపి బిఆర్ఎస్ తరపున గెలిచిన శాసనసభ్యులను, పార్లమెంటు సభ్యులను తమ పార్టీకండువ కప్పి సత్కరించింది.ఒక దశలో టిఆర్ఎస్‌లో ఎవరైనా మిగులుతారా అనే పరిస్థితి ఏర్పడింది.అలాంటి క్లిష్టపరిస్థితుల్లో కూడా మొక్కవోని ధైర్యంతో తాను పార్టీలో ఉండటమే కాదు పార్టీని బతికించుకునేందుకు, లక్ష్యం సాధించేందుకు ప్రాణాన్నికూడా పణంగాపెట్టారు. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా చరిత్రకెక్కారు. కానీ ఆయనకూడా అధికారానికి వచ్చిన పిదప కప్పదాట్లనుప్రోత్సహించారు.ఎప్పుడూ బెల్లంచుట్టూ వాలే ఈగల్లాగా అధికారం ఎక్కడుంటే అక్కడ చేరుకునేవారు ఉండనే ఉంటారు.టిడిపి, కాంగ్రెస్ నుంచి గెలిచిన వారిలో కొందరిని టిఆర్ఎస్‌లోకి చేర్చుకున్నారు. రెండోసారి ముఖ్యమంత్రిగా తిరుగులేని మెజార్టీతో గెలిచినా మళ్లీ ఫిరాయింపులనుప్రోత్సహించారు. మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పరాయజం పాలైన తర్వాత బిఆర్ఎస్ నుంచి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపులు ప్రారంభమయ్యాయనే చెప్పొచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత అగమ్యగోచరంగా ఉంది. ఎవరు ఏ పార్టీలోకి ఎప్పుడు మారుతారో అర్థంకాని అయోమయం నెలకొంటున్నది. నిన్నమొన్నటివరకు వైఎస్సార్‌సిపి నేత జగన్మోహన్‌రెడ్డికి మించిన నేత లేదని పొగడ్తలతోముంచెత్తి, ప్రతిపక్ష పార్టీ నేతను ఇష్టానుసారంగా పత్రికల్లో రాయలేని, రాయరాని భాషలో బూతులు తిట్టిన పెద్దలే తెల్లవారే సరికి తెలుగుదేశం కండువ కప్పుకుంటున్నారు.తెలుగుదేశం నుంచి కొందరు నేతలు అటువైపు దూకేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.మరికొందరి నేతల వ్యవహారాల శైలి విచిత్రంగా ఉంది. వైఎస్సార్‌సిపి కూడా కప్పదాట్లను ప్రోత్సహించిందనే చెప్పొచ్చు.అంతరంగికులుగా ఉన్న నాయకులు కూడా ఏమో ఏ పరిస్థితి వస్తుందో అంటూ ప్రత్యర్థిపార్టీలో చేతిగుడ్డ వేసి రిజర్వు చేసుకునే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇదేదో విమర్శల కోసం రాయడం లేదు. పార్టీల్లో జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నం ఇది. టిక్కెట్లు రాకనో, పదవులు దక్కకనో ఇతర పార్టీల నుంచి వచ్చేవారి విషయంఈ పార్టీఆపార్టీ అనికాదు అందరూ ఆలోచించాల్సిన సమయం. కేవలం అధికారంకోసమే పార్టీమార్చే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. రేపు పార్టీకి అధికారం రాకపోతేదుర్భిణి పెట్టి వెతికినా కన్పించకుండాపోతారు. అధికారాన్ని వెతుక్కుంటూపోతారు. పదవిలేకుండా ఒక్కరోజు కూడా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలోఉంటే కొంతమేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చని కొందరు, వ్యాపారాల రక్షణ, విస్తరణకోసం మరికొందరు,వీరందరి కంటే పైరవీలతో లాభపడాలనే దురాశతో ఇంకొందరు నేతలు ఈ ఫిరాయింపులవైపు అడుగులు వేస్తున్నారు. అలాంటివారు పెరిగిపోతున్నారు. ఇదేదో విమర్శల కోసమో,కించపరిచేందుకో రాయడంలేదు. జరిగిన,జరుగుతున్న పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమిది. ఇప్పటికైనా నేతలు మనసు పెట్టిఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేమనేది నిర్వివాదం. •



పూలకు సూర్యకాంతి ఎంత ముఖ్యమో, మానవాళికి చిరునవ్వు అంత ముఖ్యం.

ఎడిసన్



కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి.

విన్‌స్టన్ చర్చిల్

# ఆరోగ్యాన్ని అంపశయ్యకు చేరుస్తున్న ధూమపానం

జోస్యుల వేణుగోపాల్

ప్రపంచవ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులైన బీడీలు, సిగరెట్లు, చుట్టల వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య ప్రమాద స్థాయికి చేరుకుంది. ఒకప్పుడు సాంప్రదాయ బద్ధంగా మెలిగిన సమాజంలో ఎక్కడో తప్ప యువత వీటి జోలికి వెళ్లేది కాదు. కానీ నేడు టీనేజీ నుండే సిగరెట్లు, బీడీలు, గంజాయి లాంటి దుర్వ్యసనాలకు బానిసలవుతున్నారు. సిగరెట్లలో వేల సంఖ్యలో హానికరమైన రసాయన క్రిములు ఉంటాయి. ముఖ్యంగా కేన్సర్ కారకమైన రసాయనాలు ఎక్కువగాఉంటాయి. చుట్టలు, బీడీలు, సిగరెట్ల వినియోగంతో కేన్సర్, గుండె జబ్బులే కాకుండా నాన్- కమ్యూనికెబుల్ (ఎన్‌సిడిలు) లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురి అవుతున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా 30 శాతంతో ఉన్న ఈ వాడకం నేటి తరంలో యాభై శాతానికి విస్తరించింది. టీనేజి యువత పెరుగుదలకు తోడ్పడే జన్యువులను ఈ ధూమపానం నాశనం చేస్తుంది. యువతను నిర్వీర్యం చేస్తుంది. మెదడు చురుకుదనాన్ని పోగొడుతుంది. యువతలో కొంత మంది స్త్రీలకు కూడా ఈ ధూమపానం అలవాటు ఉంది. వీటివల్ల గుండె, గొంతుక, మూత్రపిండాలు, లివర్, పొత్తికడుపు, గర్భాశయం, మలద్వారము, బ్లడ్ కేన్సర్లకు, క్షయవ్యాధికి గురై మరణానికి చేరువవుతున్నారు.స్త్రీలకు పీరియడ్స్ సరిగా రాకపోవడం, గర్భవతులకు రక్తస్రావమై పిండం ఎదుగుదల లేక అబార్షన్లకు దారితీయడం జరగవచ్చు. సిగరెట్లలో, బీడీ ఆకుల్లో అందంగా కూర్చబడుతున్న వేస్ట్ పొగాకు పొడివల్ల జీర్ణ వ్యవస్థలు సమూలంగా నాశనమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసుకునేవారు చాలా మంది చుట్ట కాల్చడమేకాకుండా అదే చుట్టను నిప్పువైపు తిప్పి నోట్లోపెట్టుకుని ఆనందిస్తారు. తమలపాకుతో పొగాకు ఉండ



చుట్టి గంటల తరబడి నోట్లోఉంచి రోడ్డు మీద ఉమ్ముతుంటారు. రోడ్డు మీద ఉమ్ములు, టీస్టాల్స్ వద్ద, స్కూల్స్, దేవాలయాల వద్ద పిల్లలు, పెద్దవాళ్ల వద్ద ధూమపానం చేయడంతో వారితోపాటు అలవాటులేని వారు కూడా పాసివ్ స్మోకింగ్‌తో ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతున్నారు. అందమైన ఆకర్షణీయమైన డిజైన్లతో సిగరెట్ ప్యాకెట్లపైన కేన్సర్ హెచ్చరికలు చేస్తున్నా, పొగాకు ఉత్పత్తుల విభాగాలలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు జీవనోపాధి కోల్పోతారనే కారణాలు చెబుతున్న ప్రభుత్వాలు వాటి ఆదాయం కోసం కూడా పొగాకు ఉత్పత్తుల నియంత్రణపై దృష్టి పెట్టడం లేదు. ప్రకటనలతో ప్రజల్లో మార్పువస్తే రకరకాల వైరస్‌లు సమాజంలో ఇంతగా ఉద్భవించి మరణాలు సంభవించేవి కావు.ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఈరంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యామ్నాయఉపాధి కల్పించి, ఉత్పత్తిదారులకు మరో మార్గం చూపించి వీటిని పూర్తిగా నిషేధం దిశగా అడుగులు వేయవచ్చు. కరోనా వైరస్ ప్రబలిన సమయంలో కూడా రోడ్లపైన విచ్చలవిడిగా చేసిన ధూమపానం వల్ల అది వ్యాప్తిచెంది అమాయకులైన అనేక మంది రోగాలకు గురయ్యారు. వీటి నిషేధానికి ప్రభుత్వాలు ఎప్పటికీ పూనుకోవనే ధైర్యంతో ఉత్పత్తిదారులు ప్రతి సంవత్సరం కొత్తకొత్త ఉత్పత్తులను ఆకర్షణీయమైన ప్యాకెట్లలో తయారు చేస్తూ వ్యసనపరులను ప్రసార మాధ్యమాల ద్వారా ఆకట్టుకుంటూ, వినియోగదారులను చేజారిపోకుండా చూసుకుంటూ ధనార్జనలో పోటీపడుతున్నారు.ఆ కారణంగా నియంత్రణ లేని ఈ వ్యవస్థను నమ్ముకోకుండా ఎవరికి వారే స్వీయ నియంత్రణ పాటించి పట్టుపట్టి ఒక దమ్ములాగితే స్వర్గానికి ఇది తొలిమెట్టు అని పాత సినిమా పాటలో చేసిన సున్నితమైన హెచ్చరికను గుర్తుచేసుకుని ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి,ధూమపానంవల్ల తన ఆరోగ్యంతోపాటు ఇతరులకు హాని కలగకూడదనే భావనకు వస్తే ఈ కాలుష్య కారకాలకు కొంత కళ్లెం పడి ఆరోగ్యకరమైన సమాజాన్ని ఆశించవచ్చు. •

# ప్రజావాక్కు



### వాగ్దానాలు పూర్తి చేయాలి

ఎన్నికల హడావిడిలో గతంలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఒకదాని వెంట ఒకటి ప్రకటిస్తున్నాయి. ఇది నిరుద్యోగ యువతకుఎంతో ఆనందకరమైన విషయం. అయితే అన్ని పరీక్షలు ఒకసారి ఉండడం, గ్రామీణ ప్రాంతాలలో ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు సరైన వసతులు, శిక్షణ లేకపోవడం, ప్రామాణికమైన మెటీరియల్ కొనడానికి ఆర్థిక పరిస్థితులు సహకరించక నిరుద్యోగులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి జిల్లాల వారీగా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ వసతులు కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి.

-బేగరి రాజేందర్, పరిగి, వికారాబాద్ జిల్లా

### బొర్రా గుహలకు పర్యాటక శోభ

ఎపిలోని తూర్పు కనుమల్లో ఉన్నఅరకులోయ,బొర్రా గుహలు అద్భుత పర్యాటక ప్రదేశాలు.నిరంతరం నీటి ప్రవాహం కారణంగా లక్షల సంవత్సరాల క్రితం సహజ సిద్ధంగా ఏర్పడిన బొర్రా గుహలకు పర్యాటక శోభ తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. స్వదేశీ సందర్శన్ పథకంలో భాగంగా బొర్రా గుహలను రూ.30 కోట్ల వ్యయంతో పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేయడానికి కేంద్ర పర్యాటక శాఖ తొలి అడుగు వేసింది. పర్యాటకులను ఆకట్టుకునేలా వివిధ కాంతులు వెదజల్లే బెల్జియం లైట్లు, ఏర్పాటు చేయనున్నారు. 1995 ముందు వరకు స్థానిక గిరిజనులు కాగడాల వెలుగులో బొర్రాగుహలను నిర్వహించేవారు. ఈ గుహ లను యేటామూడు లక్షల వరకు సందర్శిస్తున్నారు. అభివృద్ధి పనులు పూర్తయితే పర్యాటకులు తాకిడి మరింత పెరిగి స్థానికులకు ఆదాయం కలగనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బిటి రోడ్డు వేయాలి

గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగుకిలోమీటర్ల రోడ్డు గుండా చాలామంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు.కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, ఈ రోడ్డును బిటి రోడ్డుగా మార్చడానికి అధిక నిధులు విడుదల చేయాలి.

-జి.అశోక్, గద్వాల జిల్లా

### మహిళలను గౌరవించండి

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు పురుష ఉద్యోగులు శుభాకాంక్షలు చెప్పడంఒక ఆనవాయితీ అయిపోయింది. ప్రభుత్వ ఉద్యోగం పొందిన మహిళలను అత్తమామల తోసహా ఇంటిల్లిపాది గౌరవిస్తూ ఉన్నారు. ఆ మహిళలే చదువుకున్నప్పటికీ ఉద్యోగం రాకపోయినా చదువుకోకపోయినా గొప్పగా సేవలు చేసినప్పటికీ వారి శ్రమను గుర్తించడం గాని వారికి కనీసం మర్యాదగా పులకరించే పలకరింపు ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఉద్యోగమైనా, ప్రైవేట్ ఉద్యోగమైనా ఇద్దరికీ ఒకే రకమైన జీతాలు పొందుతూఉన్నారు. అదే చదువుకోకపోతే మహిళలకు పురుషులకు సమానపని చేస్తున్నప్పటికీ కూలి విషయంలో వ్యత్యాసం కనిపిస్తూ ఉన్నది. బస్సులలోనూ రైళ్లలోనూ మహిళలకు సగం సీట్లు కేటాయిస్తే చదువుకున్న మహిళలు ఇతర మహిళలను గౌరవించడం లేదు. ఇది సబబు కాదు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది.ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### రేషన్‌కార్డు ఉంటేనే ఉచిత విద్యుత్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ పార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి.

-ఎస్. శ్రీనివాస్, జనగామ జిల్లా

# ఆర్థిక వ్యవస్థ వృద్ధితోనే దేశాభివృద్ధి!

జుర్రు నారాయణ యాదవ్

దశాబ్ద కాలంలో ధరలు రెండింతలు అయినాయి. ప్రతి సంవత్సరం ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుతూనే ఉంది. కాని కేంద్రం విధించే ఆదాయపన్ను పరిమితిలో, పన్ను మినహాయింపులలో, పన్ను శ్లాబుల్లో మార్పు లేకపోవడంతో సీనియర్ ఉద్యోగుల వేతనంలో రెండు నెలల వేతనం, జూనియర్ ఉద్యోగుల వేతనంలో ఒక నెల వేతనం ఆదాయ పన్నుకేసరిపోతుంది. 2015-2016 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్లో సేవింగ్‌లో భాగంగా 80సి కింద 1లక్ష 50వేల రూపాయలు మినహాయింపులుగా చూపుటకు అవకాశం ఇవ్వగా సుమారు దశాబ్ద కాలం తరువాత 2023-2024 బడ్జెట్లో కూడా ఏమాత్రం మార్పు లేకుండా సేవింగ్‌లో భాగంగా 80సీ కింద మినహాయింపులు 1లక్ష 50వేల రూపాయలగాను ఉంచారు.2015-2016 ఆర్థిక సంవత్సరంలో ఒక మధ్యస్థాయి ఉద్యోగి ఆదాయపన్ను కిందికి వచ్చే వాడుకాదు.అదే మధ్యస్థాయి ఉద్యోగి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం ఒక నెలవేతనాన్ని ఆదాయ పన్నుగా చెల్లిస్తున్నాడు.గతంలో ఒక సాధారణ ఉద్యోగి నెల వారీ ఖర్చులు జీతంలో 30శాతం ఉండగా ఇప్పుడు నెల వారీ ఖర్చులు 60 శాతానికి పెరిగాయి. ఒక పక్క ధరలు 100% పెరిగితే ఆదాయ పన్నులో సేవింగ్‌లో భాగంగా 80సీ కింద చూపించే పరిమితిని పెంచాల్సిందిపోయి స్థిరంగా ఉంచింది. ఈ దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లని పరిశీలిస్తే ప్రతి బడ్జెట్లో కేంద్రం ఏదో రూపేణా కార్పొరేట్లపై కాసుల వర్షం కురిపిస్తుంది. ఈ సంవత్సరం బడ్జెట్లో కార్పొరేట్లపై విధించే పన్ను 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గించింది. కార్పొరేట్లపై కనికరం చూపిన కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి వర్గాలపై మాత్రం సవతి తల్లి ప్రేమను కనబర్చుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మారిన పరిస్థితులకు అనుగుణంగా పీఆర్సీ ప్రకటించి ఉద్యోగుల వేతనాలు కొద్దో గొప్పో పెంచుతుంటే పెరిగిన వేతనం ఆదాయపన్నుకే సరిపోతుంది. 2015లోపీర్సీ ద్వారా వేతనం పెరగగా ఆ ఉద్యోగి 10 శాతం వేతనాన్ని ఆదాయపు పన్నుగా చెల్లించాల్సివచ్చింది. 2021లో ఆదాయపు పన్నుకే 20శాతం వేతనం చెల్లిస్తే ఉద్యోగి సాధారణ, విద్య,వైద్యం, ఖర్చులు భవిష్యత్ కోసం పొదుపు ఎలా చేస్తాడు? రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ద్వరా కొద్దోగొప్పో వేతనం పెంచుతుంటే కేంద్రప్రభుత్వం ఆదాయ పన్ను ద్వారా పెరిగిన వేతనాన్ని ఉద్యోగి నుంచి వసూలు చేస్తుంది.ఆదాయపు పన్ను కట్టేవారిలో మోజార్టీ వేతనజీవులే. ఆదాయపు పన్ను కట్టేవారి సంఖ్య శాతం కట్టే మొత్తంలో వేతన జీవులదే పై చెయ్యి.వేతన జీవులలో పోల్చితే చాలామంది జీవన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్న ఆదాయపు పన్ను కిందికి మాత్రం రావడం లేదు. అటు ధనికవర్గం, ఇటు పేదవర్గం ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందుతున్న మధ్యతరగతి వర్గం, ఉద్యోగ వర్గం మాత్రం పన్నులు కట్టే వారీగా ఉంటూ ప్రభుత్వం నుంచి ఏ ప్రయోజనం పొందలేకపోతున్నారు.కొండని తవ్విఎలుకని పట్టినట్లుంది ఆదాయ పన్నుల్లో ప్రవేశపెట్టిన కొత్త,పాత ఆదాయపు పన్ను విధానాలు.ఎటు చూసినా కేంద్రం వేతన జీవుల నుంచి పిండాల్సినంత పిండడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లుంది. పాత ఆదాయపు పన్ను విధానంలో 5 శాతం నుంచి ఏకంగా 20 శాతానికి శ్లాబ్ పెంచడం విచిత్రంగా కనిపిస్తుంది. 5శాతం నుంచి 20శాతానికి శ్లాబు పెంచడంలోనే తెలుస్తుంది.ఆదాయపు పన్ను ద్వారానే సాధ్యమైనంత రాబట్టుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం ఉన్నట్లు. కొత్త పన్ను విధానం ప్రకారం 5%,10%,15%,20%,30%గా ఉన్న శ్లాబులు ఆదాయపు పన్ను సూత్రాల ప్రకారంగానేఉన్నాయి. కాని ఈ నూతన విధానంలో 1961 ఆదాయపు పన్ను చట్టం ద్వారా సమకూరిన అన్నిరకాల మినహాయంపులు రద్దు చేయబడ్డాయి. ఉదాహరణణకు అండర్ సెక్షన్ 10, 10(13ఎ),10(14)(1)అండర్ సెక్షన్ 16(11),16(111)అండర్ సెక్షన్ 24(బి) కింద ఉన్న మిహాయింపులన్ని రద్దు కాబడ్డాయి. అంతేకాకుండా చాప్టర్ విఐఎ కింద ఉన్న జీపీఎఫ్, టీఎస్‌జిఎల్ఐ, జీఇఎస్, చిల్డ్రన్ ట్యూషన్ ఫీ, రిపేమెంట్ ఆఫ్ హౌస్‌లో ప్రీమియం,ఎన్ఎస్‌సీ,ఎల్ఐసి,పిఎల్ఐ లాంటివి అన్ని రద్దు చేయబడ్డాయి. ఎనీ అదర్ డిడక్షన్ అండర్ సెక్షన్ 80సీ, సీసీడి(1బి) రద్దు చేయబడ్డాయి.అండర్ అదర్ ప్రొవిజన్ ఆఫ్‌చాప్టర్ విఐఎ కింద 80జీ,80ఈ,80డిడి,80టిటిఎ లాంటి అన్ని రకాలైన మినహాయింపులు నూతన ఆదాయపు పన్నువిధానం ప్రకారం పూర్తిగా రద్దుకాబడ్డాయి. పాతకాల ఆదాయపు పన్నుల్లో శ్లాబులు 5% నుంచి వెంటనే 20%కి పెంచడం ఆదాయపు పన్నుసూత్రాలకు విరుద్ధం.ఎప్పుడైనా ఆదాయపు పన్ను శ్లాబుల పెరుగదల సాధారణంగానే ఉండాలి.5%నుంచి మధ్యలో 10%,15% శ్లాబులు తీసివేసి 20%కి పెంచడం ఆదాయపు పన్ను పేరుతో ఉద్యోగుల ముక్కుపిండి పన్ను వసూలు చేయడమే అవుతుంది. ఆర్థిక శాస్త్ర సూత్రాలప్రకారం అయినా, ఆదాయపు పన్ను సూత్రాల ప్రకారం చెల్లించే సామర్థ్యాన్ని బట్టి పన్ను విధించాలి. అలా కాకుండా ఒక పరిధి దాటిన తర్వాత పెద్ద మొత్తంలో పన్ను విధించడం వేతన జీవులను పీడించడమే అవుతుంది.కార్పొరేట్లకు తగ్గించినట్లు మధ్యతరగతి వర్గానికి, వేతన జీవులకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచి, పన్ను శ్లాబులో మార్పుచేసి ఉంటే ఆ మేరకు కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగేది. గత పది సంవత్సరాల్లో ప్రత్యక్ష పన్ను వసూళ్లు 6లక్షల కోట్లనుంచి 16 లక్షల కోట్లకు 160%పెరిగాయని,ఆదాయపు పన్ను కట్టే వారి సంఖ్య, శాతం రెండింతలైందనే కేంద్రం పెద్దలు, ఆదాయపు పన్ను పరిమితి, పన్ను శ్లాబులు పెంచకపోవడం వల్లనే ఆ మేరకు పన్నుకట్టే వారి సంఖ్య,శాతం పెరిగిందని ఎందుకు గుర్తించలేకపోతున్నారు.ఆదాయపు పన్నుపరిమితి పెంచకుండాపన్ను కట్టే వారి సంఖ్య పెరిగితే అభివృద్ధి ఎట్లా అవుతుంది.ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు పెరిగితేనే దేశంఅభివృద్ధి చెందుతుంది. •

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పగ, ప్రతీకారాన్ని తిరస్కరించండి..

## ట్రంప్‌పై విరుచుకుపడ్డ బైడెన్



**వాషింగ్టన్, మార్చి 8:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ముందున్న డొనాల్డ్ ట్రంప్ దేశానికి చాలా ప్రమాదకరమని అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. పగ, ప్రతీకారంతో బరిలోకి దిగుతున్న ఆయన్ను రాబోయే ఎన్నికల్లో తిరస్కరించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి యేటా చేసే 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యతం ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ వార్షిక సమావేశంలో అధ్యక్షుడు తమ ప్రభుత్వ విధానాలు, ప్రాథమ్యాలు, భవిష్యత్తు కార్యాచరణను ప్రజల ముందు ఉంచుతారు. కానీ రెండోసారి అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న బైడెన్ తాజాగా ఈ వేదికను తన అభ్యర్థిత్వాన్ని బలపర్చుకోవడం కోసం ఉపయోగించుకున్నారు. 'జీవితం నాకు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని స్వీకరించడం నేర్పింది. నిజాయతీ, మర్యాద, గౌరవం, సమానత్వం అమెరికాను నిర్వచించిన ఈ విలువలపైనే మన భవిష్యత్తు ఆధారపడి ఉంది. అందరినీ గౌరవించాలి. అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలి. ద్వేషానికి ఎక్కడా తావివ్వొద్దు. కానీ ఇప్పుడు కొంత మంది పగ, ప్రతీకారంతో కూడిన అమెరికాను చూస్తున్నారు' అంటూ పరోక్షంగా ట్రంప్‌పై బైడెన్ విరుచుకుపడ్డారు. తయారీ, మౌలిక వసతుల రంగంలో తన హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఉక్రెయిన్‌కు మరింత సాయం అందించేందుకు సహకరించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఔషధ ధరలను తగ్గించడం, కఠిన వలస విధానాల రూపకల్పనపై కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కరోనా విజృంభిస్తుండడం, ఆర్థిక వృద్ధి క్షీణిస్తున్న సమయంలో 2021లో తాను అధికారంలోకి వచ్చానని బైడెన్ గుర్తు చేశారు. తన హయాంలో తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికా భవిష్యత్తు మెరుగ్గా ఉండనుందని తెలిపారు. కానీ, ట్రంప్ అధికారంలోకి వస్తే మాత్రం అది పూర్తిగా దెబ్బతింటుందన్నారు. మరోవైపు కార్పొరేట్ పన్ను పెంపుపైనా బైడెన్ తన ప్రణాళికలను వివరించారు. అబార్షన్ హక్కులకు మద్దతు పలకడం విశేషం. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధానికి మద్దతుని వ్వడంపై సొంత పార్టీ నుంచే బైడెన్ విమర్శలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. తాజా ప్రసంగంలో వాటిని తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇరు పక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తు న్నామని ప్రకటించారు. గాజాకు మానవతా సాయం అందించడం కోసం ప్రత్యేకంగా ఓ నౌకాశ్రయాన్నే ఏర్పాటు చేశామని చెప్పారు. మరింత సాయాన్ని అందించేందుకుగానూ కాంగ్రెస్ మద్దతు కోసం చేస్తున్న ప్రయ త్నాలకు రిపబ్లికన్లు అడ్డు నిలుస్తున్నారని ఆరోపించారు. బైడెన్ వయసుపైనా తీవ్ర చర్చ జరుగుతున్న విషయం విదితమే. వయోభారం నేపథ్యంలో మరోసారి అధ్యక్ష పదవికి ఆయన అనర్హుడంటూ విమర్శలు వస్తున్నాయి. తాజా స్పీచ్‌లో వాటికీ బైడెన్ సమాధానం ఇచ్చారు. వయసు ముఖ్యంకాదని, విధానాలపైనే దృష్టి సారించాలని వ్యాఖ్యానించారు. మరో వైపు గాజాలో కాల్పుల విరమణను కోరుతూ అనేక మంది రోడ్లపై నిరసనలు చేపట్టారు. దీంతో బైడెన్ కాన్వా య్ మరో మార్గంలో కేపిటల్ హిల్‌కు చేరు కోవాల్సి వచ్చింది.

## రాజ్యసభకు సుధామూర్తిని నామినేట్ చేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ, మార్చి 8:** ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమెను ఎగువ సభకు నామినేట్ చేసినట్లు ప్రధాని నరేంద్రమోడీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన వెలువడడం విశేషం. ఈ సందర్భంగా పలు రంగాల్లో సుధామూర్తి విశేష కృషిని ప్రధాని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో పాటు విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారం, స్ఫూర్తిదాయకం. ఆమె రాజసభకు నామినేట్ అవడం 'నారీశక్తి'కి బలమైన నిదర్శనం. దేశ నిర్మాణంలో మన మహిళల శక్తి సామర్థ్యాలను చాటిచెప్పడానికి చక్కటి ఉదాహరణ. ఆమె పార్లమెంటరీ పదవీకాలం ఫలప్రదమవ్వాలి' అని మోడీ ఆకాంక్షించారు. 73యేళ్ల సుధామూర్తి ప్రస్తుతం 'మూర్తి ట్రస్ట్'కు చైర్ పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. రచయిత్రిగా, విద్యావేత్తగా, వితరణశీలిగా దేశవ్యాప్తంగా సుపరిచతమే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లో వృత్తి జీవితాన్ని ప్రారంభించిన ఆమె, పలు అనాథాశ్రయాలను నెలకొల్పారు. గ్రామీణా భివృద్ధికి, విద్యావ్యాప్తికి కృషి చేస్తున్నారు. కర్ణాటకలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూ టర్, గ్రంథాలయ వసతులు కల్పించారు. ఆమె సేవలకు గుర్తింపుగా 2006లో కేంద్రం పద్మశ్రీ, 2023లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది.

## రూ.100 తగ్గిన గ్యాస్ సిలిండర్ ధర



**న్యూఢిల్లీ, మార్చి 8:** కేంద్రం దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. ముఖ్యంగా పేదవారికి ఇది గుడ్‌న్యూస్. కేంద్రం వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.100 తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. శుక్రవారం మహిళా దినోత్సవం రోజు కూడా కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాము మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నామని కేంద్రం స్పష్టం చేసింది. అందుకే వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తున్నట్లు పేర్కొంది. మార్చి 7న జరిగిన కేబినెట్‌లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన సబ్సిడీని దాని లబ్ధిదారులకు మార్చి 2025 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరికి 14.2 కిలోల ఎల్పీజీ సిలిండర్‌పై 300 రూపాయల సబ్సిడీ కొనసాగుతుందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద పేద కుటుంబాలకు అందించే వంటగ్యాస్ సబ్సిడీని 14.2 కిలోల సిలిండర్‌కు కేంద్రం 2023 అక్టోబర్‌లో 300 రూపాయలకి పెంచిన విషయం విదితమే. అయితే ఒక సంవత్సరంలో 12 సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ వర్తిస్తుంది. తాజాగా మిగతా వినియోగదారులకు కేంద్రం రూ.100 తగ్గించింది. అయితే తెలంగాణలో ఇప్పటికే రు.500లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారు. ప్రస్తుతం గ్యాస్‌సిలిండర్ రూ.1000 ఉండగా, అందులో రూ.500 రాష్ట్ర ప్రభుత్వం భవిస్తోంది. అయితే తాజాగా వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.900 తగ్గడంతో రాష్ట్రం ప్రభుత్వం రూ.500 సబ్సిడీ కొనసా గిస్తుందా..లేదా.. రూ.400చెల్లించి, మిగతా రూ.500 వినియోగదారులు చెల్లించేలా నిర్ణయం తీసుకుంటుందా చూడాలి. వంట గ్యాస్ సిలిండర్ తగ్గడం సామాన్యుకు ఊరనిచ్చే అంశంగా చెప్పవచ్చు.

# చైనా సరిహద్దుల్లో హై అలర్ట్..

### 10వేల మంది సైన్యాన్ని మొహరించిన భారత్



**న్యూఢిల్లీ, మార్చి 8:** చైనాతో సుదీర్ఘకాలం భారత్‌కు సరిహద్దు సమస్య కొనసాగుతోంది. ఈ క్రమంలోనే 2020 జూన్‌లో తూర్పు లడఖ్‌లో గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన భీకర సంఘర్షణతో రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు రాజుకున్నాయి. దీంతో అప్పటి నుంచి భారత్ చైనా మధ్య సరిహద్దు ఘర్షణలు మరింత తీవ్రం అయ్యాయి. ఈ ఘటనతో రెండు దేశాలు సరిహద్దుల్లో భారీగా సైన్యం, ఆయుధాల మోహరింపు, సైనిక చెక్‌పోస్టుల ఏర్పాటు, భారీగా నిర్మాణాలు చేపట్టడంతో పరిస్థితులు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలోనే గతంలో పశ్చిమ సరిహద్దుల్లో మోహరించిన 10 వేల మంది సైనికులతో కూడిన బృందాన్ని ఉత్తరాది రాష్ట్రాల్లోని సరిహద్దుల్లో మోహరించనుంది. ఈ మేరకు భారత సైనిక ఉన్నతాధికారులను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ ఒక కథనాన్ని వెలువరించింది. ఇప్పటికే చైనా బోర్డర్‌లో 9 వేల మంది సైనికులు ఉండగా వారికి అదనంగా ఈ కొత్త 10వేల మందితో కూడిన సైన్యాన్ని మోహరించింది. చైనాతో సరిహద్దుల్లో ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఈ సైన్యాన్ని మోహరించింది. చైనాతో సరిహద్దును పంచుకుంటున్న 532 కిలోమీటర్ల పొడవునా వీరు గస్తీ చేయనున్నారు. అయితే దీనిపై స్పందించేందుకు భారత సైన్యం, రక్షణశాఖ నిరాకరించినట్లు బ్లూమ్ బర్గ్ వెల్లడించింది.

# జూనియర్ కమాండింగ్ ఆర్మీ అధికారి కిడ్నాప్



**ఇంఫాల్, మార్చి 8:** మణిపూర్‌లో విదులునిర్వర్తించే జూనియర్ కమిషన్డ్ ఆర్మీ అధికారిని గుర్తుతెలీని దుండగులు కిడ్నాప్‌చేసారు. తౌబాల్ జిల్లాలోనివసిస్తున్న జెసిఒను ఉదయం తొమ్మిది గంటలకు గుర్తుతెలీని దుండగులు వాహనంలో తరలించుకుపోయినట్లు తేలింది. ఇటీవలికాలంలో ఆర్మీ సిబ్బందిని కిడ్నాప్‌చేయడం పరిపాటిగా మారింది. వరుసగా నాలుగో సంఘటన చోటుచేసుకోవడంపై మణిపూర్ ప్రభుత్వం అప్రమత్తం అయింది. జెసిఒ కోన్సామ్ ఖేడా సింగ్‌ను తాజాగా కిడ్నాప్‌చేసారు. సమాచారం తెలిసిన వెంటనే అన్ని భద్రతా ఏజెన్సీలు సమిష్టి ఆపరేషన్‌ను ప్రారంభించాయి. 102వ జాతీయ రహదారిపై అన్ని వాహనాలను తనిఖీచేస్తున్నారు. మేనెలనుంచి చూస్తే వరుసగా నాలుగో వ్యక్తిని కిడ్నాప్‌చేసినట్లు ఆర్మీ అధికారులు చెపుతున్నారు. కొందరు చట్టవ్యతిరేక శక్తులే ఈ దురాగతానికి పాల్పడుతున్నట్లు తేలింది. గత ఏడాదిసెప్టెంబరులో అస్సాం రెజిమెంట్ సైనికుడు సెర్టో తంగ్‌థంగ్‌కామ్‌ను కిడ్నాప్‌చేసి చంపివేసారు. మణిపూర్‌లోని లేమాఖాంగ్‌వద్ద డిఎస్‌సిలో ఆయన్నే నియమించారు. ఇంఫాల్‌వెస్ట్‌లో ఉన్న ఆతని ఇంటికి శెలవుపై వచ్చిన ఆతడిని కిడ్నాప్‌చేసి చంపేసారు. రెండునెలల తర్వాత నలుగురు వ్యక్తుల్ని కిడ్నాప్‌చేసారు. సాయుధ దుండగులు ఎస్‌యువిలో ప్రయాణిస్తున్న నలుగురిని చుర్‌చందాపూర్ నుంచి లీమకాంగ్ వెళుతుండగా వారిని కిడ్నాప్ చేసి చంపివేసారు. వీరు నలుగురు కూడా సైనికుడి కుటుంబసభ్యులే. తీవ్రంగా గాయపడిన ఐదో వ్యక్తి సైనికుడి తండ్రి తప్పించుకోగలిగారు. తర్వాత ఆతడిని దిమాపూర్‌కు విమానంలో చికిత్సకోసం తరలించారు. సైనికుడి తల్లి మృతదేహాన్ని కూడా గుర్తించి లీమకాంగ్‌కు తరలించారు. ఆతర్వాతచుర్‌చందాపూర్‌కు అంత్యక్రియలకోసం అప్పగించారు. ఆతర్వాత కొన్నాళ్లకు అదనపు ఎస్‌పిని ఇంఫాల్‌లోనే గత ఫిబ్రవరి 27వ తేదీ కిడ్నాప్‌చేసారు. ఈకేసులో కిడ్నాపర్లు అరాంబాయ్ టెంగోల్(ఎటి)గా పోలీసులు గుర్తించారు. ఇందుకు నిరసనగా మణిపూర్‌పోలీస్ కమాండోలు ఆయుధాలను త్యజించి నిరసన తెలిపారు. ఇలాంటిసంఘటనలవల్లనే మణిపూర్‌లో మళ్లీ తిరిగి ప్రత్యే ఆయుధ శక్తుల అధికారాల చట్టాన్ని ప్రయోగించాల్సి ఉంటుందని హెచ్చరించింది. పోలీసులు ఇతర భద్రతా బలగాలు శాంతి స్థాపనకోసం రేయింబవళ్లు కృషిచేస్తున్నారని వారి విధులను టార్గెట్‌చేస్తే ఉపేక్షించేది లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించాయి.

# బ్యాంకు ఖాతాల స్తంభన ఉత్తర్వులపై అప్పీలు కొట్టివేత

### కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో భారీ షాక్



**న్యూఢిల్లీ, మార్చి 8:** బ్యాంకుఖాతాలను జప్తుచేయడం వాయిదా వేయాలని కోరిన కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తిని ఆదాయపు పన్నుశాఖ అప్పిలేట్‌ట్రిబ్యునల్ తిరస్కరించింది. ట్రిబ్యునల్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున వాదించిన న్యాయవాది వివేక్ తంకా ఉత్తర్వులను పదిరోజులపాటు అమలు నిలిపివేయాలని కోరారు. దీనితో తాము ఢిల్లీ హైకోర్టులో అప్పీలుచేయగలమని వివరించారు. గతనెల 16వ తేదీ కాంగ్రెస్ పార్టీతరపున ఆదాయపు పన్నుశాఖకు అప్పీలుచేసింది. ఐటిశాఖ 115 కోట్ల రూపాయలవరకూ ఉన్న పార్టీబ్యాంకు ఖాతాలను స్తంభింపచేసింది. 210 కోట్లరూపాయల పన్నులు చెల్లించాలని, జరిమానాలరూపంలో భారీ మొత్తం బకాయిపడి ఉందని 2018-19 సంవత్సరానికి ఈ మొత్తం బకాయి ఉన్నట్లు వెల్లడించింది. కొన్ని రోజుల తర్వాత కాంగ్రెస్‌నేత అజయ్‌మాకెన్ మాట్లాడుతూ పార్టీకి చెందినమూడు బ్యాంకు ఖాతాలనుంచి ఐటిశాఖ 65 కోట్లు విత్‌డ్రాచేసిందని, తాము క్లెయిమ్‌లపై పిటిషన్ దాఖలుచేసినా కూడా ఐటిశాఖ ఏకపక్షంగా విత్‌డ్రాచేసిందని వాదించారు. ప్రతిపక్ష పార్టీల ఆర్థికవనరులనుసైతం దెబ్బతీసేందుకు బిజెపి కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగంచేస్తోందని తెలిపారు. ఈ పన్ను డిమాండ్ రాజకీయ ప్రతీకారేచ్ఛలో భాగమేనని అజయ్‌మాకెన్ ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఆర్థిక ఉగ్రవాదంతో పేట్రేగి పోతోందని ప్రధాన ప్రతిపక్షాన్ని ఎన్నికల ముందు నిర్వీర్యం చేయాలన్న కుట్రతోనే ఇలాచేస్తోందని వివరించారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కూడా ఆదాయపు పన్నుశాఖ వైఖరిపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ వ్యతిరేకంగా బిజెపి వసూలుచేస్తున్న సొమ్మును ఎన్నికల్లో ఖర్చుచేస్తోందని ఆరోపించారు. క్రౌడ్‌ఫండింగ్ ద్వారా తాము సేకరించిన సొమ్మును ఇపుడు ఐటి శాఖ సీల్ చేస్తోందని, అందువల్లనే ఇకపై భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు ఉండకపోవచ్చని ఖర్గే అన్నారు. బహుళపార్టీ వ్యవస్థను ఇకపై పరిరక్షించగలిగేది న్యాయవ్యవస్థ ఒక్కటేనని అన్నారు. ఈ నియం తృత్వంపైనా, ఏకపక్ష పోకడలపైనే నిరవధిక ఆందోళన చేస్తామని హెచ్చరించారు.


# నమాజ్‌లో ఉన్న పోలీసులను కాలితో తన్నిన పోలీస్

### విధులనుంచి సస్పెన్షన్, శాఖాపరమైన విచారణకు ఆదేశం



**న్యూఢిల్లీ, మార్చి 8:** రద్దీగా ఉన్న రోడ్డుపక్కన శుక్రవారం నమాజ్ నిర్వహించుకుంటున్న ముస్లింలపై పోలీస్ అధికారి ఒకరు అనుచితంగా ప్రవర్తించినందుకుగాను సస్పెన్షన్ వేటుపడింది. అంతేకాకుండా శాఖాపరంగా క్రమశిక్షణ విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి పోలీస్ అధికారి నమాజ్‌చేస్తున్న ముస్లింలను కాలితో తన్నుతుండటం, వారు వేసుకున్న చిన్నపాటి చాపలను కాలితో లాగిపడేస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. 34 సెకన్లపాటు ఉన్న ఈ విడియో సోషల్ మీడియాలోవైరల్ కావడంతో అధికారులు వెంటనే అప్రమత్తం అయ్యారు. ఢిల్లీలోని ఇందర్‌లోక్‌ప్రాంతంలో మసీదు సమీపంలోని రోడ్డుపక్కనే కొందరు ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు నిర్వహించుకుంటున్నారు. రోడ్డుపక్కన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్నదంటూ వచ్చిన పోలీస్ అధికారి ఒక్కసారిగా అక్కడి మత ప్రతినిధులతో వాగ్వాదానికి దిగాడు. అంతేకాకుండా మాటామాటా పెరగడంతో ప్రార్థనల్లో ఉన్న ముస్లింలను కూడా కాలితో తన్నడం కనిపించింది. ఇద్దరి వెనకనించి తోసివేయడం, మరొకరిని పీక పట్టుకున్న దృశ్యాలు వైరల్ కావడంతో ముస్లింలు ఆగ్రహావేశాలతో తిరగబడ్డారు. ఈ విడియోవైరల్ అయిన వెంటనే పోలీస్‌పోస్టు ఇన్‌ఛార్జి అయిన ఆ అధికారిని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు డిసిపినార్త్ ఎంకె మీనా వెల్లడించారు. అంతేకాకుండా శాఖాపరమైన విచారణకు ఆదేశించామన్నారు. కాగా ఘర్షణకు దౌర్జ న్యానికి దిగిన పోలీస్ అధికారిపైనా ప్రార్థనలు చేస్తున్న ముస్లింల వైపునుంచి తీవ్రప్రతిఘటన ఎదురయింది. తీవ్ర ఆగ్రహంతో నిరసనకారులు తక్షణ చర్యలు తీసుకోవాని రోడ్డును బ్లాక్ చేసారు. దీనితో శాతిభద్రతలకు విఘాతం కలుగకుండా పోలీసులు అదనపు బలగాలను మొహరింపచేసారు.

## కేన్సర్‌బారినపడి బాలివుడ్ నటి డాల్లిసోహి కన్నుమూత




**ముంబయి, మార్చి 8:** చలనచిత్రనటి డాల్లి సోహి సర్వైకల్ కేన్సర్‌తోపోరాడుతూ తనువు చాలించింది. 48 ఏళ్ల సోహి సోదరి అమన్‌దీప్‌సోహి కూడా ముందురోజే చనిపోయింది. ఆమె జాండిస్ కారణంగా చనిపోయి నట్లు తేలింది. నెలరోజులుగా డాల్లీసోహి అస్వస్థతతో సతమతం అవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె సోదరుడు మన్నుసోహి ఆమె మరణ వార్తను ధృవీకరించారు. తన ఇద్దరు సోదరీమణులు కేవలం గంటల తేడాతోనే తనను విడి చివెళ్లిపోయారని ఆయన ఉద్వేగభరితమయ్యారు. గత ఏడాదే కేన్సర్ చికిత్సలో భాగంగా కీమోథెరపీ చేయించుకున్న ఫోటోను డాల్లి విడుదలచేసింది. తనపట్ల ప్రతి ఒక్కరూ చూపిస్తున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేసింది. ఝునక్, మేరీ ఆషికితుమ్‌సేహీ, ఖూబ్ లడీమర్దాని, ఝాన్సీకీ రాణివంటి వాటిలో తననటనాపటిమను ప్రదర్శించింది.

# పాఠశాలలపై బందిపోట్ల దాడి
# 280 మందికిపైగా చిన్నారుల కిడ్నాప్

**అబుజా, మార్చి 8:** నైజీరియాలోని పాఠశాలలపై సాయుధ మూకలు దాడి చేసి, భారీ సంఖ్యలో విద్యార్థులను అపహరించు కెళ్లారు. ఏకంగా 280మందికి పైగా చిన్నారులను కిడ్నాప్ చేసినట్లు అంచనా. కడునా రాష్ట్రంలోని చికున్ జిల్లాలలోని పాఠశాలల్లో ఈ ఘటన చోటు చేసుకుంది. నైజీరియాలో ఇటువంటి ఘటనలు సాధారణమే అయినప్పటికీ.. ఇంతటి భారీ సంఖ్యలో విద్యార్థులను కిడ్నాప్ చేయడం సంచలనం రేపుతోంది. కురిగా పాఠశాల ప్రాంగణంలోకి ముష్కరుల గుంపు ప్రవేశించింది. గాల్లోకి కాల్పులు జరుపుతూ అందరినీ భయభ్రాంతులకు గురి చేసింది. పలువురు విద్యార్థులతోపాటు సిబ్బంది చాకచక్యంగా తప్పించుకున్నప్పటికీ ..ఓటీచర్‌తోపాటు దాదాపు 187 మంది అపహరించుకెళ్లారు. మరో ప్రైమరీ పాఠశాల నుంచి 125 మందికి కిడ్నాప్ చేయగా, వారిలో 25 మంది తప్పించుకున్నారు.

ఇలా మొత్తంగా 280మందికి పైగా చిన్నారులను ఎత్తుకెళ్లినట్లు అంచనా, దీనిని ధ్రువీకరించిన స్థానిక గవర్నర్.. విద్యార్థులంతా 8 నుంచి 15 ఏళ్ల వయసులోపు వారేనని పేర్కొన్నారు. వారిని కాపాడేందుకు సాయుధ బలగాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించారు


# 93 యేళ్ల వయసులో 'ఐదో' పెళ్లికి..



**వాషింగ్టన్, మార్చి :** ప్రముఖ ఆస్ట్రేలియన్-అమెరికన్ వ్యాపావేత్త రూపర్ట్ మర్దోక్ మళ్లీ వార్తల్లో నిలిచారు. 93 యేళ్ల వయసులో ఆయన ఐదోసారి పెళ్లికి సిద్ధమయ్యారు. మర్దోక్ ఇటీవలే తన ప్రియురాలు 67 యేళ్ల ఎలీనా జుకోవాతో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఈయేడాది జూన్‌లో కాలిఫోర్నియాలోని మర్దోక్ ఎస్టేట్‌లో వీరి వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పఇటకే ఆహ్వానాలు కూడా పంపించినట్లు తెలిసింది. ఈ బిలియనీర్‌కు ఇది ఐదో వివాహం కాగా, ఆరోసారి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. గతేడాది ఆన్ లెస్లీ స్మీత్‌తో ఎంగేజ్‌మెంట్ జరగ్గా, నెల వ్యవధిలోనే ఆ బంధానికి ముగింపు పలికారు. ఆ తర్వాత కొన్ని నెలలకు తన మాజీ భార్యల్లో ఒకరైన విన్‌డీ డెంగ్ ఇచ్చిన పార్టీలో మర్దోక్‌కు జుకోవా పరిచయమయ్యారు. అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్న వీరు, త్వరలోనే వివాహం చేసుకోనున్నారు. రష్యాకు చెందిన జుకోవా అమెరికాకు వలస వచ్చారు. గతంలో ఆమెకు మాస్కో ఆయిల్ బిలియనీర్ అలెగ్జాండర్‌తో వివాహమైంది. వీరి కుమార్తె దాషా, రష్యన్ ఓలిగార్క్‌ను పెళ్లి చేసుకుని విడిపోయారు. మర్దోక్ మొదట ఆస్ట్రేలియాకు చెందిన పాట్రిషియా బుకర్‌ను వివాహమాడారు. 1960ల్లో వీరి బంధం ముగిసిపోయింది. ఆ తర్వాత జర్నలిస్ట్ అన్నా మరియా మన్, చైనా వ్యాపారవేత్త విన్‌డి డెంగ్, అమెరికా మోడల్ జెర్రీ హాల్‌తో విడాకులు తీసుకున్నారు. తన రెండో భార్య నుంచి విడిపోయిన సందర్భంలో ఆయన చెల్లించిన భరణం, అత్యంత ఖరీదైన భరణాల్లో ఒకటిగా నిలి చింది. ఆ సమయంలో ఆమెకు 1.7 బిలియన్ డాలర్ల ఆస్తి ఇచ్చినట్లు తెలిసింది. 1950ల్లో మీడియా కెరీర్‌ను ఆరంభించిన మర్దోక్, న్యూస్ ఆఫ్ ది వరల్డ్, ది సన్ వార్తా పత్రికలను ప్రారంభించారు. ఆ తర్వాత అమెరి కాలో స్థిరపడి న్యూయార్క్ పోస్ట్ వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పబ్లికేషన్స్‌ను కొనుగోలు చేశారు. 1996లో ఫాక్స్ న్యూస్‌ను ప్రారంభించారు. 2013లో న్యూస్ కార్ప్‌ను స్థాపించారు.

మర్దోక్ తన కెరీర్‌లో అనేక వివాదాలు ఎదుర్కొన్నాయి. 2011లో ఫోన్ హ్యాకింగ్ కుంభకోణం కారణంగా న్యూస్ ఆఫ్ ది వరల్డ్ పత్రికను మూసివేయాల్సి వచ్చింది. గతేడాది సెప్టెంబరులో తన వ్యాపార సామ్రాజ్యాన్ని కుమారులకు అప్పగించారు. ప్రస్తుతం తన సంస్థలకు గౌరవ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

# విమానం గాల్లో ఉండగా ఊడిన టైరు..




**వాషింగ్టన్, మార్చి 8:** అమెరికాలోని ప్రముఖ విమానయాన సంస్థ యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. విమానం గాల్లో ఉండగా దాని టైరు ఊడిపడింది. అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారిమళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. వివరాల్లోకి వెళితే, యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 777-200 విమానం అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జపాన్‌లోని ఒసాకాకు బయల్దేరింది. అయితే టేకాఫ్ అయిన కొద్ది సేపటికే వెనక వైపున ల్యాండింగ్ గేర్‌లోని ఓ టైరు ఊడిపోయింది. అది విమానాశ్రయంలోని పార్కింగ్ లాట్‌లో ఉన్న కారుపై బలంగా పడింది. దీంతో వాహనం తీవ్రంగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. టైరు ఊడిన విషయాన్ని గుర్తించిన పైలటర్లు వెంటనే విమానాన్ని దారిమళ్లించి లాస్‌ఏంజిల్స్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దించేశారు. అది సురక్షితంగా ల్యాండ్ అయిందని అందులోని ప్రయాణికులను మరో విమానంలో గమ్యస్థానానికి పంపించామని ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. ఘటన సమయంలో విమానంలో 235 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారు. బోయింగ్ 777 విమానాల్లో రెండు ల్యాండింగ్ గేర్‌లకు ఆరు చొప్పున టైర్లు ఉంటాయి. చక్రాలు ఊడినా, డ్యామేజ్ అయినా విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేలా ఈ మోడల్‌ను డిజైన్ చేశారు. తాజా ఘట నపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నికల బాండ్ల గడువుపై 11న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ,మార్చి 8:** ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించేందుకు గడువు పొడిగించాలన్న ఎస్‌బీఐ పిటిషన్‌పై సుప్రీం కోర్టు మార్చి 11న విచారణ జరపనుంది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో ఐదుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై ఈ నెల11న విచారణ జరపనుంది. మరోవైపు, ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6లోపు ఈసీకి సమర్పించాలంటూ గత నెలలో సర్వోన్న న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించడంలో విఫలమైన ఎస్‌బీఐపై ఏడీఆర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పైనా అదే రోజు వాదనలు విననుంది. దేశంలో ఎన్నికల బాండ్లను రద్దు చేయడంతోపాటు 2019 ఏప్రిల్ 12 నుంచి కొనుగోలు చేసిన బాండ్ల వివరాలను ఈ నెల 6వ తేదీ లోపు ఎన్నికల సంఘానికి సమర్పించాలని ఎస్‌బిఐని ఆదేశిస్తూ ఫిబ్రవరి 15న సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అలాగే, మార్చి 13నాటికి ఎన్నికల బాండ్లు ఇచ్చినవారి వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో బాండ్ల వివరాలను వెల్లడించేందుకు జూన్ 30 వరకు గడువు ఇవ్వాలంటూ ఈ నెల 4న ఎస్‌బీఐ సుప్రీం కోర్టును అభ్యర్థించింది. దీనిపై తీవ్ర అభ్యంతరం తెలిపిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఎన్నికల బాండ్ల వివరాలు సమర్పించడంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించలేదని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ..సుప్రీం కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు దాతల వివరాలు, విరాళాలు మొత్తాన్ని ప్రజలకు వెల్లడించకూడదనే ఉద్దేశంతోనే బ్యాంకు అధికారులు గడువు కోరుతున్నారని ఆరోపిస్తోంది.

# పెళ్లికి రెండు గంటలముందే జిమ్ ఓనర్ హత్య




**న్యూఢిల్లీ, మార్చి 8:** కొద్దిగంటల్లో పెళ్లిచేసుకోబోతున్న నవవరుడిని కన్న తండ్రే స్వయంగా కత్తితో పొడిచి హత్యచేసిన ఉదంతం దక్షిణ ఢిల్లీలో చోటుచేసుకుంది. జిమ్‌ఓనర్ గౌరవ్ సింఘాల్‌ను ఆతని తండ్రి రంగాలాల్ హత్యచేసినట్లు అరెస్టుచేసి పోలీసులు తెలిపారు. కొడుకు తనను పదేపదే కించపరచడం, అవమానకరంగా మాట్లాడుతుండటంతో సహించలేకపోయానని అందుకే ఆతడిని హత్యచేసినట్లు పోలీసులకు వివరించాడు. ఫిట్‌బాక్స్ జిమ్‌ను నడుపుతున్న గౌరవ్ ముఖంపైనా, ఛాతిలోను 15కుపైగా కత్తిపోట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దక్షిణ ఢిఇలీఓలలోని దేవ్లి ఎక్స్‌టెన్షన్‌లోని తన ఇంట్లోనే ఈ ఘాతుకం జరిగినట్లు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. అందులోనూ మరికొద్దిగంటల్లోనే ఆతడు పెళ్లిచేసుకోబోతున్నాడు. సరిగ్గా ఈసమయంలో ఆతడిని కన్నతండ్రే హత్యచేయడం అందరినీవిస్తుపోయేలా చేసింది. అతిథులందరూ వచ్చి వివాహ ఊరేగింపుకోసం సిద్ధంగా ఉన్నారు. భారీ ఎత్తున సంగీతాన్ని కూడా ఏర్పాటుచేసారు. అయితే ఈవేడుకలకు ఎంతకూ గౌరవ్ రాకపోవడంతో అందరికీ అనుమానం వచ్చింది. అందరూ గాలింపుచేయగా ఆతని మృతదేహం పార్కులో రక్తపు మడుగులో పడి ఉండగా గుర్తించారు. గురువారం ఉదయాన్నే ఆతడి మృతదేహం రాజుపార్క్‌లో తేలడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారని, అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారని డిసిపి అంకిత్‌చౌహాన్ తెలిపారు. హత్యజరిగిన తర్వాత ఆతడి తండ్రి కనిపించకుండా పోవడంతో అనుమానించి పోలీసులు గాలింపు చేపట్టారు.


# ఎలక్ట్రిక్ బైక్‌ట్యాక్సీలపై కర్ణాటక నిషేధం

**బెంగళూరు,మార్చి 8:** ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీలపై కర్ణాటక ప్రభుత్వం నిషేధం విధించింది. ఇవి మహిళలకు సురక్షితంగా లేవని చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. మహిళాదినోత్సవం రోజున కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీల నిర్వహణపై నిషేధం విధించింది. ఇవి మహిళలకు సరక్షితంగా లేకపోవడంతో పాటు మోటారు వాహనాల చట్టాన్ని ఉల్లంగిస్తున్నట్లు తాము గుర్తించామని వెల్లడించింది. ఈ మేరకు 2021 నాటి ఎలక్ట్రిక్ బైక్ ట్యాక్సీ స్కీమ్‌ను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని యాప్ ఆధారిత ప్రైవేటు సంస్థలు మోటారు వాహనాల చట్టం నిబంధనలను ఉల్లంఘించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది.

ప్రయాణాలకు అనువు గాని ఈ ద్విచక్ర వాహనాలను ట్రాన్స్‌పోర్టు వాహనా లుగా ఉపయోగిస్తున్నట్లు తేలింది. ఇక, ఈ స్కీమ్ వల్ల పన్నులు వసూలు చేయడం కూడా కష్టంగా మారింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు





అత్తిలి - మార్చి 8( ప్రభాత వార్త): మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు శివనామ స్మరణ తో మార్మోగాయి . అత్తిలి లో చరిత్ర ప్రసిద్ధి చెందిన ఉమా పార్వతి సమేత సిద్దేశ్వరస్వామి వారి ఆలయంలో తెల్లవారు ఝాము 2 గంటలనుండే అభిషేకాలు నిర్వహించారు . మధ్యాహ్నం ఏకాదశ రుద్రాభిషేకం , రాత్రి పాశుపతి సహిత ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తుల దర్శనం కోసం ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటుచేశారు. వర్తకులు , ప్రజల సహకారంతో భారీ అన్నసమారాధన జరిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు స్వామి వారిని దర్శించుకున్నారు . అన్నదానాన్ని ప్రారంభించారు.దేవస్థానం చైర్మన్ బండి అంజన్న కార్యనిర్వహణాధికారి ఆకుల వెంకట నారాయణ అర్చకులు ఇలురి రాజశేఖర శర్మ సాయి మంత్రి కారుమూరి స్వాగతం పలికారు. ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్, వైసీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు , ఎంపిటిసి రంభ సుజాత , ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ , గోపాలస్వామి దేవస్థానం చైర్మన్ గర్నిపూడి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అత్తిలి కుమ్మర వీధిలో గల పార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయం లో మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారు ఝామునుండి స్వామి వారి దర్శనం , అభిషేకాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారి సహకారంతో అన్న సమారాధన జరిపారు. మండలంలోని ఇతర గ్రామాలయాలలో గల శివాలయాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు.

# పట్టిసీమలో బందోబస్తు పరిశీలించిన
## ఏలూరు రేంజ్ ఐజి



పోలవరం ప్రభాతవార్త...08: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పట్టిసీమ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తును ఏలూరు రేంజ్ ఐ.జి జి.వి.జి అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దైవదర్శనం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ఐ.జి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు రేంజ్ లోని సుప్రసిద్ధ శివక్షేత్రాలలో అశేష భక్తజన సందోహం దేవాలయాలు సందర్శిస్తారన్నారు. ఈ దృష్ట్యా , వాహనాలను ప్రజలకు ఇబ్బందిగా లేకుండా నిర్దేశిత ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేయించామన్నారు. అన్ని దేవాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏలూరు రేంజ్ ఐజి తో ఏలూరు జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ,పోలవరం డిఎస్పీ ఎన్.సురేష్ కుమార్ రెడ్డి ,పోలవరం సి.ఐ ఎం.మధు బాబు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# హర మహాదేవ శంభో శంకరా




పోలవరం ప్రభాత వార్త ...08 :అంటూ గోదావరి తీరం పులకించి పోయింది. మహా శివరాత్రి సంధర్భంగా పోలవరం మండల పట్టిసీమ వద్ద పట్టిసచల క్షేత్రంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు శుక్రవారం తెల్లవారుజాము నుంచే చేరుకున్నారు. ఆలయ వంశ పారపర్యం ధర్మకర్త కొచ్చర్లకోట వీరభద్రరావు అర్ధరాత్రి తీర్థం బిందెలుతో నీళ్ళు తెచ్చి స్వామి వారిని అభిషేకించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర హోం శాఖామంత్రి తానేటి వనిత, పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టిసీమ ఎత్తిపోతల వద్ద బస్సులను, వాహనాలను నిలిపి వేయడంతో అక్కడి నుంచి భక్తులు కాలినడకన గోదావరిలో ఏర్పాటు చేసిన పంట్లు మీదగా ఇసుకదిన్నెల పై నాలుగు ఐదు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ ఆలయం వద్దకు చేరుకున్నారు.మరుగుదొడ్ల పక్కన అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అన్నదాన శిబిరాలు వద్ద భోజనం చేస్తున్న భక్తులకు మరుగుదొడ్ల నుంచి వచ్చే దుర్వాసనతో ఇబ్బందికరంగా మారింది.చాలామంది భక్తులు భోజనం చేయకుండానే వెను తిరిగి వెళ్లిపోయారని నిర్వాహకులు చెబుతున్నారు. అంతేకాకుండా అన్నదాన శిబిరాల వద్ద నీటి కొరకు కొట్టుడు పంపులు వేశారని, కాని అవి పని చేయకపోవడంతో గోదావరి నుండి నీరు తేవడానికి అష్ట కష్టాలు పడ్డామని మండవల్లి బాబ్జి, కొమ్మన మంచి వెంకటరాయుడు, కొత్త పట్టిసీమకు చెందిన సాయి, దేవరపల్లి కి చెందిన శేఖర్ తదితరులు అసహనం వ్యక్తం చేశారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం భక్తులు తక్కువగా వచ్చారని అధికారులూ చెబుతున్నారు. శుక్రవారం అవడం చేత కూడా భక్తులు తగ్గినట్లు భావిస్తున్నారు. శుక్రవారం కావడం వల్ల పితృదేవతలకు పిండ ప్రదానం అందచెయ్యడనికి కూడా భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది.ఆలయం వద్ద కూడా విద్యుత్ అలంకరణ తగించారని భక్తులు వాపోయారు. ముఖ్యంగా ఆలయం పై శంఖు, చక్రాలతో విద్యుత్ అలంకరణ చేయకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికంగా కాంట్రాక్టర్ చిరు వ్యాపారులు వద్ద నుండి



డబ్బులు వసూలు చేస్తున్నారని వ్యాపారస్తులు గగ్గోలు పెడుతున్నారు.ఇది భక్తుల కొనుగోలుపై పడింది.మహా శివరాత్రి ఉత్సవాలు గోదావరి నదికి ఇరువైపులా అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేశారు.పట్టిసీమ ఫెర్రీ రేవు వద్ద హుకుంపేట జమీందారు హోతా వీరభద్రయ్య అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కన్నాపురం అడ్డరోడ్డు వద్ద జంగారెడ్డిగూడెం నుంచి వచ్చి అన్నదానం చేశారు. సత్య సాయి సేవ సంస్థలు, విశ్వ బ్రాహ్మణ సంఘం వారు అన్నదానం చేశారు. గోదావరి నది ఇసుక తిన్నెలులో పోలవరం కు చెందిన కొణతాల కుటుంబీకులు,కొమ్మనమంచి. వెంకట రాయుడు (వింజరం మాస్టారు),మండవల్లి నాగ వీరభద్రరావు తదితరుల నిర్వహించిన అన్నదాన సత్రంలలో వేలాది మంది భక్తుల ఆకలిని తీర్చారు.

# శివ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ.**
**- ఉపాధి కల్పనే శివ స్వచ్ఛంద సంస్థ ధ్యేయం**
**- ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామరాజు**



భీమవరం మార్చి 8 ప్రభాతవార్త మహిళలకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపటమే శివ స్వచ్ఛంద సేవా సంస్థ ధ్యేయమని ఉండి మాజీ ఎమ్మెల్యే, శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. భీమవరంలోని ఆయన కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ఉండి నియోజకవర్గంలోని పలు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందించే కార్యక్రమాన్ని శివరామరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ తనకు మహిళలంటే అత్యంత గౌరవమని అందుకే ప్రతి ఏటా మహిళా దినోత్సవం రోజున స్త్రీలను గౌరవించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగానే ఈ ఏడాది మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా కుట్టు మిషన్లు అందించడం జరిగిందన్నారు. ఇలా చేయటం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో కలవపూడి సర్పంచ్ గేదల జాన్, ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, మంతెన రవిరాజు, ఆనందపురం మాజీ సర్పంచ్ బర్రె సీతారామస్వామి, ఇందుకూరి అప్పలరాజు, చెరుకువాడ ఉపసర్పంచ్ నడింపల్లి వెంకటరాజు, వేగేశ్న మహేష్ రాజు, మోపిదేవి నాగ శ్రీనివాస్, ముదునూరి శ్రీనివాసరాజు, మంతెన చంటి రాజు, మంతెన సతీష్ రాజు, ట్రస్టు కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపన ఫౌండేషన్ ద్వారా పలు శైవ క్షేత్రాల వద్ద భక్తులకు ప్రసాద వితరణ

## -బలివేలో 50 వేల మందికి ప్రసాదాలు పంపిణీ



ప్రభాతవార్త-ఏలూరు : మహా శివరాత్రి సందర్భంగా తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో విజయరాయి, బలివేతో పాటు పట్టిసీమ, తాడువాయి, భోగేశ్వరం గ్రామల్లోని శైవ క్షేత్రాల వద్ద భక్తులకు పెద్ద ఎత్తున ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజాము నుండి బలివే క్షేత్రానికి వచ్చిన భక్తులకు బలివేతో పాటు విజయరాయిలో భారీ ప్రసాద వితరణ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ప్రముఖ సినీకేయ రచయిత అనంత శ్రీరామ్ చేతుల మీదుగా మూడు రకాల ప్రసాదాలతో భక్తులకు ప్రసాద వితరణ ప్రారంభించారు. విజయరాయిలో ప్రసాద వితరణతో పాటు కోలాట నృత్యాలను జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బృందాలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషితో 500 సంవత్సరాల పోరాటం, నిరీక్షణ ఫలించి అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట జరగటం అది చూసే భాగ్యం కలగడం మన అదృష్టమని, బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరిగిన తర్వాత వచ్చిన మొదటి మహాశివరాత్రి ఘనంగా నిర్వహించేందుకు బలివేలో 50 వేల మందికి పైగా భక్తులకు ప్రసాద వితరణ చేపట్టామని, పట్టిసీమ, తాడువాయి, భోగేశ్వరం శైవ క్షేత్రాల్లో భక్తులకు మజ్జిగ,మంచినీటి ప్యాకెట్లను భక్తులకు అందించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. మహాశివుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, దెందులూరు నియోజకవర్గం గుమ్మడి చైతన్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు నడపన భాస్కర్, సత్యనారాయణ, గారపాటి రేణుక తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతల చిరునామా: 1. శ్రీమతి మేకా హైమావతి, భర్త : నంబూరు శ్రీనివాస నరేంద్ర కుమార్, ఫ్లాట్ నెం.403, వివిఎల్ టవర్స్, 13వ లైన్, శాంతి నగర్, ఏలూరు జిల్లా. 2. శ్రీ నంబూరు శ్రీనివాస నరేంద్ర కుమార్, తండ్రి : బోస్ బాబు, ఫ్లాట్ నెం.403, వివిఎల్ టవర్స్, 13వ లైన్, శాంతి నగర్, ఏలూరు జిల్లా.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోబడిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.03-05-2023న (సంక్షిప్త డిమాండ్ నోటీసు తేది.20-05-2023న (సాక్షి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో ప్రచురించబడినది)జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.03-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.55,06,503/- (అక్షరాల యాభై ఐదు లక్షల ఆరు వేల ఐదు వందల మూడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.24.07.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.30-07-2023న (సాక్షి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హన్స్ ఇండియా: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.03-05-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, 22వ డివిజన్, ఫ్లాట్ నెం.20, డోర్ నెం.27-24-5 వద్ద, టి.ఎస్.నెం.141 లోని 600 చ॥గల మొత్తం విస్తీర్ణంలోని 55 చ॥గల అవిభాజ్య వాటా విస్తీర్ణంతో నారాయణ కౌశల్ గ్రాండ్, 5వ అంతస్తు నందు 1450 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా)తో గల నివాస ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తి శ్రీమతి మేకా హైమావతి, భర్త : నంబూరు శ్రీనివాస నరేంద్ర కుమార్ గారికి చెందినది (రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.11231/2019, తేది.08.11.2019 ప్రకారం). స్థలం హద్దులు : తూర్పు : చింతా సాంబశివరావు మరియు ఇతరుల స్థలం, పడమర : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.21లోని స్థలం, ఉత్తరం : పరసా నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన ఫ్లాట్ నెం.19 లోని స్థలం. ఫ్లాట్ హద్దులు : తూర్పు: వరండా, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై

తేది: 07-03-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# నిడదవోలులో ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కవాతు



నిడదవోలు మార్చి 8 (ప్రభాతవార్త) :త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో నిడదవోలు పోలీస్ సర్కిల్ కు వచ్చిన సాయుధ బలగాలు పోలీస్ సిబ్బంది నిడదవోలు పట్టణంలో భారీ కవాతు నిర్వహించారు. కొవ్వూరు డి.ఎస్.పి రామారావు నిడదవోలు సీఐ వెంకటేశ్వరరావు ఎస్సై పి అప్పారావు సమస్య గూడెం ఎస్సై రమేష్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో తిమ్మరాజుపాలెం నుండి కవాతును పట్టణంలోని ప్రధాన పుర వీధుల గుండా నిర్వహించారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మేమున్నామంటూ ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు



భీమవరం టౌన్ మార్చి 8 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన పంచారామ క్షేత్రాలలో ఒకటైన భీమవరం గునుపూడి శ్రీ ఉమా సోమేశ్వర జనార్ధన స్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ప్రత్యేక అభిషేకాలు చేయించుకుని అనంతరం స్వామివారిని, పార్వతి దేవిని, అన్నపూర్ణమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఒక ప్రక్క అభివృద్ధి, మరో ప్రక్క సంక్షేమం అన్ని వర్గాలకు అందుతుందని, రాబోయే ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలకు యధావిధిగా సంక్షేమ పథకాలను కొనసాగించాలని కోరుకున్నాని అన్నారు.

# తాడువాయిలో శివరాత్రి మహోత్సవాలు




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని తాడువాయి శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని మండల తహసీల్దార్ స్లీవ జోజి తెలిపారు. తాడువాయి శివరాత్రి మహోత్సవలు ఏ విధంగా జరుగుతున్నాయో తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో విజయప్రసాద్‌తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త ప్రతినిధి కేవీ.రమణరావు గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణంలో మద్యం అమ్మకూడదని బోర్డు పెట్టినా యధేచ్ఛగా కాలపరిమితికి మించి అమ్మకాలు జరుగుతున్న విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై తహసీల్దార్ స్లీవ జోజి స్థానిక సీఐ రమేష్‌ను మద్యం అమ్మకాలు నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలన్నారు. శివరాత్రి ఉత్సవాల నిర్వహణ గురించి మాజీ ఎమ్పీటీసీ సత్రం లక్ష్మణరావు, ఉత్సవ కమిటి చైర్మన్ పాపోలు వెంకటేశ్వరరావు, సర్పంచ్ యరమాల సత్యవతి, ఎమ్పీటీసీ పొడపాటి నందిని అధికారులకు వివరించారు. శివరాత్రి ఉత్సవాలకు పరిసర గ్రామాల నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం అశ్వారావుపేట వంటి సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శనానికి ఉచిత దైవ దర్శనం సౌకర్యం కల్పించక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శనం కోసం రూ.30, రూ.50లు, రూ.100లు టిక్కెట్లు పెట్టడం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ అనుమతి ఇచ్చిందా ? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం ఇక్కడకు వస్తే దేవాదాయ, ధర్మాదాయ శాఖకు చెందిన ఏ ఒక్క అధికారి గాని, ఉద్యోగి గాని లేకపోవడం విశేషం. భక్తులు దేవాలయానికి విరాళాలు అందిస్తుంటే వాటికి రశీదులు ఇవ్వకుండా మైక్‌లో చెప్పడం గమనార్హం. ఎస్సై జ్యోతి బసు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. స్వాగతం బోర్డుల్లో స్థానిక సర్పంచ్, ఎమ్పీటీసీల పేర్లు గాని, ఫొటోలు గాని వేయకపోవడంతో పలువురు ఆశ్చర్యానికి లోనయ్యారు. పార్టీ అధికార పార్టీకి సంబంధించిన వారి ఫొటోలు ఉండటం జరిగిందని ఆరోపిస్తున్నారు. స్నానాలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జంగారెడ్డిగూడెం ఆర్టీసీ వారు తాడువాయి శివాలయానికి ప్రత్యేక బస్సులు నడిపారు.



# ఆచంటలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, - ఒకరి పరిస్థితి విషమం.



పోడూరు/పెనుమంట్ర, మార్చి 08, ప్రభాత వార్త : ఆచంటలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ముగ్గురు మృతి చెందగ, మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నక్కల కాలువ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ రోడ్ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఆచంట కు చెందిన చదలవాడ ఆనంద్ (21) గొల్లపల్లి వాని చెరువు), రొక్కాల అభిరామ్(20) పోడూరు మండలం పండిత విల్లూరు కు చెందిన చుక్కా దుర్గారావు (20) ఈ దుర్ఘటనలో మృతి చెందారు. మరో వ్యక్తి పితాని సాయి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వేగంగా ఢీ కొనడంతో ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చెబుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని విషయాలు తెలియవలసి ఉంది.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త:: మండలంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి సెలవు దినం కావడంతో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయినలకు బహుమతులు ఇవ్వడానికి ముందుగానే తయారు చేసుకున్నారు. పిల్లలు బహుమతులను తల్లులకు బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సృష్టికి మూలం అమ్మ, అటువంటి మాతృమూర్తికి ప్రతి ఒక్కరం రుణపడి ఉండాలని ఉమెన్స్- డే సందర్భంగా పలువురు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.



# బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ -పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల

## చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం





పాలకొల్లు ప్రభాతవార్త : రాష్ట్రంలో మరో రెండు నెలల్లో అధికారంలోకి రాబోయే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గాలకు 50 సంవత్సరాలకే పెన్షన్ పథకం అమలు జరుగుతుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళగిరిలో జరిగిన బీసీ జయహో సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా పాలకొల్లులో శుక్రవారం ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పార్టీ జిల్లా కార్యదర్శి బోనం చిన్నబాబు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన బీసీ శ్రేణులు కలిసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ బీసీల డిక్లరేషన్ ద్వారా బీసీ రక్షణ చట్టంతోపాటు పెన్షన్ నెలకి రూ నాలుగు వేలు చొప్పున సంవత్సరానికి రూ 48వేలు అమలు జరుగుతుందన్నారు. తద్వారా బీసీ సామాజిక వర్గాలు రాజకీయంగా,సామాజికంగా, ఆర్థికంగా ఎదగడంతోపాటు భద్రత, భరోసా కలుగుతుందన్నారు. బీసీల ద్రోహి జగన్ ఓటమి బీసీల చేతుల్లోనే ఉందన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా బీసీలు టిడిపి,జనసేనకు వెన్నంటే ఉండి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ బీసీ అంటేనే టిడిపి అని టిడిపి అంటేనే బీసీ అని పేర్కొన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో సంస్థల్లో 34శాతం రిజర్వేషన్ తొలిగా తీసుకొచ్చింది టిడిపి యేనన్నారు. జగన్ అధికారంలోకి వచ్చా 24 శాతానికి తగ్గించి బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేశాడని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో అమలు జరిగిన ఆదరణ పథకమును రద్దుచేసి చేతి,కుల వృత్తిదారులను మోసగించాడు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన బీసీ నాయకులు జీవి, పెచ్చెట్టి బాబు, కర్నెన గౌరునాయుడు, ధనాని సూర్య ప్రకాష్ , శిడగం సూరి,కడలి గోపి, జగ్గోతు రాంబాబు,కోడి విజయ్ భాస్కర్, మీసాల రాము, గుగ్గిలపు రామకృష్ణ,బిట్ట లక్ష్మీనారాయణ, పాలవలస తులసీరావు, దిండి లక్ష్మణ్,బూరాబత్తుల రాంబాబు, పేచ్చెట్టి వెంకటేశ్వరరావు, సానబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శివ మాలాధారులు శ్రీశైలం ప్రయాణం



నిడమర్రు ప్రభాతవార్త నిడమర్రు : మండలంలో మహాశివరాత్రి సందర్భముగా శివ మాలలు ధరించి దీక్షను చేసి శ్రీశైల మల్లికార్జున్ దర్శించుకొనుటకు మల్లికార్జున స్వామిని దర్శించుటకు నిడమర్రు పోలిశెట్టిరాంబాబు స్వామి పీఠం నుండి పదిమంది స్వాములు శ్రీశైలం శివయ్యను దర్శించుకొనుటకు నిడమర్రు నుండి శుక్రవారం శివాలయం నుండి బయలుదేరి వెళ్లారు గ్రామస్తులు బంధువులు వీడ్కోలు పలికారు అలాగే నిడమర్రు గ్రామం నుండి అయ్యప్ప స్వాములు. గోవిందులు. భవానీలు. ఆంజనేయస్వామి. శివ మాలలు ఎప్పుడు దీక్షాపరులు ఉంటూనే ఉంటారు మండలంలో నిడమర్రు గ్రామానికి ఇది ఒక ప్రత్యేకత అలాగే గ్రామంలో వారంలో మూడు రోజులు అన్న సమారాధనలు జరుగుతాయి శనివారం శ్రీ బాల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్న సమారాధన మంగళవారం సెంటర్లో ఆంజనేయస్వామి అన్న సమారాధన శుక్రవారం పెద్ద చెరువు గట్టునున్న పెద్ద తూర్పు గూడెం దుర్గమ్మ అన్న సమారాధన జరుగుతూనే ఉంటాయి.


# లక్ష్మనేశ్వరం శివాలయంలో కొవ్వలి పూజలు





ప్రభాతవార్త నరసాపురం రూరల్ : మహాశివరాత్రి సందర్భంగా నర్సాపురం మండలం లక్ష్మనేశ్వరం గ్రామంలో వేంచేసి ఉన్న దుర్గా మల్లేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ని ఆలయ మర్యాదలతో ఆహ్వానించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు మరియు కొవ్వలి ఫాలోవర్స్ పాల్గొన్నారు.

## ఉమా నీల కంఠేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నిడమర్రు ప్రభత వార్త : నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామిని మహాశివరాత్రి సందర్భముగా ఉంగుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు ఆలయం కమిటీ సభ్యులు శివయ్య ఎంపీటీసీ త్రివేణి ఆలయ మర్యాదల తో స్వాగతం పలికారు శాలు వా పూల మాలవేసి స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించారు అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి నారు ఆయన వెంట వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు సంకు సత్యకుమార్ తుమ్మూరు సుబ్రహ్మణ్యం వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు ఉ న్నారు.

# చాట్రాయి శివాలయంలో పోటెత్తిన భక్తులు

## - ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు - 12 వేల మందికి పైగా అన్నదానం

చాట్రాయి, మార్చి8, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. శివరాత్రి పర్వదినం కావడంతో ఉదయం నాలుగు గంటల నుండి భక్తులు భారీగా తరలిరాగా స్వామివారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు గావించారు. పురాతన చరిత్ర కలిగిన దేవాలయం కావడంతో భక్తులు చాట్రాయి మండలం నుండే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గ్రామాల నుండి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానాల చెరువులో తగినన్ని నీరు ఉ ఒడటంతో పాటు ఆలయ కమిటీ జల్లు స్థానాన్ని కూడా ఏర్పాటు చేయటంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పిండ ప్రదానాలు గావించారు. భక్తులు స్థానాలు ఆచరించి పితృ మాతృ





దేవతలకు దర్పణాలు వదలారు. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు బేషుగ్గా చేయటంతో భక్తులకు అసౌకర్యం కలగలేదు. స్వామివారిని దర్శించుకునేందుకు మాజీ ఎంపీపీ దేశిరెడ్డి హైమావతి, చాట్రాయి సర్పంచి దామెర ఉష ప్రసాద్ బాబు దంపతులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిమందపాటి బసవ రెడ్డి తదితరులు రాగా ఆలయ కమిటీ సభ్యులు గోళ్ళ సురేష్ , కాంతారావు, వెంకటేశ్వరరావు, మోహన్ రావు, సత్తిబాబు, చిట్టిబాబు, సత్యనారాయణ, గురునాధరావు, కృష్ణ, కృష్ణ బాబు, వలివేటి బుజ్జి, ప్రముఖ వ్యాపారవేత్త వీసం నరసింహారావు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. రాత్రి శివపార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

## శివరాత్రికి పోటెత్తిన భక్తులు



నిడమర్రు ప్రభాతవార్త : మండలంలో మహా శివ రాత్రి పర్వదినం సందర్భంగా నిడమర్రు మండలం పెద నింద్రకోలను గ్రామం భీమేశ్వర స్వామిని నిడమర్రు రాజేశ్వర స్వామి దేవస్థానం అడవికొలను శివాలయం భువనపల్లి శివాలయం మందలపర్రు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం దేవాలయాలలోఅర్ధరాత్రి రెండు గంటల నుండి పో టెత్తిన భక్తులు ఈ సందర్భంగా ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ కత్తిమట్ల ధర్మరాజు పెదనాంద్రకొలను భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు భీమేశ్వర శర్మ ప్రత్యేక పూజలు జరిపించారు తీర్థ ప్రసాదలు అందజేశారు నియోజకవర్గం పత్సమట్ల ధర్మరాజు గారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నత్తా రామేశ్వరుడి రథోత్సవం



పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నత్తారామేశ్వరం శ్రీ రామేశ్వర స్వామివారి రథోత్సవం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా ఆచంట చెరుకువాడ శ్రీరంగనాథరాజు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, నర్సాపురం వైకాపా పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల, పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా జుత్తిగలో తెల్లవారు జాము నుండి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు- ఎమ్మెల్యే నిమ్మల

### - చిట్టితగుంట లో ఇంటింటి ప్రచారం

పాలకొల్లు ప్రభాతవార్త : రాబోయే టిడిపి జనసేన కూటమి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన శుక్రవారం మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా పోడూరు మండలం పెనుమదం గ్రామ చిట్టితగుంటలో ఇంటింటి ప్రచారం చేశారు. అధికారంలోకి రాబోయే టీడీపీ జనసేన కూటమి ప్రభుత్వంలో అమలు జరిగే పథకాలను వివరిస్తూ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ పనిచేసే నన్ను గెలిపించాలంటూ అభ్యర్థించారు.ఆ ప్రాంతవాసులు తాగునీటి సమస్య ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే





రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని గ్రామాలన్నిటికీ కలిపి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ. 69 కోట్లు నిధులు మంజూరయ్యాయని, దురదృష్టంశాత్తు ప్రభుత్వం మారడంతో ఈ పనులు నోచుకోలేదన్నారు. మరో రెండు నెలల్లో అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ అనే దుష్టపాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు పెన్మత్త రామభద్రరాజు తానేటి బాబురావు దేవరకు దొరబాబు కడలి ఆంజనేయులు పితాని వెంకటేష్ మానేపల్లి శ్రీధర్ పాల నాగలక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు

# టిడిపి పథకం కలలకు రెక్కలు : ఆరిమిల్లి

అత్తిలి – మార్చి 8( ప్రభాత వార్త ): : రాష్ట్రంలో బాలికల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తెలుగుదేశం, జనసేన కలిసికట్టుగా అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. కలలకు రెక్కలు అనే పేరుతో చేపడుతున్న ఈ కార్యక్రమంతో బాలికలు నిరాటంకంగా ఉన్నత విద్య చదువుకునేందుకు వీలవుతుందని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు ఆరిమిల్లి రాధాకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన తీసుకొని వస్తున్న కలలకు రెక్కలు కార్యక్రమం వివరాలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన బాలికలు ఈ పథకానికి అర్హులు. కులం, మతం, ప్రసక్తి లేకుండా ఏ గ్రూపు చదివిన వారైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత దేశంలో ఎక్కడైనా ఎటువంటి ప్రొఫెషనల్ కోర్సులు చదవదల్చుకున్నప్పటికీ బాలికలకు అండగా ఉండటం జరుగుతుందన్నారు. ఆ కోర్సుకి కావలసిన ఫీజుకు సంబంధించి



బ్యాంకు లు ఇచ్చే విద్యా రుణం కోసం తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం షూరిటీ ఇస్తుందని,కోర్స్ చదువుతున్న కాలంలో అందుకు సంబంధించిన వడ్డీని తెలుగుదేశం జనసేన ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొనేందుకు .. కలలకు రెక్కలు డాట్ కాం వెబ్సైట్లో రిజిస్టర్ చేయించుకోవాలని రిజిస్ట్రేషన్ లింకు కోసం 92612 92612 అనే నెంబర్కు కాల్ చేసి లింకు పొందవచ్చని తెలిపారు.

## గుర్నాథరావు వైసీపీలో చేరడం పార్టీకి ఎంతో బలం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు జెట్టి గుర్నాథరావు చేరడం పార్టీకి ఎంతో బలమని పలువురు వైసీపీ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు గుర్నాథరావును శుక్రవారం జంగారెడ్డిగూడెంలోని ఆయన కార్యాలయంలో జీసీఎస్ మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైసీపీ మీడియా కోఆర్డినేటర్ చిప్పాడ వెంకన్న, నాయకులు గంజి వినోద్, నేట్రు గణేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# కలలకు రెక్కలు భవిష్యత్తుకు భరోసా

ప్రభాతవార్త నరసాపురం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ " కలలకు రెక్కలు" అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి నర్సాపురం నియోజక వర్గంలో, ఆమె నివాసంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకుడదనే ఆలోచనతో ఈ నూతన పథకాన్ని తీసుకు వచ్చినట్లు తెలియ చేశారు. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని, రాష్ట్రంలో ఏ ఆడబిడ్డ కూడా ఆర్థిక పరిస్థితుల కారణంగా తమ కలలతో రాజీ పడకుండా వారి లక్ష్యాలను చేరుకునే దిశగా ఈ పథకాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రూపొందించారని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. " కలలకు రెక్కలు" పథకం కింద నమోదు చేసుకున్న మహిళలు తీసుకునే బ్యాంక్ లోన్ కు, ఆ రుణానికి సంబంధించిన వడ్డీ ని కూడా తెలుగుదేశం – జనసేన ఉ మ్మడి ప్రభుత్వం చెల్లిస్తుందని డా. రాజ్యలక్ష్మి తెలిపారు. 2024 జూన్ లో టిడిపి – జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రిజిస్టర్ చేసుకున్న మహిళలు తమ సమీపం లోని






నోటిఫైడ్ బ్యాంక్ కు వెళ్ళి తరువాత ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ లింక్ పొందడానికి 92 612 92612 కు మిస్ట్ కాల్ ఇవ్వడం లేదా నేరుగా వెబ్ సైట్ %ఖుశ్రీఖశ్రీఖఎబతీవఎఝశ్రీబ . ఇశీఎ% లో రిజిస్టర్ చేసుకోవచ్చని డా. రాజ్యలక్ష్మి సూచించారు.అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డా. రాజ్యలక్ష్మి ని మహిళా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు పాలా నాగలక్ష్మి, జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ వల్లూరి మాధురి, చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, సుంకర రాజకుమారి, పద్మావతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ఆరిమిల్లి పూజలు

అత్తిలి – మార్చి 8( ప్రభాత వార్త ): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పూజలు నిర్వహించారు. పట్టణంలోని సంత మార్కెట్ దగ్గర ఉన్న సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని ఆరిమిల్లి రాధాకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. తణుకు నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు సిద్ధించాలని భగవంతుని వేడుకున్నారు. ప్రజలందరికీ పరమశివుడు మేలు చేయాలని ఆకాంక్షిస్తూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహిళల సేవలు విలువ కట్టలేనివి




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : దేశం, రాష్ట్రం అభ్యున్నతికి మహిళలు అందిస్తున్న సేవలు, సహకారానికి విలువ కట్టలేమని చింతలపూడి జనసేన –టీడీపీ ఉమ్మడి అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెంలో శుక్రవారం టీడీపీ – జనసేన ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సొంగా రోషన్‌కుమార్ పాల్గొని, కేక్ కట్ చేసి మహిళలతో ఆటలు ఆడించి, బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలను సన్మానించారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, తూటికుంట రాము, చెరుకూరి శ్రీధర్, నంబూరి రామచంద్రరాజు, చిట్రోజు తాతాజీ, మిడత పెంటయ్య, అన్నంరెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం మిన్న జర్నలిస్ట్ మణి

ఉండి. మార్చి8. ప్రభాతవార్త :అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అనే సదుద్దేశంతో ఆకలిగా ఉన్న వారి ఆకలి తీర్చాలని తపనతో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉండి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జర్నలిస్ట్ మణికంఠ ఉండి నియోజకవర్గంలో దేవాలయాలు, మసీదుల దగ్గర, రైల్వే స్టేషన్ లో, బిక్షాటన చేసేవారికి వృద్ధులకు, వికలాంగులకు, ఆహార పొట్లాలు శు క్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని కోరారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం మానవసేవే మాధవ సేవగా భావించి ముందుకు సాగుతానన్నారు. ఎందరో పేదలు ఆకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమకున్న దానిలో



ఇతరులకు ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇలానే ప్రతి శివరాత్రికి, వారి జన్మదినానికి ఆహార పొట్లాలు మరియు పలు సేవా కార్యక్రమాలు చేస్తానని వారు తెలిపారు.



లక్ష్మేశ్వరం శివాలయం వద్ద రథోత్సవాన్ని పల్లకి ఉత్సవాన్ని గుమ్మడి కాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. ప్రభాతావార్త నర్సాపురం

# మున్సిపల్ కమిషనర్‌గా నరేంద్రకుమార్ ?



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్‌గా ఎన్.నరేంద్రకుమార్ అయినా జాయినవుతారా ? అని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జంగారెడ్డిగూడెం కమిషనర్‌గా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఎన్.నరేంద్రకుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జంగారెడ్డిగూడెం కమిషనర్‌గా ఉన్న పి.భవానీప్రసాద్‌ను గత నెలలో బదిలీ చేశారు. ఆయన స్థానంలో శ్రీకాళహస్తి కమిషనర్ ఎం.రమేష్‌బాబును నియమించారు. అయితే, రమేష్‌బాబు గత పది రోజులు నుంచి ఇక్కడ విధుల్లో చేరలేదు. ఈయన అభ్యర్థన మేరకు చిత్తూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఊడా) సెక్రటరీగా బదిలీ చేశారు. జంగారెడ్డిగూడెంలోని మున్సిపాల్టీలోనూ, పార్టీలోనూ రాజకీయ వర్గ విభేదాలు తారా స్థాయిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పూర్వపు కమిషనర్ భవానీప్రసాద్‌ను బదిలీ చేయించారు. వారి స్థానే శ్రీకాళహస్తి కమిషనర్ రమేష్‌బాబును నియమించారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో అధికార పార్టీలో రాజకీయ విభేదాలు తారా స్థాయిలో ఉండటంతో రమేష్‌బాబు జాయిన్ అవ్వకుండా మరో ప్రాంతానికి బదిలీ చేయించుకున్నారన్న సమాచారం ప్రభాతవార్తకు తెలిసింది. కొత్తగా నెల్లూరు నుంచి బచ్చే అధికారి నరేంద్రకుమార్ అయినా ఇక్కడ విధుల్లో చేరతారా ? అనే మీమాంస ప్రజల్లో బలీయంగా నాటుకుంది. ఇక్కడి నుంచి బదిలీ అయిన కమిషనర్ భవానీప్రసాద్ పురపాలక సంఘ కార్యాలయానికి రాకుండా విధుల్లో కొనసాగుతున్నారని తెలిసింది. ఈయన బయట జరిగే మున్సిపల్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం మున్సిపల్ కమిషనర్ ఎవరూ ఇక్కడ జాయిన్ కాకపోతే జిల్లాలో గాని, ఇతర జిల్లాలోని మున్సిపల్ కమిషనర్ స్థాయి అధికారి ఇన్‌ఛార్జీగా పూర్తి బాధ్యతలతో నియమిస్తే ప్రజల సమస్యలు తీర్చడానికి పరిపాలనా వ్యవహారాలు సక్రమంగా జరిగే అవకాశాలు ఉంటాయని ప్రజలు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా తిరిగి కమిషనర్‌గా భవానీప్రసాద్‌నే రాష్ట్ర పురపాలక శాఖ వారు నియమించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత చిరునామా: శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి : వీర వెంకట హనుమంతరావు, డి.నెం.1-129, దొరసానిపాడు గ్రామం, ద్వారకా తిరుమల మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534426. ఆస్తి చిరునామా: శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి : వీర వెంకట హనుమంతరావు, ఎఫ్.నెం.303, ఎ-బ్లాక్, శ్రీ సన్నిధి అపార్ట్‌మెంట్స్, కుంకులమ్మ గుడి ఏరియా దగ్గర, కొమ్ముగూడెం గ్రామం, ద్వారకా తిరుమల మండలం - 534426.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.09-05-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.09-05-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.20,50,483/- (అక్షరాల ఇరవై లక్షల యాభై వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.19.07.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.20-07-2022న (ఈనాడు : పోలవరం జోన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.09-05-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రీ, ద్వారకా తిరుమల మండలం, ద్వారకా తిరుమల గ్రామ పంచాయితీ, కొమ్ముగూడెం గ్రామ ఆర్.ఎస్.నెం.118/1 లోని 17093.08 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 9560 చ॥గ॥ల విస్తీర్ణం గల ఆస్తి శ్రీ సీమకుర్తి రాజా, తండ్రి: వీర వెంకట హనుమంతరావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : అమ్మ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ యొక్క స్థలం, దక్షిణం : మొగతడకల శ్రీనివాసరావు గారి స్థలం, పడమర : మాటూరి రంగనాథ్ గారి స్థలం, ఉత్తరం : అమ్మ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వారు దారి కోసం వదిలిన స్థలం.

తేది: 07-03-2024 ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఓటు మన ఆయుధం



.లింగపాలెం ప్రభాతవార్త మార్చి 8... లింగపాలెం మండలం ములగలంపాడు రంగాపురం సెంటర్లు సత్య శ్రీ కళ్యాణ మండపంలో...ఓటు మన ఆయుధం... .. మాల మహాసేన జాతీయ అధ్యక్షులు ఆలగ రవికుమార్ ఎస్సీ ఎస్టీ బీసీ ఆత్మీయ సమావేశం నందు జరిగింది ముఖ్య అతిథిగా మాల మహాసేన జాతీయ అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు చింతలపూడి నియోజకవర్గం ఎం ఎల్ ఏ ఇండిపెండెంట్ అభ్యర్థి సరిపెల్లి పెద్ది రాజు అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా ఆలగ రవికుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఓటే మన ఆయుధమని ఆయన అన్నారు. ఒక్క ఓటు ద్వారా ఏం జరుగుతుంది అని అనుకోవద్దని ఓటు మన ఆత్మ అభిమానమని దాని అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని ఆయన అన్నారు. 1983 సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిని గెలిపించినటువంటి ఘనత చింతలపూడి నియోజకవర్గంలో ఉందని అదే తరహాలో ఈసారి నిస్వార్థపరుడైన సరిపల్లి పెద్దిరాజు ని అఖండ విజయంతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సరిపల్లి పెద్దిరాజు గారు మాట్లాడుతూ మీరు ధైర్యాన్ని నింపడం కోసం స్వతంత్ర అభ్యర్థుగా బరిలో ఉన్నానని నన్ను చూసి భావితరాల ప్రజలు జడ్పిటిసిగా ఎంపీపీగా ఎంపిటీసీగా గ్రామ సర్పంచులు గా వార్డు మెంబర్లుగా ఎమ్మెల్యేలు అభ్యర్థులు నిలబడాలని కోరారు .నన్ను గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తాను అని ఆయన అన్నారు భారీ ఎత్తున మహిళలు పెద్దలు పాల్గొన్నారు. వక్తలు సరిపల్లి పెద్ద రాజు గారిని ప్రశంసించారు ఇప్పుడు ఉన్నటువంటి అభ్యర్థులు పెట్టుబడుదరులని వారు గెలిస్తే మనకి ఏమి ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు. మీలో ఒకడిని నిరుపేదను అంబేద్కర్ ఆశయాలు కలిగిన వారని సరిపల్లి పెద్దిరాజు గోడ పోస్టర్ను విడుదల చేశారు.అఖండ మెజారిటీతో గెలిపించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పాక వెంకటేశ్వరావు, కొప్పాక సత్యనారాయణ, బంటు వెంకటేశ్వరావు, సాతునూరి రామారావు, గూడపాటి రవి , పంతగాని సిద్దు, గురజాల శోభన్ బాబు, తేర చిట్టిబాబు మాల మహాసేన కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మానవసేవే -మాధవసేవ..... బొప్పన రాధమ్మ...

లింగపాలెం ప్రభాతవార్త మార్చ్ 8.: ఉభయ రాష్ట్ర మహిళలందరికీ కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలుబొప్పన రాధమ్మ 150వ సైకిల్ ను అందజేసిన బొప్పన రాధ మానవతా మూర్తి, కనిపించే దైవం,పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మరో మధర్ థెరిస్సా,హైదరాబాదు నివాసి బొప్పన రాధ కూడా వెనుకాడదని నిరూపించిన మహోన్నతమైన మనసు చెప్పిందో దానిద్వారా ఉభయ రాష్ట్రాల్లో కూడా ప్రయాణం ఈరోజు ప్రపంచ మహిళా దినోత్సవ లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో పట్నాల ఆర్థిక సహాయంతో ట్రై సైకిల్ అందజేయడం ఇటు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ప్రతి కుటుంబానికి వికలాంగులకు,శారీరక వికలాంగులకు,ఒంటరి నేనున్నానంటూ భరోసా కల్పించే గొప్ప మనసున్న ఎవరి దగ్గర కూడా డొనేషన్స్ తీసుకోకుండా సారీస్ కూడబెట్టుకుంటూ ఆపదలో ఉండే వారికి మనసున్న మాతృమూర్తి బొప్పన రాధ,ఇలా ఒంటరి మహిళలకు కుట్టు మిషన్లు,అభాగ్యులకు వస్తువులు పంపిణీ కొండజాతి ప్రాంత వాసులకు అనేక



మనస్ఫూర్తిగా అనుకునే సంకల్పం ఏది మాతృమూర్తి బొప్పన రాధ, ఏదైతే తన ఒకటవ సైకిల్ తో మొదలైన రాధ గారి సందర్భంగా 150వ సైకిల్ ని ఈరోజు కనకారావు అనే వికలాంగునికి రాధ గారి జరిగింది,రాధ గారి సేవలు అటు తెలంగాణ నేనున్నాను అండగా అంటూ మానసిక మహిళలకు అమ్మ అనే పిలిచే ప్రతి వ్యక్తికి వ్యక్తి బొప్పన రాధ,ఇలాగే అంచెలంచెలుగా ఆన్లైన్ బిజినెస్ ద్వారా వచ్చే ప్రతి రూపాయిని నేనున్నానంటూ భరోసా కల్పించే గొప్ప చెప్పుకుంటూ పోతే ఎన్నో కార్యక్రమాలు ఆసరాగా దుస్తులు పంపిణీ,నిత్యవసర సహాయ సహకారాలు అందిస్తూ కొవ్వొత్తుల తయారీ వంటి పలు చేవృత్తులను కూడా ప్రజల ద్వారా చేయించి వాళ్ళ జీవనోపాధికి నిరంతరం తపనపడే ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఉభయ రాష్ట్రాలలో కేవలం బోప్పన రాధా గారని చెప్పవచ్చు ఇలాగే ఈ రాధ గారు చేస్తున్న మహాత్కరమైన కార్యాలు ఇంకా అనేకమందికి అనేక కుటుంబాలకు అండగా నిలవాలని రాధ గారికి ఆయుష్,ఆరోగ్యాన్ని అష్టైశ్వర్యాలను ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం..

## బాధిత కుటుంబాల వారికి పౌష్టికాహార కిట్లు అందజేత

భీమవరం టౌన్ మార్చి 8 ప్రభాతవార్త : స్వేచ్ఛ మహిళా సంఘం ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధిత కుటుంబాల వారికి పౌష్టికాహార కిట్లు అందించే కార్యక్రమం భీమవరంలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని దాతల సహాయ సహకారాలతో సమాజంలో పేదరికం, వెనుకబాటు తనంగా ఉన్న వారికి అండగా ఉంటూ వారికి చేయూతనిస్తున్న స్వేచ్ఛ మహిళా సంఘం సభ్యులను అభినందించారు. సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ దుంగా వెంకటరమణ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు దుంగా వకుల్ సౌజన్యంతో 20 మంది హెచ్ఐవి బాధిత కుటుంబాల వారికి పౌష్టికాహారం బియ్యం, పప్పు దినుసులు, బెల్లం, పంచదార, పండ్లు కిట్లుగా అందించారని అన్నారు. కార్యక్రమంలో



స్వేచ్ఛ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎం ధర్మావతి, సభ్యులు వై గౌరీ, డి పద్మ, వై లక్ష్మి, ఏ రమణమ్మ, సి హెచ్ స్వాతి, కె విజయలక్ష్మి, పి నాగమణి, కృప, కే సింహాచలం, పార్వతి పాల్గొన్నారు.

# కిటకిటలాడిన శివాలయాలు

కామవరపుకోట, మార్చి 8, ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు శివనామ స్మరణంతో కిటకిటలాడాయి. కామవరపుకోటలోని శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి, తాడిచెర్ల లోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, తడికలపూడి లోని శ్రీ పార్వతి గంగేశ్వర స్వామి వారి ఆలయాలకు తెల్లవారు జాము నుండే భక్తులు బారులు తీరారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కామవరపుకోటలోని శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారిని ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు, భాగ్యలక్ష్మి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో త్రినాధ రావుకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రినాధ రావు దంపతులను వీరభద్ర స్వామి వారి ఆలయ చైర్మన్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి,



జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు శ్రీధర్, వంకదార ఉదయ్ కుమార్, మేడూరి రంగబాబు, అర్చకులు మేడూరి సత్యంబాబు, మేడూరి శర్మ, సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

# జి ఆర్ ఎల్ కాలేజీ లో ఫార్మసీ డే

భీమవరం మార్చి 8 ప్రభాతవార్త : స్థానిక ది భీమవరం ఎడ్యుకేషనల్ సొసైటీ " ఆధ్వర్యంలోని కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ " కళాశాలలో మార్చి 7 వ తేదీ ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ జన్మదిన%శీ% సందర్భంగా నేషనల్ ఫార్మసిస్ట్ ఎడ్యుకేషనల్ డే గా జరుపుకోవటం జరిగింది . ఈ సందర్భంగా కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ అధ్యక్షులైన జాకోబ్ ఇస్సాక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లోడైరెక్టర్. డా . కె. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా. డి. రాఘవ ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ గురించి మాట్లాడుతూ ఆయన చేసిన కృషి, ఆయన సాధించిన ఖ్యాతి గురించి వివరించి విద్యార్థిని విద్యార్థులకి ఆయన తరుపున విద్యా పాటవాలను విద్యార్థులు జీవితంలో అత్యున్నత స్థానానికి వెళ్ళటానికి ఎలా కృషి చెయ్యాలి అనే విషయం గురించి విశ్లేశించారు. ప్రొఫెసర్ ఎమ్. ఎల్. షారోఫ్ ఫార్మశీ విద్యా విధానంలో తీసుకొచ్చిన కొత్త విధి విధానాలను వాటి గురించి క్లుప్తంగా వివరించారు. ఫార్మా విద్యకు ప్రస్తుత కాలం లో అత్యున్నత స్థానం ఉన్నదని మంచి మార్గంలో ప్రతీ విద్యార్థి కృషిచేస్తే




అత్యున్నత స్థానాన్ని చేరుకుంటారు అని డైరెక్టర్. డా . కె. నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్. డా. డి. రాఘవ మాట్లాడుతూ వారి వ్యక్తిగత భావాలని వారి వెల్లడించారు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి . కె . నిర్మల మరియు %చీూ% అధ్యక్షులైన జాకోబ్ ఇస్సాక్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నరసింహరాజు.

ఉండి. మార్చి8. ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉండి లో పలు అభివృద్ధి పనులకు వైఎస్ఆర్సిపి ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ ఉండి జంగాల కాలనీలో మండల పరిషత్ నిధులు, పంచాయితీ నిధులు, సుమారు తొమ్మిది లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ ,మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి కుటుంబం జగన్ పాలనలో లబ్ధి పొందిందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ ,ఉపసర్పంచ్ గో ట్టుముక్కల కళ్యాణ వర్మ, ఎంపీపీ ఇందుకురి శ్రీహరి నారాయణరాజు, సిపిఐ ఏరియా కార్యదర్శి



కలిశెట్టి వెంకట్రావు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రామకోటయ్య ప్రత్యేక పూజలు

**- శివుడే అందరికీ అధిపతి - శివుడిని స్మరిస్తే జన్మ ధన్యం**



చాట్రాయి, మార్చి8, ప్రభాతవార్త : నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య చాట్రాయిలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించే స్వామివారికి ఇష్టమైన పూలతో పూజలు గావించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడే అన్ని దేవుళ్లకు అధిపతి అని ఆయనను నిత్యం స్మరిస్తే జన్మ ధన్యమవుతుందని చెప్పారు. శివరాత్రి పర్వదినాన పురాతన చరిత్ర కలిగిన చాట్రాయి శివాలయంలో పూజలు నిర్వహించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. తన స్వంత గ్రామంలో మహిమ గల పరమశివుడు వెలసి ఉండటం చాట్రాయి గ్రామానికి కాకుండా చుట్టుపక్కల అన్ని గ్రామాలకు శుభం జరుగుతుంది అనే విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను దుశ్శాలవాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోళ్ళ మోహనరావు, గోళ్ళ గురునాధరావు, వీసం నరసింహారావు, చిట్టిబాబు, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక వసతి గృహ విద్యార్థులకు సహాయం .



అత్తిలి – మార్చి 8( ప్రభాత వార్త ):ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సాధారణ బీమా పెన్షనర్ల సంఘం మహిళా విభాగం వారు తణుకు పాతవూరులో గల బాలికల సంక్షేమ వసతిగృహంలో గల 130 మంది బాలికలను కలిసి అభినందించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పినిశెట్టి సత్యవతి నాయకత్వంలో సాధారణ బీమా పెన్షనర్లు ఏ.ఎస్.వి. శేషుబాబు, టి. రాఘవేంద్రరావు, డి. సీతారామయ్య, ఉద్యోగులు దివ్య నాళం, కుమారి హారిక, కనకదుర్గ హాజరై ప్రసంగాలు చేశారు. బాలికలకు పరిశుద్ధమైన త్రాగునీటి అవసరం తీర్చేందుకు ఆర్.ఓ. వాటర్ ఫిల్టర్ సిస్టంను బహూకరించారు. ఇదే సందర్భంగా హాజర్కైన ఏ.ఎస్.వి. శేషుబాబు సతీమణి, సామాజిక కార్యకర్త జ్యోతి, కార్యకర్తలు ఆశాజ్యోతి, చందూలతో కలసి వసతి గృహ బాలికలకు అవసరమైన దుప్పట్లు, శానిటరీ నేప్కిన్లు పంపిణీ చేశారు. తణుకు మునిసిపల్ కార్పొరేషన్ సంక్షేమ కార్యదర్శి సురేష్, వసతిగృహం వార్డెన్ మేరీ కమల రత్నం లు హాస్టల్ బాలికల అవసరాలను గుర్తించి సహకారాన్ని అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### సోమేశ్వరస్వామిని దర్శించిన శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు



భీమవరం మార్చి 8 ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం భీమవరం గునుపూడి లోని శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవాలయం లో శాసన మండలి చైర్మన్ శ్రీ కొయ్యే మోషేను రాజు,ఆయన కుమారుడు కొయ్యే సుందర్ రాజు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

## శివయ్య ను దర్శించుకున్న ఫణిబాబు



చాట్రాయి, మార్చి8, ప్రభాతవార్త చాట్రాయి గ్రామంలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామిని నూజివీడు నియోజకవర్గ జనసేన ఇంచార్జి బర్మా ఫణిబాబు దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు. శివుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నట్లు నాయనా వివరించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చాట్రాయి మండల ఉపాధ్యక్షుడు తుమ్మల జగన్, కార్యదర్శి చౌటుపల్లి రాంబాబు, కార్యదర్శి కొప్పుల అంజన్ రావు, నవిరి. దుర్గాప్రసాద్, శ్రీరాములు సత్యనారాయణ,తుమ్మల తిరుపతిరావు, నవరం రామారావు గారు,వెల్లంకి. శ్రీమన్నారాయణ రావు,అంబటి చంద్ర,కొల్ల శ్రీకాంత్, మారీస్ రావు, మణికంఠ,ఆదిమూలం సాయి , ఆదిమూలం లవ్ కుమార్, గొల్లపల్లి దినేష్, టిడిపి మండల కార్యదర్శి కంచర్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

### మండపాక ఆలయాల పాలకవర్గాలు .

అత్తిలి – మార్చి 8( ప్రభాత వార్త ):తణుకు మండలం మండపాక గ్రామంలో గ్రామ దేవత యల్లారమ్మ వారి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు. .చైర్మన్ గా పెండ్యాల మణికంఠ ,మరో ఆరుగురు సభ్యులు ట్రస్టీ లు గా ప్రమాణ స్వీకారం చేశారు. కేశవ స్వామి వారి దేవస్థానానికి చైర్మన్ గా సబ్బరపు రామారావు , మరో ఆరుగురు సభ్యులు ట్రస్టీ లు గా కార్యనిర్వహణ అధికారి ఎం. వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేయించారు . వైఎస్ఆర్సిపి తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు , సొసైటీ అధ్యక్షురాలు విజయ మూర్తి , ఎంపీటీసీ కాళ్ళ సన్యాసిరావు , ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగం ఆనంద్ కుమార్ , మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి , ఇతర గ్రామ పెద్దలు, నాయకులు కొత్త పాలక వర్గాలను అభినందించారు.

## వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేయాలి

పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త: వాలంటీర్లు మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆచంట నియోజకవర్గ వాలంటీర్ల కన్వీనర్ కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం పెనుగొండ, సిద్ధాంతం, పెనుమంట్ర మండలం మార్టేరు, వెలగలేరు, నెగ్గిపూడి సచివాలయ వాలంటీర్లతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల వైసీపీ పాలనలో వాలంటీర్స్ వారియర్స్ పని చేసారన్నారు. ప్రభుత్వ పథకాలు అందచేస్తూ, ప్రజలకు మరింత చేరువయ్యారని చెప్పారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో వాలంటీర్ల పాత్ర ప్రశంసనీయం అని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో పవన్ కుమార్, తానేటి మల్లి, అక్కిశెట్టి చంటి, సుంకర నాగబాబు, వెలగల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, సచివాలయం కన్వీనర్ ప్రసాద్ సర్పంచ్ లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన సవక్షేత్రాలు

నిడదవోలు మార్చి 8 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం పరిసర గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిట లాడాయి. పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి శ్రీ గోలింగేశ్వర స్వామి ఆలయంలోనూ సోమేశ్వర స్వామి వారి ఆలయంలోనూ తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు .శైవ క్షేత్రాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో స్థానిక పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ట్రాఫిక్ నియంత్రిస్తూ తగు ఏర్పాట్లు నిర్వహించారు.




## మహిళా దినోత్సవం సందర్భంగా పలువురికి సత్కారం

నూజివీడు, మార్చి8, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని నూజివీడు బ్రాహ్మణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పలువురు మహిళలకు సన్మానం చేశారు. వివిధ రంగాలలో ప్రావీణ్యం సంపాదించిన మహిళలను గుర్తించి వారికి సత్కారం చేశారు. నూజివీడు భారతీయ స్టేట్ బ్యాంకులో పని చేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన బొడ్డపాటి సంధ్యను మరియు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు శివరాజు వసుంధరదేవిని మహిళలు సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని చెప్పారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను నిరుపేదలకు నిరక్షరాస్యులకు తెలియచెప్పి వారు నువ్వు చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. మహిళా చైతన్యంతోనే ఈ దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఇప్పటికే నిరక్షరాస్యులుగా ఉంటున్నారని అందరూ అక్షరాస్యులు అయితే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా మారే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమైక్య సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## శివనామ స్మరణతో మారుమ్రోగిన కట్కూరు శివాలయం

వేలేరుపాడు, మార్చి-08, ప్రభాతవార్త: మండలంలోని కట్కూరు గ్రామ సమీపంలోని గోదావరి నది తీరం వేంచేసియున్న స్వయంభు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఉమా రామలింగేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి కావడంతో ఆలయం అంతా భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగింది. స్వామిని దర్శించుకోవడానికి ఆలయం వద్ద క్యూ లైన్లో భక్తులు బారులు తీరారు. గోదావరి నది అవతలి ఒడ్డు గ్రామాల నుండి ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వీలుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లాంచీలను ఏర్పాటు



చేసి భక్తులను ఆలయ అధికారులు తరలించారు. గోదావరి నదికి పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ అల్పాహారం, అన్నదానం ఏర్పాటు చేసింది. భక్తులు ఇబ్బంది పడకుండా వాహనాల పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించినందుకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ధర్మ పోరాట యాత్ర చేస్తున్న టిడిపి నేత కొడాలి వినోద్

కైకలూరు మార్చి 8 ( ప్రభాతవార్త) తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి వినోద్ శుక్రవారం దర్మ పోరాట యాత్ర ప్రారంభించారు.మండలంలోని కానుకొల్లు చెక్ పోస్ట్ వద్ద మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకి సన్మానం చేసి కేక్ కట్ చేసి అనంతరం డా.బీ.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జవన్ రావు విగ్రహాల కు పూల మాల వేసి నివాళి అర్పించి పాదయాత్ర ప్రారంభించారు.ఈ ధర్మ పోరాట పాద యాత్ర కానుకొల్లు, చింతలపూడి, పసలపూడి, పుట్ల చెరువు ,గున్ననపూడి, సాహెబ్ గొల్లగూడెం వరకు చేరుకొని గ్రామ శివారులో భోజనం చేసిన విశ్రాంతి తీసుకున్నారు.ఈ పాదయాత్ర లో వినోద్ ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను



తెలుసుకుంటూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజధాని లేని రాష్ట్రం మనదే - ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కామినేని

మండవల్లి మార్చి 8 (ప్రభాతవార్త) దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం మనదే అని మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండవల్లి మండలం ఆనందపురం గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి డా..కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు,పెత్తందారులకు యుద్ధం అని సీ.ఎం జగన్ మోహన్ రెడ్డి అంటున్నారని, దేశంలోని రాజకీయ నాయకుల్లో ఆయన కంటే డబ్బున్న వారు లేరన్నారు.వైసిపి ప్రభుత్వానికి ప్రజలు కట్టే టాక్స్ సరిపోక జే – టాక్స్ కట్టాల్సి వస్తుందని మండిపడ్డారు.రాజధాని లేని రాష్ట్రం మనదే అని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడంతో రైతులు నష్టోతున్నారని పేర్కొన్నారు.గత 4 సంవత్సరాలుగా కొల్లేరు అభివృధి చేయకపోవడం వల్ల అయా గ్రామాల ప్రజలు



జీవనాధరం పోయిందని, నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో అరాచకాలు పెరిపోతున్నాయన్నారు.సామాజిక న్యాయం పేరుతో బలహీన వర్గాలకు తీవ్ర నష్టం కలుగుతోందని, ఈ దుర్మార్గపు పాలన పోవడంలో ప్రజల కీలక పాత్ర ఉండాలని అందరూ కలిసికట్టు గా ఈ అరాచక పాలన మీద పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో మిత్రపక్షాల నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ ఎత్తున హాజరైయ్యారు.

## జనసేన-తెలుగుదేశం కూటమి జెండాను ఎగురువేస్తాం

కైకలూరు మార్చి 8 (ప్రభాతవార్త) : ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం నాయకులు గోరుముచ్చు గోపాల్ యాదవ్ మహాశివరాత్రి సందర్భంగా కలిదిండి పాతాళ భోగేశ్వర స్వామి వారి దర్శన అనంతరం కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బివి రావుని కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీవీ రావు మాట్లాడుతూ గోరుముచ్చు గోపాల్ యాదవ్ సిద్ధాంతాలు ఆశయాలు చాలా గొప్పవని , విద్యావంతులు వెనుకబడిన వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి వెళ్లిన గోపాల్ యాదవ్ లాంటి వారు రాజకీయాలలోకి రావడం చాలా గొప్ప విషయమని ఆయన ఆశయాలు తన ఆశయాలు ఒకే విధంగా ఉన్నాయని ఇద్దరూ కలిసి పనిచేసి కైకలూరు అసెంబ్లీ నియోజవర్గంలో,ఏలూరు పార్లమెంట్ లో జనసేన తెలుగుదేశం కూటమి జెండా ఎగురువేస్తామని స్పష్టం చేశారు. గోరుముచ్చు గోపాల్ యాదవ్ మాట్లాడుతూ బీవీ రావుకి తనకి





ఒకే విధమైన ఆశయాలు సిద్ధాంతాలు ఉన్నవని మా ఇరువురి ఆలోచన విధానం కలిసిందని ఈ రోజున కైకలూరు జనసేన పార్టీ కార్యాలయంలో బివి రావుతో రాబోవు ఎన్నికల ప్రణాళికను గురించి చర్చించామని కచ్చితంగా రాష్ట్రంలో మరియు కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఏలూరు పార్లమెంట్ లో జనసేన తెలుగుదేశం కూటమి జెండాను ఎగిరివేస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ముదినేపల్లి జనసేన గౌరవాధ్యక్షులు పోకల కృష్ణ, నియోజవర్గ సీనియర్ నాయకులు కోట విప్లవ ప్రసాద్, నర్రా ప్రభు, నాగదేసి గణేష్ బాబు, తణుకుల రవితేజ, తెలుగుదేశం బీసీ కార్యదర్శి తలారి రాజేష్ మరియు జనసేన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం వైసీపీ ప్రభుత్వ లక్ష్యం



గణపవరం ప్రభాతవార్త మార్చి 8: గణపవరం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) ప్రారంభించారు .గణపవరం మండలం, ఎస్ కొందెపాడు గ్రామంలో సిజిఎఫ్ నిధులతో 84 లక్షలు అంచనా వ్యయంతో లక్ష్మీనేశ్వర స్వామి వారి ఆలయం శంకుస్థాపన, గణపవరం మండలం, అప్పన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో మల్లపురాజ పేట గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులతో 54 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన పంప్ హౌస్ మరియు పైప్ లైన్ ఉ గణపవరం గ్రామంలో బాలుర హై స్కూల్ వద్ద 25 లక్షలు అంచనా వ్యయంతో నిర్మిస్తున్న పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన చేశారు. బాలుర హై స్కూల్ వద్ద గణపవరం గ్రామంలో 10 లక్షలు అంచనా వ్యయంతో నిర్మిస్తున్న మంచి నీటి చెరువుకు సంబంధించి ప్రహరీ గోడ శంకుస్థాపన. గణపవరం కులంబిపేటలో 5 లక్షలు అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. గణపవరం సచివాలయం-3 పరిధిలో 23.94 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎంపిపి దండు వెంకటరామరాజ అర్ధవరం రాము గణపవరం వైసిపి మండల కన్వీనర్ దండు రాము రాష్ట్ర సూర్య బలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి గణపవరం సర్పంచ్ మూర అలంకారం భాస్కరరావు ఎంపీటీసీలు పంచాయతీ వార్డు సభ్యులు గణపవరం పంచాయతీ కార్యదర్శి డి శివరాం ప్రసాద్ అధికారులు పాల్గొన్నారు

## టిడిపి, జనసేన అధికారంలోకి రాగానే ఇంటింటికి తాగునీరు: ఎమ్మెల్యే నిమ్మల



పోడూరు, మార్చి-08, ప్రభాతవార్త: రాబోయే టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తానని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు శుక్రవారం భరోసా ఇచ్చారు. శుక్రవారం మన పాలకొల్లు-మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా పోడూరు మండలం పెనుమదం గ్రామ చిట్టితగుంటలో ఇంటింటి ప్రచారం చేశారు. అధికారంలోకి రాబోయే టీడీపీ జనసేన కూటమి ప్రభుత్వంలో అమలు జరిగే పథకాలను వివరిస్తూ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటూ పనిచేసే నన్ను గెలిపించాలంటూ ఓటర్ల ను అభ్యర్థించారు. ఆ ప్రాంతవాసులు తాగునీటి సమస్య ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని గ్రామాలన్నిటికీ కలిపి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.69 కోట్లు నిధులు మంజూరయ్యాయని అన్నారు, దురదృష్టంశాత్తు ప్రభుత్వం మారడంతో ఈ పనులు నోచుకోలేదన్నారు. మరో రెండు నెలల్లో అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన ప్రభుత్వంలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జగన్ అనే దుష్టపాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.

# 24 మంది మహిళా డాక్టర్లు, సిస్టర్ లకు సత్కారం - ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



భీమవరం టౌన్ మార్చి 8 ప్రభాతవార్త : మహిళలు కార్య సాధకులని, మహిళ చైతన్యం ఉన్న ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని సెయింట్ మేరీస్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ అనిత అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్ ఆసుపత్రి అవరణలో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. దీనిని పురస్కరించుకుని 24 మంది మహిళా డాక్టర్లు, సిస్టర్ లను ఘనంగా సత్కారించారు. అనితా మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. వైద్యులు డాక్టర్ ష్లేవి, డాక్టర్ రిను, సిస్టర్ అర్మదా, సిస్టర్ అమల మాట్లాడుతూ మహిళలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తూ ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున మహిళల త్యాగాలు, విజయాలను గుర్తించేందుకు మిగతా మహిళలకు మంచి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. అనంతరం విశిష్ట సేవలు అందిస్తున్న 24 మంది మహిళా డాక్టర్లు, సిస్టర్ లను సత్కారించారు. కార్యక్రమంలో డిఎన్నార్ లా కళాశాల అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, సీతారాం ప్రసాద్, ఎస్ కే చాన్ భాషా తదితరులు పాల్గొన్నారు.


## వివేకానంద స్కూల్ నందు మహిళా దినోత్సవ సత్కారాలు



పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త:: మండలంలోని మార్టేరు వివేకనంద పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రకాల సేవలు అందిస్తున్న అంగనవాడి టీచర్ వెలగల భాగ్యలక్ష్మి, స్కూల్ టీచర్స్ కర్రి సుశీల, చదువుల కృష్ణకుమారి, వీరవెల్లి భ్రమరాంబ తదితరులకు సన్మానం చేశారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ జి రామారెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీ పాత్ర చాలా ముఖ్యమైనదని అందరూ మహిళలను గౌరవించాలని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాలలోనూ సమానత్వం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో చిర్లా సుజాత, వెలగల బాలమాణిక్యం, పుట్టింటి విమల, బెజవాడ తులసి, విస్సాప్రగడ సత్యహరి, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు. విద్యార్థినులచే తయారుచేసిన అనేక రకాల సైన్స్ ప్రాజెక్టఎగ్జిబిషన్ ఎస్ వి జి హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చిర్ల చిన సూర్యనారాయణ రెడ్డి విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్ చూసి వారిని అభినందించారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు....

### పార్వతీ సమేత భోగేశ్వర స్వామి నీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శివరామరాజు..





ఉండి. మార్చి 8.ప్రభాతవార్త: మహాశివరాత్రి పురస్కరించుకొని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి భక్తులు శివాలయాలకు క్యూ కట్టారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీప, దూప నైవేద్యాలు తో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి సౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు చలువ పందిరిల్లు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని ఉండి, పాముల పర్రు, కలిసి పూడి, కోలమూరు, మహాదేవపట్నం, ఎండగండి, ఉనుదురు, పాందువ, పెదపులేరు, వాంద్రం, ఎన్ ఆర్ పి అగ్రహారం, కలిగొట్ల, ఆరేడు, చిలుకూరు, అత్తమూరు, గ్రామాల్లోని శివాలయాలు ఉదయం నుంచి భక్తులతో కటకటలాడాయి. మండల కేంద్రమైన ఉండి లో పార్వతీ సమేత భోగేశ్వర స్వామిని మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శివరామరాజుకు సాదర స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థప్రసాదాలు శివరామరాజు అందించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు దేవదేవుడు ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటల తో, సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. తాను 10 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదము లో నడపనని తెలిపారు. ప్రజల ఆశీస్సులు తనకు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు ఆకాంక్షల మేరకు ముందుకు సాగుతానని తెలిపారు.

## మహిళలు అన్నిరంగాలలును ముందున్నారు :జిల్లా న్యాయమూర్తి శ్రీ సత్యాదేవి



భీమవరం మార్చి 8 ప్రభాతవార్త ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక 3వ అధనపు జిల్లా కోర్ట్ హాల్ నందు భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. శ్రీ సత్యా దేవి పాల్గొని ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని, స్త్రీ తనకున్న బాధ్యతలను హక్కులను సక్రమంగా ఉపయోగించుకుంటూ, సమాజంలో, కుటుంబంలో ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలి. సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. దేశ సంస్కృతిని , సాంప్రదాయాన్ని మర్చిపోకుండా, కోడలిగా, తల్లిగా, భార్యగా కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ తాము ఎంచుకున్న వృత్తిలో నైపుణ్యాన్ని కలిగి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. మహిళా న్యాయవాదులు న్యాయమూర్తి చే కేక్ కట్ చేయించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గం ఆధ్వర్యంలో న్యాయమూర్తి ని మహిళా న్యాయవాదులను మెమెంటో, పుష్పగుచ్చాల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బి. అప్పల స్వామి, ఎ. పవన్ కుమార్, జి. సురేష్ బాబు, డి. ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వెంకట రమణ మరియు కార్యవర్గ సభ్యులు, మహిళా న్యాయవాదుల ప్రతినిధి శ్రీమతి జి. ఉమా రాణి , న్యాయశాఖ మహిళా ఉద్యోగులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## పట్టిసం మహాశివరాత్రి వేడుకలలో లైవ్ శానిటేషన్ : డిపిఒ

### -లక్షలాది మంది భక్తులకు నేరుగా సేవలందించిన పారిశుధ్య కార్మికులు



ఏలూరు/పోలవరం, మార్చి 08, ప్రభాతవార్త : రాష్ట్రంలో పట్టిసం మహాశివరాత్రి వేడుకలకు చాలా ప్రత్యేకత ఉంది. శివరాత్రి పర్వదినాలలో మూడు రోజులు జరిగే పట్టిసం తిరనాళ్ళు తిలకించడానికి ప్రపంచం నలుమూలాల నుంచి లక్షలాది మంది భక్తులు శ్రీశ్రీశ్రీ వీరేశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి వస్తుంటారు. గోదావరి నది మధ్యలో దేవకూట పర్వతంపై స్వయంభుగా వెలిసిన వీరేశ్వరస్వామి పుణ్యక్షేత్రం చాలా పురాతనమైనది. ప్రకృతి సోయగాల నడుమ చుట్టూ పర్వతాలతో గోదావరినది మధ్య అత్యంత రమణీయంగా ఉన్న పట్టిసం ప్రాంతంలో లక్షలాది మంది భక్తుల సౌకర్యాలు, భద్రతను దృష్టిలో ఉంచుకొని శివరాత్రి వేడుకలు నిర్వహణ జిల్లా యంత్రాంగానికి కష్టమే. ముఖ్యంగా పట్టిసం వీరేశ్వరస్వామి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులను దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ చేయడం పంచాయతీ రాజ్ శాఖకు ఒక సవాల్ అని చెప్పచ్చు. అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ప్రణాళికతో ఈసారి శివరాత్రి ఏర్పాట్లలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ 'లైవ్ శానిటేషన్ కార్యక్రమాలకు' శ్రీకారం చుట్టారు. పట్టిసం మూడు రోజుల తిరనాళ్ళలో రాత్రిపగలు పారిశుధ్య నిర్వహణకు అందుబాటులో ఉండే విధంగా 350 మంది పారిశుధ్య కార్మికులను, 150 మంది పంచాయతీ రాజ్ సిబ్బందిని విధులకు ఉపయోగించారు. భక్తులతో రద్దీగా ఉన్న 10 పాయింట్స్ ముందస్తుగా గుర్తించి పారిశుధ్య కార్మికులను అదనంగా నియమించారు. మహిళా భక్తుల కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్స్, స్నానపు గదుల దగ్గిర మహిళా పారిశుధ్య కార్మికులను వినియోగించి నీటి సమస్య, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా చేసారు. భక్తులు నడిచే ఇసుక తిన్నెల మార్గంలో తిని త్రాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, పాలితిన్ కవర్లు, చెత్త కాగితాలు, ప్లేట్లు సత్వరమే శుభ్రపర్చేలా 'లైవ్ శానిటేషన్' కాన్సెప్ట్ పరిచయం చేసి ముందస్తుగా పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇచ్చారు. పట్టిసం వచ్చే భక్తులు పారిశుధ్య సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండాలని, అలాగే సమూహంగా ఉన్న భక్తులు పారిశుధ్య నిర్వహణ లోపం వలన వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రహించి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు ముందస్తు చర్యలు పటిష్టంగా చేపట్టామని డీపీఓ అన్నారు. లక్షలాది మంది భక్తులకు నేరుగా సేవలందించిన పారిశుధ్య కార్మికుల పనితీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. మూడు రోజుల నుంచి తాము పడిన కష్టానికి ప్రజల నుంచి ప్రశంసలు పొందడం సంతోషంగా ఉందని జంగారెడ్డిగూడెం, చింతలపూడి, పరింపూడి, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన పారిశుధ్య కార్మికులు అన్నారు. ఇదిలా ఉంటే కొన్ని గ్రామ పంచాయతీలలో ఏకరూప దుస్తులు, కాస్మోటిక్స్ ఇవ్వడం లేదని, సకాలంలో వేతనాలు కూడా రావట్లేదని డీపీఓ శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.

## ఘనంగా విష్ణు కాలేజీ ఫార్మసీ వార్షికోత్సవ వేడుకలు



భీమవరం టౌన్ మార్చి8 ప్రభాత వార్త :పద్మశ్రీ డాక్టర్ బీ వీ రాజు ఫౌండేషన్, వ శ్రీ విష్ణు ఫార్మసీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి అర్ కె వర్మ , చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ , ఇంపీరియల్ హాస్పిటల్స్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ డాక్టర్ బీ వీ రాజు ఫౌండేషన్ చైర్మన్ కే వీ విష్ణు రాజు జాయింట్ సెక్రటరీ శ్రీ సాయి సుమంత్ లు కార్యక్రమనికి హాజరయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ పి అర్ కె వర్మ మాట్లాడుతూ వైద్య రంగంలో ఫార్మాసిస్టుల సేవ చాలా ప్రముఖమైనది అని తెలిపారు. వైద్య రంగంలో ఫార్మకోజెనోమిక్స్ (ఫార్మాకాగేనామిక్స్ – టైలర్డ్ ప్రేసిషన్ మెడిసిన్), తెరణోస్టిక్స్ (తెరనోష్టిక్స్ ), ల్యాబ్ ఆన్ చిప్ (ల్యాబ్ ఆన్ చీప్ ), డిజిటల్ పిల్ (డిజిటల్ పిల్ ), వేర్అబుల్ సెన్సార్లు (వెయిరెబుల్ సెన్సర్స్ ), 3 డీ టాబ్లెట్ (3 డి టాబ్లెట్ ), రెజెనెరేటివ్ మెడిసిన్ (రిజనరేటివ్ మెడిసిన్ ) వంటి నూతన సాంకేతికతలు రానున్నాయని వీటి పరిశోధన , ఉత్పత్తి మరియు వినియోగంలో ఫార్మాసిస్టులు కీలక పాత్ర పోషించనున్నారు అని తెలిపారు. కే వీ విష్ణు రాజు మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు నూతన సాంకేతికతను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ నోవో నోర్డిస్క్ అను బహుళ జాతి సంస్థ (మల్టీ నేషనల్ కంపెనీ ) నూతనంగా ఆవిష్కరించిన రెండు ఔషధాల వల్ల డెన్మార్క్ దేశ స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ ) రెండు శాతం (2 %) పెరిగింది అని తెలిపారు. భారత దేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో సాంకేతిక నైపుణ్యానికి కొదువలేదని , ఫార్మాసిస్టులు నూతన ఆవిష్కరణల ద్వారా దేశ జాతీయ ఉత్పత్తి పెంపుదలకు కారణం కాగలరని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఎస్ నటరాజ్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు ఫార్మా రంగంలో విశేష అవకాశాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు కళాశాల అందించే సదుపాయాలతో అందుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాన్యువల్ రిపోర్ట్ ను సమర్పించారు. ఈ వార్షికోత్సవ సంబరాలలో భాగంగా చదువులలో మరియు ఆటల నందు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు షీల్డ్ అందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు , క్యాంపస్ లోని వివిధ కళాశాల ప్రిన్సిపాల్స్,అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు



పెనుమంట్ర, మార్చి-08, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నూలి విజయకుమార్ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలందరికీ రకరకాల ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హాజరైన సభ్యులలో వయసులో పెద్దవారైనా ఒక మహిళను సన్మానించడం జరిగింది. అనంతరం అల్పాహారం విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సెక్రటరీ మామిడి అరవింద్, కోశాధికారి గ్రంధి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మహాశివరాత్రి మహొత్సవ వేడుకలు

మొగల్తూరు మార్చి 8 ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా మొగల్తూరు మండలం పలు గ్రామాల్లో మొగల్తూరు శివాలయం చేరే పాలెం శివాలయం పేరుపాలెం శివాలయం కోమటి తిప్ప శివాలయాల్లో భక్తులు ఉదయం నుండి ఆలయ ఆవరణలో బార్లు తీరారు భక్తులు ముందుగా సుబ్రమణ్య స్వామికి పసుపు కుంకుమ గంధం తేనె నెయ్య విభూది పూలమాలతో అలంకరించి తమ వెంట తీసుకువచ్చిన నైవేద్యాన్ని సమర్పించి తమ మొక్కులు తీర్చుకొని వేడుకున్నారు పురాతన పార్వతి విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు నామ నామంతో శివాలయాలు మార్మోగాయి అలాగే వడియారు పేటలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో భక్తులు తాకిడి నెలకొంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆయా గ్రామాల్లో కమిటీ వారు తగిన ఏర్పాట్లు చేశారు

## పడమర విప్పర్రు లో బెస్ట్ ఆగ్రో లైఫ్ రైతు అవగాహన సదస్సు



తాడేపల్లిగూడెం,మార్చి8, ప్రభాతవార్త :బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఏజిఎం హర్షవర్ధనరెడ్డి, రీజనల్ సేల్స్ మేనేజర్ వర్మ , ఏఫ్ఎం ఎం.చిన్నరెడ్డి, టీ స్ ఎం.రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ నాణ్యత లో రారాజు అయిన ట్రై కాలర్ తెగుళ్ల మందు వాడి దిగుబడి పెంచుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్క రైతుకు తక్కువ ధరలో నాణ్యమైన పురుగుమందులు అందిస్తామని, రైతులు సరైన సమయం లో మందులు వాడి దిగుబడి పెంచుకోవాలని వారు సూచించారు. ఈ మందులు పర్యావరణనికి గాని, జంతువులకు గాని, పశు పక్షాదులకు హాని లేని మందులు అని తెలియ చేసారు. రైతులకు ఉచితంగా మందులు, మొక్కలు పంపిణి చేశారు. వరి లో వచ్చే తెగుళ్లు, పురుగులుకు వాడే మందులు అందజేశారు. బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ ఉత్పతులు ట్రై కాలర్, వార్డెన్, విస్తర, సిటిజెన్, ఎక్సమాన్, జోక్సిట్ వరి లో ఏ సమయంలో ఏ విధంగా వాడుకోవాలో తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జస్వంత్ పెస్టిసైడ్స్ ట్రేడర్స్ అధినేత చినిమిల్లి రాజు,కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# పరకాల ట్రస్ట్ సేవలు అభినందనీయం

## - కవిటం లో గోదావరి పార్క్ ప్రారంభం




పోడూరు, మార్చి-08, ప్రభాతవార్త: పరకాల ట్రస్ట్ సేవలు అభినందనీయమని స్థానిక జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు అన్నారు. మండలంలోని కవిటం గ్రామంలో నెట్ క్రేకర్ ఇండియా సంస్థ సహకారంతో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గోదావరి చిల్డ్రన్ పార్కును శుక్రవారం జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, గ్రామ సర్పంచ్ చుట్టుగుళ్ళ పూర్ణిమ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పెద్దిరాజు, సర్పంచ్ పూర్ణిమలు మాట్లాడుతూ కవిటం గ్రామంలో పరకాల ట్రస్టు అందిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమన్నారు. స్వతంత్ర సమరయోధుల కుటుంబం అయిన పరకాల కుటుంబీకులు ట్రస్టు ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన సేవలను అందిస్తున్నారన్నారు. పార్కు ప్రారంభం అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మహిళా భవన్ లో గర్భిణీలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి సుమారుగా రూ.800 విలువైన పౌష్టికాహారం కిట్లను ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే 200 మంది పేద మహిళలకు ఉచితంగా చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్, కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి రాజేశ్వరరావు, రఘు, శేఖర్, ఎంపిటిసి కుక్కల సూరిబాబు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల సత్యనారాయణ రెడ్డి ,మాజీ సర్పంచ్ కర్రీ వెంకటరెడ్డి మండ కాశీ విశ్వనాథరెడ్డి , ఉప సర్పంచ్ పోతంశెట్టి సూర్యనారాయణ రెడ్డి, కర్రి రామిరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై నామగిరి, డాక్టర్ పోడూరి కృష్ణమూర్తి , ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఎస్ సతీష్ , డాక్టర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పండితవిల్లూరులో పండగ వేళ విషాదం

పోడూరు, మార్చి-08, ప్రభాతవార్త: మండలంలోని పండిత విల్లూరులో పండగ వేళ విషాదం చోటు చేసుకుంది. మండలంలోని పండిత విల్లూరుకు చెందిన చుక్కా దుర్గారావు(29) తన స్నేహితుడైన పితాని సాయితో కలిసి ఆచంట మహాశివరాత్రి ఉత్సవాలకు వెళ్లారు. కొద్దిసేపు గడిపి తిరిగి వస్తుండగా ఆచంట శివారు పంట కాలువ సమీపంలో జరిగిన రోడ్ ప్రమాదంలో దుర్గారావు అక్కడి కక్కడే మృతి చెందగా సాయికి గాయాలయ్యాయి. మృతునికి భార్య, మూడేళ్ల కుమార్తె ఉన్నారు. మృతుడు నాలుగేళ్లుగా హమాలీ జట్టు పని చేస్తు జీవిస్తున్నాడు. ఒకసారి ఆచంట వెళ్లి పాపకు బట్టలు తీసుకువచ్చి, రెండోసారి స్నేహితునితో వెళ్లి ప్రమాదానికి గురయ్యాడు. దుర్గారావు మృతితో ఆ కుటుంబం ఆధారం లేకుండా పోయిందని మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## ఇఫ్కో ఆర్ జి బి మెంబర్లుగా వెలిశెట్టి, మైలవరపు



తాడేపల్లిగూడెం,మార్చి 8, ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం ప్రాంతానికి చెందిన ఇరువురు ఇఫ్ కో రీజనల్ జనరల్ బాడీ మెంబర్లుగా ఎన్నికయ్యారు. రైతులే సభ్యులుగా సహకార సంఘాల సారధ్యంలో నడుస్తున్న భారతదేశంలోని అత్యంత అతిపెద్ద ఎరువుల కర్మాగారం ఇఫ్ కో. దీనికి దేశవ్యాప్తంగా ప్రాంతాలవారీగా రీజనల్ జనరల్ బాడీ సభ్యులు ఎన్నిక ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరుగుతుంది. ప్రాంతాల వారీగా ఎన్నికైన రీజనల్ జనరల్ బాడీ మెంబర్లు సహకార రంగంలోని ఇఫ్ కో ఎరువులు కర్మాగారం నిర్వహణ బాధ్యతలో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తారు. దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పదవులకు తాడేపల్లిగూడెం ప్రాంతం నుంచి ఇద్దరు ఎన్నిక కావడం విశేషం. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని బొమ్మూరు లో గల డీసీఎంఎస్ భవనంలో ఈ ఎన్నిక జరిగింది. ఇందులో తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ గా ఉన్న వెలిశెట్టి నరేంద్ర కుమార్, గతంలో ఇఫ్కో ఆర్ జి బి మెంబర్ గా ఉన్న మైలవరపు గోపాలకృష్ణలు ఎన్నికయ్యారు. వీరు ఇరువురు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జగదీష్ మిశ్రా ప్రకటించారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన సహకార ఎరువుల కర్మాగారం ఇఫ్కో రీజనల్ జనరల్ బాడీ మెంబర్లుగా ఎన్నికైన వెలిశెట్టి నరేంద్ర కుమార్, మైలవరపు గోపాలకృష్ణ లను డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అభినందించారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వీరి ఇరువురిని ఎన్నికల ప్రాంగణం వద్ద వైయస్సార్ సిపి నాయకులు కొట్టు విశాల్, పెంటపాడు మండలం జె సి ఎస్ కన్వీనర్ మైలవరపు సుబ్బారాయుడు, ఆకుల ధన శేఖర్, కర్రెడ్డి రామకృష్ణ, కొమ్ముగూడెం సొసైటీ సెక్రటరీ శర్మ, దువ్వ, కానూరు సొసైటీలు చైర్మన్లు జంపన కృష్ణంరాజు, కరుటూరి ఉదయ భాస్కర్ తదితరులు అభినందించారు.

# మహిళకోసం కలలకు రెక్కలు సరికొత్త పథకం



కాళ్ల మార్చి 8, (ప్రభాతవార్త) : అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజున టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కలలకు రెక్కలనే పేరుతో సరికొత్త పథకాన్ని మహిళకోసం తీసుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా టిడిపి -జనసేన కూటమి పయనిస్తుందన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కలలకు రెక్కలు కార్యక్రమం చేపట్టనున్నట్లు ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి నియోజకవర్గజనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటర్ పూర్తయిన నిరుద్యోగ మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి వారి కాళ్ళ పై వారు నిలబడే విధంగా ఉపాధి కల్పించే విధంగా సహకారం అందిస్తారాన్నారు. ఆ పథకానికి సంబంధించిన వివరాలు వివరించారు . తెలుగింటి ఆడబిడ్డ కూడా నిధుల కొరత కారణంగా తమ కలలతో రాజీ పడాల్సిన అవసరం లేదని ఈ పథకం కింద అర్హత ఉన్న మహిళలందరూ దేశంలో ఎక్కడైనా తమకు నచ్చిన ప్రొఫెషనల్ కోర్సులను అభ్యసించవచ్చన్నారు. లోన్ ను ఎంచుకున్న విద్యార్థికి ప్రభుత్వం రుణ హామీదారుగా నిలుస్తుందన్నారు.కోర్సును అభ్యసించే వరకు వడ్డీని పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మహిళలు వెబ్సైట్ -కలలకు రెక్కలు డాట్ కామ్ లో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు.రిజిస్టర్ చేసుకున్న వారు సర్టిఫికేట్ పొందవచ్చు.2024 జూన్ లో టీడీపీ - జనసిన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.అనంతరం రిజిస్టర్ చేసుకున్న మహిళలు తమ సమీపంలోని నోటిఫైడ్ బ్యాంక్ కు వెళ్లి తరువాత ప్రక్రియని పూర్తి చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలోఉండి, ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు మండలాల టిడిపి -జనసేన మహిళ అధ్యక్షురాలు పాపోలు లీలా కుమారి, తుమ్మ గుంట గౌతమి, వీరవల్లి వెంకటలక్ష్మి, భ్రమరాంభ, డి. సునీత, కె. అరుణ్ కుమారి, బి. సరళకుమారి, సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి: ఎమ్మెల్యే రామరాజు



కాళ్ల మార్చి 8, (ప్రభాతవార్త): మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ దేవాంగతం ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడులు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఉండి నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు జుత్తుగ నాగరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. ఈ సందర్భంగా మహిళలను సత్కరించారు.

# రెండోరోజు చెలరేగిన భారత్ బ్యాటర్లు



## రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ సెంచరీలు

## 255 పరుగుల ఆధిక్యంతో టీమిండియా

**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా బ్యాటర్లు చెలరేగిపోయారు. ఓవర్‌నైట్ స్కోరు 135/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్ ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 473 పరుగులుచేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 218 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ కంటే 255 పరుగులు ఆధిక్యంలో ఉంది. ఓవర్‌నైట్‌స్కోరు 52, 26తో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్‌లు ఇంగ్లండ్ బౌలర్లపై పట్టుసాధించారు. వికెట్‌కోసం ఎంతప్రయత్నించినా తొలి సెషన్‌లో అవకాశమే ఇవ్వలేదు. ఈక్రమంలోనే ఇద్దరూ సెంచరీలు పూర్తిచేసుకున్నారు. దీనితో జట్టుస్కోరును పరుగులుపెట్టించారు. అయితే సెంచరీలుపూర్తిచేసుకున్న తర్వాత రోహిత్‌శర్మ 103, శుభ్‌మన్‌గిల్‌లు 110 పరుగులు స్వల్ప వ్యవధిలో ఔట్ అయ్యారు. దీనితో భారత్ 279/3తో నిలిచింది.

సిరీస్‌లో అరంగేట్రంచేసిన సర్ఫరాజ్‌ఖాన్ ఇదే మ్యాచ్‌లో టెస్టు డెబ్యూ చేసిన దేవ్‌దత్ పడిక్కల్‌లు జాగ్రత్తగా ఆడారు. ఇంగ్లండ్‌బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్వేచ్ఛగా బ్యాటింగ్‌చేసారు. ఈ క్రమంలోనే ఇద్దరూ అర్ధసెంచరీలుపూర్తిచేసుకున్నారు. ఈ సిరీస్‌లో సర్ఫరాజ్‌కు ఇదే మూడో అర్ధసెంచరీకాగా పడిక్కల్ తన తొలి ఇన్నింగ్స్‌లోనే 50 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. సర్ఫరాజ్‌ఖాన్ 56, దేవ్‌దత్‌పడిక్కల్ 65 పరుగులుచేసి ఔట్ అయ్యారు. తర్వాత ధ్రువ్‌జురెల్ 15, రవీంద్రజడేజా 15, రవిచంద్రన్ అశ్విన్ పరుగులు లేకుండానే ఔట్ అయ్యారు. ఇంగ్లండ్ క్రమంగా వికెట్లు తీయడంతో భారత్ 428 పరుగులకే ఎనిమిది వికెట్లు నష్టపోయింది. అప్పటికి ఇంకా సుమారు 18 ఓవర్ల ఆట మిగిలి ఉండటంతో భారత్ ఆలౌట్ అయ్యేలా కనిపించింది.

కానీ సిరీస్‌లో బ్యాట్‌లోకూడా రాణిస్తున్న కుల్‌దీప్ యాదవ్ 55 బంతుల్లో 27 పరుగులుచేసి సత్తాచూపాడు. బుమ్రా 55 బంతుల్లో 19 పరుగులు చేసి తొమ్మిదవ వికెట్‌కు 45పరుగులుజోడించాడు. దీనితో భారత్ రెండోరోజు ఆటను 473/8తో ముగించింది. భారత్‌ప్రస్తుతం 255 పరుగుల లీడ్‌లో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు, టామ్ హర్ట్లీరెండు బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్‌లు చెరొక వికెట్ తీసారు.



## క్వార్టర్స్‌కు చేరిన సాత్విక్‌చిరాగ్‌జోడీ

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెనర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ ఆటగాళ్లు సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. ప్రీక్వార్టర్స్‌లో ప్రపంచనంబర్‌వన్ భారత జోడీ 21-13, 21-12 తేడాతో మలేసియాకు చెందిన మ్యాన్‌వీ చోంగ్ కైవూటీలను ఓడించి క్వార్టర్స్‌కు చేరుకున్నారు. 32 నిమిషాల్లోనే ముగిసిన ఈపోరులో వరుసగా రెండు సెట్లు నెగ్గిన సాత్విక్ చిరాగ్‌లు క్వార్టర్స్ బెర్త్ ఖాయంచేసుకున్నారు. గత ఏడాదినుంచి నిలకడగా ప్రతి టోర్నీలోనూ అదరగొడుతున్న భారత డబుల్స్ పెయిర్, ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్స్‌లో థాయిలాండ్ ద్వయం జొమోక్ సుపక్, కెద్రెన్ కిట్టినుపొంగ్‌లను ఢీకొంటుంది. 2023చైనా ఓపెన్‌తోపాటు మలేసియా ఓపెన్ సూపర్ 1000లలో రన్నరప్‌గా నిలిచిన భారత ఆటగాళ్లు ఈ ఏడాది ప్రపంచనంబర్‌వన్ ర్యాంకును కూడా సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఇలా ఉంటే గాయం తర్వాత ఈ టోర్నీ ద్వారా బిఎఫ్‌డబ్ల్యులలో రీ ఎంట్రీ ఇచ్చిన తెలుగమ్మాయి పివి సింధు వరల్డ్‌నంబర్ పదవ ర్యాంకర్ జాంగ్‌ను ఓడించి క్వార్టర్స్‌కు చేరింది.

## తొలిబంతికే కెప్టెన్‌ను ఔట్‌చేసిన ఇంగ్లండ్ కెప్టెన్

**ధర్మశాల:** క్రికెట్‌కెరీర్‌లో 251 రోజుల తర్వాత ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ బంతి అందుకున్నాడు. మోకాలి సర్జరీ తర్వాత మునపటి స్థాయిలో బౌలింగ్ వేయలేకపోతున్న స్టోక్స్ సుమారు 8 నెలలుగా బంతిని అందుకోలేదు. ఇంగ్లండ్ టెస్టుజట్టుకు కెప్టెన్‌గా ఉన్నా కేవలం బ్యాటర్‌గానే కొనసాగాడు. అయితే భారత్‌తో టెస్టు సిరీస్‌లో బ్యాట్‌తోనూ పెద్దగా రాణించలేని స్టోక్స్ ధర్మశాల టెస్టులోమాత్రం బౌలింగ్‌లో జోరుచూపించాడు. రెండోరోజు ఆటలో లంచ్ తర్వాత బౌలింగ్‌కు దిగిన బెన్‌స్టోక్స్ తొలి బంతికే వికెట్ తీసాడు. అప్పటికే సెంచరీపూర్తిచేసి జోరుమీదున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మను 103 పరుగులవద్ద బౌల్డ్‌చేసాడు. దీనితో 171 పరుగుల భాగస్వామ్యానికి బెన్‌స్టోక్స్ బ్రేక్ వేసాడు. అనూహ్య పరిణామానికి రోహిత్‌శర్మ షాక్ అయ్యాడు. ఇంగ్లండ్ శిబిరంలో కూడా విస్తుపోయారు.

## గుజరాత్ బ్యాటర్ హర్లీన్ డియోల్ సీజన్‌కు దూరం!

**ముంబయి:** మహిళల ఐపిఎల్ 2024 సీజన్‌లో వరుసపరాజయాలతో పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో ఉన్న గుజరాత్‌జెయింట్స్‌కు మరో షాక్ తగిలింది. మోకాలి గాయం కారణంగా ఆజట్టు బ్యాటర్ హర్లీన్ డియోల్ మిగిలిన డబ్ల్యుపిఎల్ సీజన్‌మొత్తానికి దూరం అయింది. హర్లీన్‌స్థానాన్ని మరో బ్యాటర్ భారతి పుల్మలితో భర్తీచేస్తున్నట్లు గుజరాత్ మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. గాయంతో బాధపడుతూనే తొలిమూడు మ్యాచ్‌లు ఆడిన హర్లీన్ వరుసగా 8, 22,18 స్కోర్లుచేసింది. టీమిండియా తరపున పది వన్డేలు, 24 టి20లు ఆడిన ఈ ఛండీఘడ్ అమ్మాయి రెండు ఫార్మాట్లలోను కలిపి మూడు అర్ధసెంచరీలసాయంతో 458 పరుగులు చేసింది. హర్లీన్‌స్థానంలో ఎంపికయిన భారతి టీమిండియా తరపున రెండు టి20లు ఆడి 23 పరుగులుచేసింది. దేశవాళీ టోర్నీల్లో విదర్భకు ఆడిన భారత మహిళల టి20లీగ్‌లో ట్రైల్‌బ్లేజర్స్‌కు ప్రాతినిధ్యం వహించింది. ప్రస్తుత సీజన్‌లో గుజరాత్ పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లు ఆడినా ఒకే ఒక్క విజయం సాధించి ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా చేజార్చుకుంది. ముంబయి, ఆర్సీబీ, యూపీ, ఢిల్లీజ ట్ల చేతిలో ఓటమి చవిచూసింది.



## బిజెపిలోకి స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ!

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ పేసర్ మహ్మద్ షమీ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. కేంద్ర హోంమంత్రి బిజెపి కీలక నేత అమిత్‌షాను ఇటీవలే షమీ కలిసాడు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌నుంచి పోటీచేయాలని షమీని బిజెపి పెద్దలు కోరినట్లు తెలుస్తోంది. బెంగాల్‌లో ముస్లింలు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో ఒకటైన బసీర్హట్‌నుంచి షమీని బరిలోకి దించేయోచనలో బిజెపి ఉందని సమాచారం. అయితే షమీ తన నిర్ణయం ఇంకా ప్రకటించలేదు. షమీని బరిలోకి దించితే మైనార్టీలు ఎక్కువ ఉండే నియోజకవర్గాల్లో బిజెపికి మేలు జరుగుతుందన్న భావన హైకమాండ్‌లో ఉంది. ఇటీవలే సర్జరీ చేయించుకున్న 33 ఏళ్ల షమీ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు.

2023 ప్రపంచకప్‌లో షమీ అద్భుతప్రదర్శనతో సత్తాచాటాడు. ఏడు మ్యాచ్‌ల్లోనే 24 వికెట్లు తీసిన షమీ భారత విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. ఆసీస్‌తోజరిగిన ఫైనల్‌లో టీమిండియా ఓడిన తర్వాతప్రధానిమోడీ డ్రెస్సింగ్ రూమ్‌లో క్రికెటర్లనుకలిసి ఓదార్చారు. ఈ క్రమంలోనే షమీని హత్తుకున్న మోడీ ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేశావంటూ ప్రశంసలు కురిపించారు. షమీ ఇటీవలే రాష్ట్రపతి చేతులమీదుగా అర్జున అవార్డును అందుకున్నాడు. వ్యక్తిగత జీవితంలో అనేక ఒడుదొడుకులు ఎదుర్కొన్న షమీ క్రికెట్‌లో మాత్రం చెలరేగుతున్నాడు. షమీ తన భార్య హసీన్‌జహాన్‌కు విడాకులిచ్చాడు. షమీపై మాజీ భార్య కేసునమోదుచేయడంతోపాటు బెంగాల్ సీఎం మమతా బెనర్జీని కూడా కలిసి తనకు అండగా ఉండాలనికోరింది. ఎంత బురదజల్లినా షమీ ఎంతమాత్రం సంయమనంతో కొనసాగాడు. ఇక బెంగాల్‌లోని 42 స్థానాల్లో 13 స్థానాలకు ముస్లింల ఓటుబ్యాంకు ఎక్కువ. బహరంపూర్, జాంగిపూర్; ముర్షిదాబాద్; రాణిగంజ్, మాల్డాసౌత్, మాల్డా నార్త్, బసీర్హట్, జయదేవ్‌పూర్, బీర్‌భుం,కృష్ణానగర్, డైమండ్ హార్బర్, జైనగర్, మధురాపూర్ నియోజకవర్గాల్లో ముస్లింల ఓట్లు 32నుంచి 64శాతంవరకూ ఉన్నాయి.

# కృత్రిమమేధ ఇన్‌ఫ్రాకు రూ.10,372కోట్లు

### రానున్న కాలంలో గ్లోబల్ మార్కెట్ కేంద్రంగా భారత్

**ముంబయి, మార్చి 8:** కృత్రిమ మేధమౌలికవనరుల రంగంలో భారత్ 10,372 కోట్లను పెట్టుబడులుపెట్టాలని నిర్ణయించింది. వచ్చే ఐదేళ్ల కాలానికిగాను శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంలో కృత్రిమ మేధ మౌలిక వనరులను పెంచాలనినిర్ణయించింది. ఈనిధులు కంప్యూటింగ్ ఇన్‌ఫ్రా, ఈరంగంలోని స్టార్టప్‌లకు ఆర్థికవనరులు సమకూర్చేందుకు వినియోగిస్తారు. ఇండియా ఎఐ ఇండిపెండెంట్ బిజినెస్ డివిజన్ ద్వారా ఈ మిషన్ అమలవుతుంది. డిజిటల్ ఇండియా కార్పొరేషన్‌లో ఐబిడి అనేది ఒక విభాగం. స్టార్టప్‌లు, విద్యార్థులు, విద్యాసంస్థల్లో కృత్రిమ మేధ మౌలిక వనరులను మరింతగాపెంచేందుకు వీలుగా ఎన్డీయే ప్రభుత్వం ఎఐ టెక్నాలజీకి ఇతోధిక ప్రాధాన్యం ఇచ్చింది. పదివేలకుపైగా జిపియులు అంటే గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు సూపర్ కంప్యూటింగ్ సామర్థ్యం కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వివరించింది. జిపియు ఆధారిత సెర్వర్లను పెంచడంతోపాటు డేటా ప్రాసెసింగ్ అత్యంత వేగంగా కొనసాగించే సామర్థ్యం ఉంటుందని అన్నారు. సిపియుతో ఉన్న సర్వర్లకంటే జిపియు సర్వర్ల వేగం ఎక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా పరిశోధకులు, పారిశ్రామికరంగానికి కూడా ఎఐ సూపర్ కంప్యూటింగ్‌మౌలిక వనరులను అందుబాటులోకి తెచ్చేందుకు కేంద్రం నిర్ణఇంచింది. ఇండియా ఎఐ మిషన్‌కింద ఈ భారీ పెట్టుబడుల ప్రణాళికను కేంద్రం ప్రకతించింది. ఇండియా ఎఐఇన్నోవేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఐఏఐసిగా పిలిచే ఈ కేంద్రం బోధనాసంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ మిషన్ కిందనే నేషనల్ డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్‌ను ఏర్పాటుచేస్తారు. వివిధ ప్రభుత్వశాఖలను సమన్వయం చేస్తూ డేటా క్వాలిటీని మరింత మెరుగుపరిచేందుకు ఈ ఆఫీసుపనిచేస్తుంది.



మూడంచెల వ్యవస్థగా కంప్యూటర్ ఇన్‌ఫ్రాను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు మొత్తం 24,500 జిపియులను కూడా ఏర్పాటుచేసేవిధంగా మిషన్ పనిచేస్తుంది. భారత్‌లోని కృత్రిమమేధ మార్కెట్ 2027 నాటికి 17 బిలియన్ డాలర్లకు పెరుగుతుంది. స్థానిక ఐటి రంగ సంఘం నాస్కామ్ అంచనాలు మరింతగాపెరుగుతాయని చెపుతోంది. గ్లోబల్ మార్కెట్ కేంద్రంగా భారత్ అవతరించనున్నదని అంచనావేసింది. అలాగే అమెరికా సర్వేసంస్థ గార్టనర్ 297 బిలియన్ డాలర్లకు ఎఐ సాఫ్ట్‌వేర్ రంగం పెరుగుతుందని అంచనా వేసింది. 500టాప్ వెబ్‌సైట్లు, అత్యంత ఉన్నతస్థాయిలో పనిచేసే సూపర్ కంప్యూటర్లు అమెరికా, యూరోప్, జపాన్,చైనా, దక్షిణకొరియా, సౌదీ అరేబియాల్లో మాత్రమే ఉంది. అందువల్లనే వీటికొనుగోలు శక్తికూడా అధికమే. టాప్ 500 జాబితాప్రకారంచూస్తే చైనాలో 162 సూపర్‌కంప్యూటర్లున్నాయి. ఆతర్వాత అమెరికా 127 సూపర్ కంప్యూటర్లుంటే భారత్‌లో కేవలం మూడు మాత్రమే ఉన్నాయి.

## జెజి కెమికల్స్ ఐపిఒకు స్పందన భేష్..

**ముంబై, మార్చి 8:** జింక్ ఆక్సైడ్ తయారీదారు జెజి కెమికల్స్ పబ్లిక్ ఇష్యూకు బలమైన డిమాండ్ కనిపించింది. పెట్టుబడిదారులు 22.69 కోట్ల ఈక్విటీ షేర్లను 81.68 లక్షల షేర్ల ఐపిఒ పరిమాణంతో బిడ్ వేశారు. దీని ఫలితంగా బిడ్డింగ్ చివరి రోజు 27.78 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కేటాయించిన కోటా కంటే 46.32 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూకి మద్దతు ఇవ్వడంతో నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ముందంజలో ఉన్నారు. ఆ తర్వాత క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులు 32.09 రెట్లు తమ కోసం కేటాయించిన భాగాన్ని ఎంచుకున్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు రిజర్వ్ చేసిన భాగానికి 17.43 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. జెజి కెమికల్స్ ఐపిఒ మార్చి 5న సబ్‌స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఒక్కో షేరు ధర బాండ్ ధర రూ.210-221గా నిర్ణయించారు. రూ.165 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయడం, ఆఫర్-ఫర-సేల్‌తో కూడిన దాని ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా ఎగువ ధర వద్ద రూ.251.19 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. తాజా ఇష్యూ రాబడిలో రూ.91 కోట్లు దాని మెటీరియల్ అనుబంధ సంస్థ బిడిజె ఆక్సైడ్‌లో పెట్టుబడి పెట్టనుంది. కంపెనీ దీర్ఘకాలిక వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం రూ.30 కోట్లు ఖర్చు చేయనున్నారు. మిగిలినది సాధారణ కార్పొరేట్‌ప్రయోజనాల కోసం వినియోగించను న్నారు. టైర్ అండ్ ఇతర రబ్బరు ఉత్పత్తులు, సిరామిక్స్, పెయింట్స్ అండ్ కోటింగ్‌లు, ఫార్మాస్యూటికల్స్ అండ్ కాస్మెటిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ బ్యాటరీలు, ఆగ్రో-కెమికల్ అండ్ ఎరువులు, స్పెషాలిటీ కెమికల్స్, లూబ్రికెంట్స్ వంటి అనేక పరిశ్రమలకు జెజి కెమికల్స్ జింక్ ఆక్సైజ్ సరఫరాచేస్తోంది. మార్చి 11నాటికి ఐపిఒ షేర్ల కేటాయింపు మార్చి 12 నాటికి విజయవంతమైన పెట్టుబడిదారుల డీమ్యాట్ ఖాతాల్లో షేర్లు క్రెడిట్ కానున్నాయి. జెజికెమికల్స్ ఐపిఒషేర్లు గ్రే మార్కెట్‌లో దాదాపు 10-15శాతం ప్రీమియంతో అందుబాటులోఉన్నాయని, లిస్టింగ్ వరకు ఐపిఒషేర్లలో ట్రేడింగ్ చేయడానికి అనధికారిక మార్కెట్ అని మార్కెట్ పరిశీలకులు తెలిపారు.



## విద్యుత్ రంగానికి రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు: ఇంధన శాఖ మంత్రి

**ముంబై, మార్చి 8:** భారత విద్యుత్ రంగం రాబోయే సంవత్సరాల్లో భారీ పెట్టుబడులను చూడనుందని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖమంత్రి ఆర్‌కె సింగ్ తెలిపారు. ఈ రంగంలో పెరుగుతున్న సామర్థ్యం కారణంగా ప్రభుత్వం వచ్చే 5 నుంచి 7 సంవత్సరాల్లో రూ.17 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందన్నారు. ఇప్పటికే గడచిన తొమ్మిదేళ్లలో విద్యుత్ రంగం రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించిందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం దాదాపు 85 గిగావాట్ల థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని పెంచుతున్నామని, మరో 14-15 గిగావాట్ల క్లియరెన్స్ దశలో, 14 గిగావాట్ల హైడ్రో ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రముఖ మేగజైన్ మెషినిస్ట్ నిర్వహించిన ఫెస్టివల్ ఆఫ్ మాన్యుఫక్చరింగ్-2024 నిర్మాణంలో ఉన్నాయని మంత్రి గత 10యేళ్లలో ప్రభుత్వం 190 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం పెంచి 436 గిగావాట్లకి పెంచింది. దీని కోసం చాలా థర్మల్, పునుత్పాదక పరికరాలు అవసరమయ్యాయి. భవిష్యత్తులో విద్యుత్ రంగం అన్నివిభాగాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉందని ఆయన వెల్లడించారు. దీని కోసం స్థానికంగా తయారయ్యేఉత్పత్తులు, పరికరాలకు ఉన్నడిమాండ్‌ను తీర్చే చర్యలుకావాలని చెప్పారు.



# వాణిజ్యం

## ఫండ్స్‌లోకి భారీగా పెరుగుతోన్న పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, మార్చి 8:** అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్‌ఐ) శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం ఈక్విటీ కేటగిరీలో ఇన్‌ఫ్లోలు గణనీయంగా పెరిగాయి. ఎఎంఎఫ్‌ఐ డేటా వెల్లడించిన ప్రకారం ఫిబ్రవరిలో రూ.26,866 కోట్ల ఇన్‌ఫ్లోలు వచ్చాయి. స్మాల్-క్యాప్ ఫండ్‌లు రూ.2,922.4 కోట్ల నికర ఇన్‌ఫ్లోతో ముందంజలో ఉన్నాయి. తర్వాత రూ.1,808.2 కోట్లతో మిడ్-క్యాప్ ఫండ్‌లు ఉన్నాయి. రూ.921.14 కోట్ల నికర ఇన్‌ఫ్లోలతో లార్జ్‌క్యాప్ ఫండ్‌లు వెనుకబడి ఉన్నాయి. మార్చి 2021 నుంచి వరుసగా 36వ నెలలో ఈక్విటీ ఫండ్‌లలోకి ఇన్‌ఫ్లోలను భారీగా ఉన్నాయి. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ద్వారా పెట్టుబడులు జనవరిలో రూ.18,838 కోట్ల నుంచి రూ.19,186 కోట్ల కొత్త ఆల్-టైమ్ గరిష్టస్థాయికి చేరుకోవడం విశేషం. ఫిబ్రవరిలో మ్యూచువల్ ఫండ్‌ల నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు జనవరిలో రూ.52.74 లక్షల కోట్లతో పోలిస్తే రూ.54.54 లక్షల కోట్లకు పెరిగాయి. 3.42 శాతం పెరిగాయి. నెలలో సుమారుగా 20 ఓపెన్-ఎండ్ కొత్త ఫండ్ ఆఫర్‌లు ప్రారంభించారు. మొత్తం రూ.11,469 కోట్లు సేకరించారు. అదనంగా రెండు క్లోజ్-ఎండ్ ఎన్‌ఎఫ్‌ఒలు ఫిబ్రవరిలో వచ్చాయి. వీటి ద్వారా రూ.251 కోట్ల నిధులను సేకరించారు. సెక్టోరల్/థీమాటిక్ ఫండ్‌లు ట్రాక్షన్‌ను కొనసాగుతోంది. నిర్వహణలో ఉన్న ఆస్తులలో 134శాతం పెరుగుదల నమోదు అయింది. మరోవైపు ఓవర్‌నైట్ ఫండ్‌లు అత్యధికంగా రూ.17,375.61 కోట్ల అవుట్‌ఫ్లోను చవిచూశాయి. జనవరిలో 995.07 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్లో రివర్స్ అయింది. డెట్ మ్యూచువల్ ఫండ్స్ ఫిబ్రవరిలో ఇన్‌ఫ్లోను చూసింది. నెలలో మొత్తం 808.82 కోట్ల రూపాయలు ఇన్‌ఫ్లోస్ వచ్చాయి.




## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, మార్చి 8:** గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతోన్నాయి. డాలర్ బలహీన పడడంతో పుత్తడి ధర పెరుగుతున్నట్లు చెబుతున్నారు. తాజాగా బంగారం ధర రూ.430 పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,570కి చేరింది. వెండి కిలో రూ.10 పెరిగి రూ.75,100కి చేరింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,560గా ఉంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.400 పెరిగి రూ.60,100గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.65,570గా ఉండగా, బెంగళూరులో బంగారం ధర రూ.65,570గా ఉండగా, చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.66,450గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.66,550గా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.74,900గా ఉండగా, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలలో కిలో వెండి ధర రూ.78,400 లుగా ఉండగా, బెంగళూరులో మాత్రం రూ.74,600 లుగా ఉంది. ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ యొక్క వ్యాఖ్యలు జూన్‌లో మొదటి యుఎస్ రేటు తగ్గింపుపై పెట్టుబడిదారుల ఆశలను బలపరిచినందున శుక్రవారం యుఎస్ బంగారం ధరలు ఐదు నెలల్లో వారి అతిపెద్ద వారపు జంప్‌కు దారితీశాయి. డాలర్ ఇండెక్స్ ఐదు వారాల కనిష్టస్థాయికి చేరడంతో పాటు అమెరికాల్లో వడ్డీరేట్లు తగ్గించే అంచనాల నేపథ్యంతో బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. కాగా బంగారం నాణ్యతను బట్టి ధర ఉంటుంది.



## ఫిన్‌టెక్, ఎన్‌బిఎఫ్‌సిపై కఠినంగా వ్యవహరిస్తున్న ఆర్‌బిఐ

**ముంబై, మార్చి 8:** ఎన్‌బిఎఫ్‌సి, ఫిన్‌టెక్ కంపెనీలకు ఆర్‌బిఐ కఠినంగా వ్యవహరిస్తుంది. నిబంధనలను పాటించని కంపెనీలపై చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే పేటిఎంపై ఆర్‌బిఐ చర్యలు తీసుకుంది. ఆ తర్వాత ఐఐఎఫ్‌ఎల్ పై కూడా చర్యలు తీసుకుంది. తాజాగా జెఎం ఫైనాన్షియల్‌పై చర్యలు తీసుకుంది. రెగ్యులేటర్లు జెఎం ఫైనాన్షియల్‌ను అగ్రగామి రుణ విక్రయాల నుంచి నిరోధించారు. అంతకుముందు షేర్లు, బాండ్‌లకు వ్యతిరేకంగా గ్రూప్ రుణాలు ఇవ్వడాన్ని నిషేధించారు. ఫిన్‌టెక్ దిగ్గజం పేటిఎం అనుబంధ సంస్థను తాజా డిపాజిటర్లను అంగీకరించకుండా బ్యాంకింగ్ రెగ్యులేటరీ నిషేధించిన తర్వాత ఈ చర్యలు తీసుకుంది. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్‌లను మంజూరు చేయడం లేదా పంపిణీ చేయడం నిలిపివేయాలని స్పష్టం చేసింది. దీంతో ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్‌లో ఒత్తిడి కనిపించింది. జెఎం ఫైనాన్షియల్ షేర్లు క్షీణిస్తున్నాయి. ఎక్చేంజ్ విధించిన పరిమితి నాలుగు సంవత్సరాలలో అతిపెద్ద ఇంట్రాడే స్లయిడ్ అని చెబుతున్నారు. ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని షేర్లు గత రెండు సెషన్‌లలో ప్రతి ఒక్కదానిలో 20శాతం పరిమితాతో పడిపోయాయి. ఆ తర్వాత కోలుకున్నాయి. నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఫిన్‌టెక్ రంగానికి సంబంధించి సెంట్రల్ బ్యాంకు వైఖరిని పునరుద్ఘాటించారు. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఇటీవలి చర్య ఫిన్‌టెక్ కంపెనీలకు వ్యతిరేకంగా విస్తృత వైఖరికి బదులుగా స్థిరంగా పాటించకపోవడం వల్లనే జరిగిందని తేల్చి చెప్పారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.